పెడుతూ ఉన్నారు. ఇప్పుడు నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్సు చాలా మంది గ్రామసీమలలో ఉన్నారు. వారు కొంత మంది కలసి కొంత డబ్బుతో చిన్న కన్సరన్స్ పెట్టుకోవాలనే ఆలోచన ఉంది. ఇక్కడ ఏమి జరిగేది వారికి తెలియని పరిస్థితి ఉంది. క్రొత్త పరిశ్రమలు వచ్చినప్పుడు ఎడ్వర్‌టైజు మెంటు బాగా జరగడం లేదు. బాగా పబ్లిసిటీ ఇచ్చి లాభసాటిగా ఉండే పరిశ్రమలు నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్సుతో జాయింటు వెంచర్సుగా ఏర్పాటు చేసి, పూర్వము నుంచీ ఉన్నటువంటి కేపిటలిష్టులను కొంత తగ్గించే పోలసీని ఏదయినా తమరు ఆలోచిస్తున్నారా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఇవి లార్జ్ అండ్ మీడియం ఇండస్ట్రీస్. గౌరవనీయ సభ్యులు కోరే రకం పరిశ్రమలు నడిపేది యస్ యస్ ఐ డి సి అని అది వేరే ఉన్నది. అందులో చిన్న మొత్తాలతో పరిశ్రమలు నడపబడతాయి. ఎడ్వర్‌టైజుమెంటు లేదని చెప్పడం సరయినది కాదు. చాలా మంది ముందుకు వస్తున్నారు. ఇందులో ఎవరయినా క్రొత్త వారు వచ్చి కొంత మొత్తము పెట్టి, మేము 10 మంది కలసి చేసుకుంటాము అంటే జాయింటు వెంచర్‌గా చేసుకోవచ్చు. నేను ఇంతకు ముందే ఒక జాయింటు వెంచర్ గురించి మనవి చేశాను. ఆ విధంగా నడిపించడానికి దీనిలో కూడ అవకాశాలు ఉన్నాయి. చిన్నవి కావాలంటే యస్ యస్ ఐ సి అని వేరే సంస్థ ఉన్నది. ఇందులో విచక్షణ అనేది ఏమీ లేదని నేను మనవి చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—Is there any proposal to sell the industries that are now running under the over all direction of the APIDC. If so, what are the reasons ?

డాక్టరు యం. చెన్నారెడ్డి :— ఇది ఒక కంటిన్యుయస్ ప్రాసెస్. ఇది ఒక పూటలో తేలదు. నిజముగా చూస్తే ఎ పి ఐ డి సి యొక్క ప్రధానమైన ధ్యేయము ప్రమోషనల్ ఏక్టివిటీ. ఒక పరిశ్రమను తేవడం, తరువాత దానిని ఇంకొకరు వచ్చి కోరితే వారు తీసుకుంటే వారికి ఇచ్చి వేయడం, మనము 6 కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి ఒక పరిశ్రమను నడిపిస్తూ ఉంటే అది లాభముగా నడుస్తోంది అంటే ఒకరు కాకుండా పది మంది దానిని కావాలని ఎగబడతారు. దానిని వారికి ఇచ్చివేసి అదనముగా వచ్చిన డబ్బుతో ఇంకా ఎక్కువ పరిశ్రమలను తీసుకొని వాటిని విస్తరణ చేయడమే ఈ సంస్థ యొక్క మెయిన్ ఉద్దేశము. మెయిన్‌గా నడిపించడానికే పెట్టినటువంటి సంస్థ కాదు ఇది. కాబట్టి ఎన్ని అమ్మారు. అమ్ముతున్నారు అంటే నేను ఈ సందర్భములో ఒక మాట మనవి చేయవలసిన అవసరం ఉన్నది. ఇది అంతా కేబినెట్‌లో రెవ్యూ చేయాలని ఒక కేబినెట్ సబ్-కమిటీని రెవ్యూ కోసం నియమించాము. జనరల్ పాలసీ, మిగతా విషయాలను అన్నీ కూడా ఆ సబ్-కమిటీ ఆలోచిస్తుంది.

శ్రీ పి. సాంబశివరాజు (సత్యవీడు) :—ఎక్కడయితే ఎ.పి.ఐ.డి.సి. వారి ప్రాజెక్టు ఉన్నాయో, అక్కడ లోకల్ ఎమ్.ఎల్.ఏ.ని డైరక్టరుగా వేస్తే బాగా ఉంటుందని ప్రభుత్వము ఎమైనా ఆలోచిస్తున్నదా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—వీలైనంతవరకు అది పెట్టుకుంటాం. ఇప్పుడు మీరు ఉదాహరణకు చూపినారు. ఏవరయితే పార్టిసిపేటు చేస్తున్నారో వారి రిప్రజెంటేటివ్స్ ఉంటారు. అంతేకాకుండా ఎ.పి.ఐ.డి.సి. నుంచి కూడా కొందరిని పెడుతూ ఉంటాము. ఎప్పుడూ కూడా ఎ. పి. ఐ. డి. సి. మొత్తానికి అధ్యక్షులు అసెంబ్లీ మెంబరే ఉంటారు. అయితే ఇప్పటి వారు అసెంబ్లీ మెంబరు కాదను కోండి. అసెంబ్లి మెంబర్సుతో ప్రమేయము లేదన్న మాట కాదు. మొత్తము ఎ.పి.ఐ.డి.సి.కి అధ్యక్షులుగా ఒక అసెంబ్లీ మెంబరే ఉండి నడిపిస్తారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడు టేబిల్ మీద ఉంచిన కాగితాలలో నష్టానికి కారణాలు చూస్తే లేకాఫ్ వర్కింగు కేపిటల్ అన్నది ప్రధానంగా కనపడుతూ ఉన్నది. తరువాత ఇన్ఎఫిషియంట్ మేనేజిమెంటుకూడా కారణంగా కనపడుతూ ఉంది. ఇప్పుడు క్రొత్త పరిశ్రమలే కాకుండా యితర పరిశ్రమలు కూడా ఇలాగే ఉన్నవి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వము వీటిని తొలగించి వర్కింగు కేపిటల్ సమకూర్చడానికి, మేనేజిమెంటులో ఎఫిషియన్సీని సాధించడానికి తీసుకునే చర్యలు ఏమిటి?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఇప్పుడు ఉదాహరణకు గౌరవ సభ్యుల దృష్టికి పడ్డది "యూనివర్సల్ టొబాకో కంపెనీ లిమిటెడ్" అనే ఒక ఫ్యాక్టరీ అనుకుంటాను. ప్రౌఢతను అంతా అయి దానిలో లేకాఫ్ వర్కింగు కేపిటల్ ఉంది డెఫిషియన్సీ ఇన్ మేనేజిమెంటు ఉంది. మూడవది మార్కెట్ కాంపిటీషనుఉంది. ఇవి అన్నీ ప్రతి పరిశ్రమకు ఉండేటటువంటి మంచిచెడ్డలకు సంబంధించినది. ఒక్కొక్కసారి ఏమవుతుంది అంటే స్టాకు మన దగ్గర పడి ఉండి మార్కెటు కాకపోతే స్టాకు ఎక్కువ పెట్టుకోవలసి వస్తే వర్కింగు కేపిటల్ కావలసి వస్తుంది. దీనికి అదనంగా కేపిటల్ కోసము బ్యాంకులతో సంప్రదించి అధికంగా ఫైనాన్సెస్ లోన్సు కోసం ప్రయత్నము చేయవలసి ఉంటుంది. బ్యాంక్, వారు బాగా ఎడ్జస్టు చేసుకొని యిస్తారు. వారికి నమ్మకం కావాలి, కుదుట పడాలి. ఎఫిషియన్సీని పెంచాలి అన్నారు. నిజమే: ఎఫిషియన్సీ, ఎక్సిపిరియన్స్‌డ్ హాండ్ దొరకడం, వచ్చిన వారు సరిగా పని చేయడం యిదంతా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌ను పెట్టినప్పుడు వారు కొంత బాధ్యత తీసుకోవాలి, అక్కడ ఎవరినైతే టెక్నికల్ పీపుల్‌ను పెడుతున్నామో వారి పనిని బట్టి ఉంటుంది. **Efficiency always goes with the individuals and the individual atmospere.**

గౌరవ సభ్యుడు :—ఇందులో హోటల్ యిండస్ట్రీ కూడ యిన్‌క్లూడ్ చేసి ఉన్నారు. హోటల్ యిండస్ట్రీ బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో పెట్టేటప్పుడు 15 పర్సెంట్ సబ్సిడి వచ్చే అవకాశాలు ఉన్నాయా లేదా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—రెండు మూడు చోట్ల డిమాండ్ వచ్చినప్పుడు ప్రయారిటీ యిచ్చి బాక్‌వర్డు ఏరియాలో పెట్టే ధ్యేయం కూడ యిండస్ట్రియల్ కార్పొరేషన్ తీసుకొన్నది. ఆ విధంగా చేయడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. కాశయ్య (కొత్తగూడెం) :—ఇచ్చిన లిష్టులో సీరియల్ నంబర్ 33, హోటల్ బంజారా లిమిటెడ్, హైదరాబాద్—అండర్ యింప్లి

మెంటేషన్. 189 లక్షల రూపాయలు యిచ్చారు. ఎ. పి. ఐ. డి. సి. పార్టిసి పేట్ చేసేటప్పుడు ఏ యిండస్ట్రీ అయినా యిన్ని సంవత్సరాల లోపల పూర్తి కావాలనే నిబంధన తప్పనిసరిగా ఉంటుంది అట్లా కాకుండా 5 ఏండ్లు, 8 ఏండ్లు 10 ఏండ్లు, సంవత్సరాల పాటు కూడ ఈ డబ్బును ఉపయోగించుకొనే అవకాశం కల్పించడం ప్రభుత్వ విధానమా? ఈ విధంగా ఏదైనా జరిగేటట్లయితే ఈ లిస్టులో ఉన్న వాటిని పరిశీలన చేసి త్వరలో వాటి మీద రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేసేటప్పుడు ఎస్టిమేట్స్ అన్ని కంప్లీట్ గా ఉంటాయి. ఎంత డబ్బు కలెక్టు చేయాలి. ఎంత కాలంలో పని పూర్తి కావాలని అన్ని ఉంటాయి. ఇండివిడ్యుయల్ ప్లాంటులో ఫలానా దానిలో ఎందుకు ఆలస్యం అయిందో చెప్పడానికి సాధ్యం కాదు. ఇన్ని ఉన్నా కాబట్టి అవన్ని రెవ్యూచేస్తూ ఎ.పి.ఐ.డి.సి. వారు ఎక్కడైనా ఆలస్యం అవుతూ ఉంటే అక్కడ తొందరలో పెట్టడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. అనేక కారణాలవల్ల ఆలస్యం అవవచ్చు. కొన్ని తప్పు కారణాలు ఉండవచ్చు. ఇవన్నీ ఎ.పి ఐ.డి.సి. జాగ్రత్తగా చూసుకుంటుంది. దీనిని కూడ చూడమని తప్పకుండా ఎ.పి.ఐ.డి.సి. ని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి):— మదనపల్లిలో యిండస్ట్రీకి సంబంధించి కార్పొరేషన్ ఒకటి స్టార్టు చేశారు. షేర్స్ కలెక్టు చేశారు. చేసి సంవత్సరన్నర అవుతున్నది. కాని ప్రోగ్రెస్ ఏమి ఇంతవరకు కనబడలేదు. ఫిషీగా బోగస్‌గా ఉన్నట్లు కనబడుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి నిజమైన యిండస్ట్రియలిస్ట్సును తీసుకువచ్చి డెవలప్ చేయాలి. వసంతకుమార్ బెంగళూరు నుంచి వచ్చి ఏదో పెట్టి బొంబాయిలో సేట్‌కు అమ్మేసి పోయినట్లు మదనపల్లి లో రూమర్స్ వున్నాయి. ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించాలి.

డా. ఎమ్. చెన్నారెడ్డి:— ఇండివిడ్యుయల్ కేసెస్ విషయంలో చెప్పలేను. గౌరవసభ్యులు అందరికి ఉండే అనుభవాన్ని బట్టి వివరాలు యిస్తే దానిని దృష్టిలో పెట్టుకుంటాము. మంచి యిండస్ట్రీస్ తేవాలని ప్రయత్నం. గౌరవసభ్యులు తోడ్పడితే మదనపల్లిలో ఎ.పి.ఐ.డి.సి. నుంచి పెట్టించడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహించడానికి ప్రయత్నం చేస్తాము.

IV.

Sri B. Machinder Rao (Secunderabad Cantonment):—Is there any Review Committee? Our Chief Minister, while inaugurating the District Industry at Jeedimetla said that Co-ordination between various authorities would be there. Are there any Review Committees to develop the sick industries ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— ఎ.పి.ఐ.డి.సి. కి బోర్డు ఉంటుంది. ఆ బోర్డు వారు యివన్నీ చూసి ఉంటారు. డిఫెరెంట్ డిపార్టుమెంట్స్, డిఫెరెంట్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్సును ఏర్పాటు చేసుకొని పని చేస్తున్నారు. 1960 నుంచి ఈ పని జరుగుతున్నది. 18 సంవత్సరాలలో ఆ సంస్థ బాగానే పెరిగింది. అనేక మంది టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. వారందరు కలసి పని జరుపుతున్నారు.

## Construction of Handloom Industrial Estates

240—

*1633 Q.—Sri N. Venkata Ratnam Naidu (Rapur) : —Will the Minister for Taxtile be pleased to state:

(a) whether any scheme is under the consideration of the Government to construct Hand-loom Industrial estates in the state;

(b) if so, the particulars of the scheme;

(c) whether such estates had previously been conducted any where; and

(d) if so, the details of the same?

వస్త్ర పరిశ్రమశాఖ మంత్రి (శ్రీ పి.వి. చౌదరి) :—(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు:— అక్కడక్కడ కొన్ని నిర్మాణాలు జరిగినాయి. నెల్లూరు జిల్లాలో గుమ్మళ్ళ దిబ్బ అనే చోట యిటువంటి చేనేత పారిశ్రామిక వాటిక నిర్మించారు. నెల్లూరు టౌన్‌లో పొదలకూర్ రోడ్‌లో ఒకటి కట్టబోతున్నారు. బ్యాంకులోన్ తీసుకొనో మరే విధంగానో నిర్మాణం జరుగుతున్నది. గవర్నమెంట్ ఒక పథకం వేసి యిటువంటి ఏర్పాట్లు చేస్తే వారందరు ఒకచోట చేరిన దానివల్ల బిజినెస్ పెంచుకొనే అవకాశం ఉంటుంది, ట్రేడ్ మొనాపలి, సప్లయిన్‌లో ఇబ్బంది లేకుండా జరిగే అవకాశాలు ఉంటాయి. దానిని గురించి ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి:— ప్రస్తుతం ఆలోచన లేదు. కొంతమంది మాస్టర్ వీవర్స్ కొన్ని ప్రాంతాలలో ఫాక్టరి షెప్పులో కట్టారు. నిధులు ఉన్నప్పుడు యిలాంటివి ఆలోచించేదానికి ఉంటుంది.

## Want of Market for Handloom Product

241—

*1624 Q.—Sri N. Venkata Ratnam Naidu :— Will the Minister for Textiles be pleased to state :

(a) whether the Government are aware of the fact that at present there is no proper market for Hand-loom products ;

(b) if so, the steps taken thereon ;

(c) the reason why the production of "Patti Marpu" cloth has been retarded ; and

(d) the steps taken or proposed to be taken by the Government to revive the same ?

శ్రీ పి. వి. చౌదరి :—(ఎ) చేనేత బట్టలకు మార్కెట్ ఉన్నది, అయితే రాష్ట్రంలోని ఉత్పత్తి మేరకు అన్ని రకాల బట్టలకు మార్కెటు లేదు.

(బి) వినియోగదార్ల అభిరుచులపై ఆధారపడి, వివిధ రకాల వస్త్రాలను ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసికోబడి సొసైటీలకు సహాయం చేయడం జరిగింది.

(సి) నిసలైన మద్రాసు చేతి రుమాలు అనిపిలవబడే 'పట్టి మార్పు' ఎగుమతి చేయదగిన రకం దీనిని దేశంలో ఉపయోగించడంలేదు. ఈ రకానికి ఆఫ్రికా దేశాలలో మాత్రమే గిరాకి ఉన్నది. ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశం అయిన నైజీరియావంటి కొన్ని ఆఫ్రికా దేశాలు నిషేధాన్ని విధించాయి. అయినా ఇతర ఆఫ్రికాదేశాల ద్వారా నైజీరియాకు ఇంకా ఎగుమతులు చేయడం జరుగుతు ఉన్నది. చెల్లింపు ప్రాతిపదికపై కాకుండా పత్రాలపై సరుకులు పంపించే అలవాటు వలన బహుశా ఇతర ఆఫ్రికా దేశాలనుండి నైజీరియాకు సరుకులు పంపించడంలో ఉన్న ఇబ్బందుల వలన కోటాను వద్ద రూ. 10.00 కోట్లు విలువచేసే స్టాకులు అమ్మకం కాకుండ పడి ఉన్నాయని తెలుస్తున్నది. అందుచేత, 'పట్టి మార్పు'కు గిరాకి తగ్గింది.

(డి) చేనేత ఎగుమతి అభివృద్ధి మండలి, ఓడరేవులలో పడివున్న నిలవలను తరలించడానికిగల అవకాశాన్ని పరిశీలిస్తున్నది. దీని వలన దేశంలోని నిలువ ఎగుమతి చేయబడగలవు. పట్టి మార్పుకు మార్కెట్‌ను పునరుద్ధరించడం అన్నది ఆఫ్రికా దేశాలలో వుండే గిరాకిపైన, వారు అనుసరించే విధానంపైన ఆధార పడి ఉంటుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—పట్టే మార్పు వ్యాపారం సాగినంత కాలం బాగా లాభసాటిగా జరిగింది. దానిలో క్రేక్ మొనాపలి పెరిగింది. సౌత్ అఫ్రికన్ కంట్రీస్‌లో దీనికి సేల్స్ బాగానే ఉన్నాయి. ఈ నాడు కూడ ఉన్నట్లుగా చాల మందికి విశ్వాసం వున్నది. మద్రాసులో ఈ గుత్త పెట్టుబడి దారులు అంతా ఒకరితో ఒకరు కూడబలుక్కొని యిక్కడ కొంత స్టాకును స్టాగ్ నేట్ చేస్తే తప్ప రేట్స్ పెరగవు అనే ఉద్దేశ్యంతో యిక్కడ కొనుగోలు తగ్గించేసి అక్కడ కాస్త గిరాకి పెరగనిచ్చి దీనిని మరల కొనుగోలు చేస్తూ అమ్మకాలు జరుపుతున్నారు అనే వార్త వున్నది. ఇది ఎంతవరకు యదార్థం? దీనిని ఎస్.టి.సి. తరపున ఎగుమతి చేసే అవకాశాలు ఉంటాయా? మంత్రి గారు ఆలోచన చేస్తున్నారా?

శ్రీ పి. వి. చౌదరి :—ప్రస్తుతం ఈ దిగువన ఉన్నటువంటి అన్నిటినీ అందించడానికి హాండ్‌లూమ్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిలు వారు ప్రయత్నాలు చేస్తున్నారు. దాని ద్వారా యిక్కడ స్టాక్సన్నిటిని వెంటనే కదలించడానికి ప్రయత్నం జరుగున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—ఈ మాదిరి పట్టె మార్పు స్టాక్ ఎంత వున్నదని భోగట్టా వున్నది? ఎప్పటి లోపల తరలించేదానికి ప్రయత్నం చేస్తారు?

శ్రీ పి. వి. చౌదరి :—ఓడరేవులో 10 కోట్ల రూపాయల దాకా స్టాక్ వున్నది. వ్యక్తుల దగ్గర ఉన్నది ఖచ్చితంగా యింత అని చెప్పడానికి వీలులేదు.

### Financial Assistance to the Toddy Tappers in Coastal Districts

242—

* 716 Q.—Sri V. Sobhanadreswara Rao :—Will the Minister for Excise be pleased to state:

(a) whether any financial assistance was provided to the toddy tappers affected by the recent cyclone and tidal wave in the coastal districts; and

(b) if so, the details of assistance ?

ఆబ్కారి శాఖ మంత్రి (శ్రీ పి. గంగారెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) గీత పని వారు గ్రామీణ చేతి పని వారి వర్గంలో చేర్చబడ్డారు. గీత పనిముట్లను కొనుగోలు చేసుకొనేందుకు ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున వారికి మొత్తం రూ. 1,31,400 ల మేరకు ఆర్థిక సహాయం అందజేయబడినది. ఇదికాక ఈ క్రింది ఇతర సౌకర్యాలు కూడ కల్పించబడ్డాయి :

1. 1977 నవంబరు, డిసెంబరు మాసాల అద్దె చెల్లింపుకు వారికి 1978 జూన్ ఆఖరు వరకు గడువు ఇవ్వబడింది.

2. తుఫాను మూలంగా దెబ్బతిన్న చెట్లకు బదులు, క్రొత్తగా చెట్లు కేటాయించబడ్డాయి. వీటికి వారు క్రొత్తగా పన్ను చెల్లించ నవసరం లేదు.

3. గత సంవత్సరం ఇదే కాలంలో ఎన్ని చెట్లు కేటాయించబడి వినియోగించుకోబడ్డాయో అంత మేరకు క్రొత్త చెట్లను కేటాయించమని దరఖాస్తు చేసుకోడానికి వారికి అనుమతి ఇవ్వబడింది. ఆ విధంగా కేటాయించబడిన చెట్లకు పన్ను చెల్లించ నవసరంలేదు.

9-20 a.m. శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—మొన్న సైక్లోన్ వచ్చినప్పుడు వాస్తవంగా కొన్ని వేల చెట్లు నేలకూలిపోయినవి. కొన్ని లక్షల చెట్లు మొదలంటా కదిలిపోయినవి. దీనివలన, వారికి మూడు నాలుగు నెలలపాటు ఒక్క రూపాయి కూడా ఆదాయంలేదు. మంత్రిగారు జూన్ వరకు గడువు పొడిగించాము అన్నారు. అక్కడ ఆ గీత పని వారిని కిస్తీ కట్టమని బలవంతం చేస్తున్నారు; బలద్దస్తీగా, అరెస్టులు చేసి మరీ కట్టించుకున్నారు. మంత్రి గారు చెబుతున్నది ప్రాక్టికల్ గా క్రింద అమలు జరగడం లేదు. అందువలన నేను వారి దృష్టికి మరొకసారి తీసుకువస్తున్నాను—యిప్పుడయినా తిరిగి ఆర్డర్సు యిచ్చి, బలవంతంగా ఆ నాలుగు నెలలు కట్టించుకున్న కిస్తీలు వాపసు యిప్పిస్తామని మంత్రిగారు హామీ యిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—దానిని నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

## NON-RECRUITMENT OF MUSLIMS IN A. P. SPECIAL ARMED POLICE AT KURNOOL

243—

*945 Q.—Sri Md. Ibrahim Khan (Kurnool) :—Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that as a rule Muslims are not recruited in the Andhra Pradesh, Special Armed Police at Kurnool and Kakinada, and

(b) if so, whether the Government will give due consideration to the proper representation of the Muslims in the same?

The Minister for Home (Sri M. M. Hashim) : (a) No, Sir.

(b) Does not arise.

شری سلطان صلاح الدین اویسی :— جسطرح پر آپ هیں کیا حکومت نے کرناٹک کے لئے (۱۰) فیصد کا کوٹه ملازمتون مین مقرر کیا هے اور جسطرح تامل ناڈو اور بنگال مین کوٹه مقرر کیا گیا ـ کیا یہاں پر بھی آپ به حیثیت مسلمان منسٹر هونے کے ناطے مسلمانوں کے لئے کوٹه مقرر کرینگے ـ

شری یم ـ یم ـ هاشم ـ عرض کرنا یه هے عالی جناب اسپیکر صاحب که میں یہاں پر مسلمان ـ هندو یا سکھ کی حیثیت سے نہین هون بلکه

I am the repesentative of the people. So, on behalf of them I am here.

As far as Karnataka and other States are concerned, the Hon· Member said that when there were restrictions to recruit candidates from certain communities, there was proposal. But as far as our state is concerned, it is open. They can come and join, provided they are suitable and fit in measurements and fulfil requisite qualifications for the Battalion.

شری سلطان صلاح الدین اویسی :— آندھرا پردیش کی کابینه میں تین مسلمان منسٹر هوسکتے هین لیکن چپراسی کی ایک جائداد مسلمان کو نہین مل سکتیں ـ

## Amusement Parks In The Towns

244—

1615 Q.—Sarvasri P. Venkata Rao, B. Rama Rao and K.Satyanarayana (Repalle):—Will the Minister for Home be pleased to state:

(a) whether there is any stay by High Court that Police should not enter into any club at any time;

(b) if so, the manner in which the Government intend to maintain law and order; and

(c) whether the Government will consider to stop the amusement parks situated in Towns?

Sri M.M. Hashim:—(a) Recreation clubs belonging to 7 districts and city approached the High Court and obtained stay. In the cases relating to West Godavari district the High Court dismissed the Writ Petition filed by the owners of the Clubs. In the cases relating to Nellore, Krishna, Prakasam districts and city, the stay has already been vacated. In the cases relating to Mahaboobnagar, East Godavari and Guntur the stay has not yet been vacated.

(b) Necessary action is being taken to vacate the stay in the cases relating to Mahaboobnagar, East Godavari and Guntur. If however there is any threat to law and order and if there are any violations of the provisions of the Gaming Act, the Police will no doubt take necessary action in accordance with the provisions of the law and conditions of the licences.

(c) It is proposed in future to ensure that no licence for an amusement park or carnival is granted by any local authority without the specific consent of the Police so that amusement parks or carnivals where games of chance are played are totally prohibited.

శ్రీ పి. వెంకటరావు:—ఈ ఎమ్యూజ్‌మెంట్ పార్క్స్ లేకపోతే సంఘంలో వచ్చే నష్టమేమిటి? ఉన్న వాటి పై పెనుు ఎందుకు కాన్సిల్ చెయ్యగూడదు? మీకూ, మాకూ తెలియకుండా గ్రామాలలో క్లబ్స్ నడుస్తున్నవి, వీటివలన రైతాంగం సర్వనాశనమైపోతున్నారు. వీటిని సమగ్రంగా పరిశీలించి, యీ ఎమ్యూజ్‌మెంట్ పార్క్స్ లేకుండా చేస్తారా?

Sri M. M. Hashim ;—Sir, if there are Law and Order problems and if the member says that there are such problems, the police will take definite action.

Mr. Speaker;—Why can't you cancel licences given to the amusement parks? There is lot of nuisance going on all over....

Sri M. M. Hashim;—Sir, there are other departments, for example, Panchayat Raj, Municipality and Revenue departments. They are giving licences. Who am I to cancell the licenses given by those Departments.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:—మంత్రిగారు అట్లా మాట్లాడితే ఎట్లా. వీటివల్లనే పల్లెటూళ్లలో దొంగతనాలు, అరాచకత్వం యితర్రా అనేక నేరాలు పెరిగిపోతున్నాయి. ఒక వైపున యీ పరిస్థితులను అదుపు చేస్తామని చెబుతూ మరొక వైపున యీ ఎమ్యూజ్‌మెంట్ పార్క్స్ లై సెన్సులు ఎట్లా యిస్తున్నారు. పంచాయితీలు యివ్వడానికి వీలులేదని గవర్నమెంట్ ఆదేశం ఇవ్వవచ్చునుగదా? అట్లా ఎందుకు ఇవ్వకూడదు?

Sri M. M. Hashim ;—It the hon. Member has any complaint of such nature and if he approaches, I will see that within 24 hours such licences are cancelled.

శ్రీ వి. రంగారావు (బందరు):—దేశం పాడుకావడం వీటివల్లనే, నేరాలు ఎక్కువ కావడం వీటివల్లనే కేసులు ఎక్కువ కావడం వీటివల్లనే, ఈ క్లబ్బు వల్లనే దేశంలో దొంగతనాలు, అరాచకత్వం, లంచరికం యివన్నీ పెరిగిపోతున్నాయి, వీటిని అరికట్టాలని మనవి జేస్తున్నాను.

Sri M. M. Hashim:—If a representation is made, I will look into that.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట):—ఇది ఒక పాలసీ మాటర్, అందువలన ముఖ్యమంత్రిగారు దీని గురించి దీర్ఘంగా, లోతుగా ఆలోచించాలి. ఈ ఎమ్యూజ్‌మెంట్ పార్క్సపై సెన్సుల వలన లా అండ్ ఆర్డర్ పొజిషన్ ఎఫెక్ట్ అవుతుంది. ముఖ్యమంత్రిగారు యీ విషయం గమనించి వుంటారనే నా విశ్వాసం. ఇది పాలసీ మాటర్. అందువలన, యీ ఎమ్యూజ్‌మెంట్ పార్క్స నడపాలా, వద్దా అనే దానికి సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి వుంది, ముఖ్యమంత్రిగారు దీని గురించి సెలవిస్తే మంచిదని నా మనవి.

శ్రీ ఎం. ఓంకార్:—గతసారి శాసనసభలో యీ సమస్య చర్చకు వచ్చింది. పోయిన ప్రభుత్వం వుండగా, నెల్లూరులో యువకులు ఎమ్యూజ్‌మెంట్ పార్క్సపై బడి విచ్ఛిన్నం చేసారు. హైదరాబాద్, సికిందరాబాద్‌లలో కూడ ఆ విధంగా చేసినప్పుడు, ఆ విషయం శాసనసభలో వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగారు ఈ రకంగా ఎమ్యూజ్‌మెంట్ పార్క్స నడపడం ప్రభుత్వవుద్దేశం కాదు ప్రజలు చొరవ తీసుకుని యీ విధంగా చేయడం హర్షించదగింది. ప్రోత్సహించ దగింది, ప్రభుత్వం ఒక పాలసీగా యిటువంటి పార్కులను ప్రోత్సహించదు, వీటిని నిషేధిస్తాము అని అన్నారు. ఇప్పుడయినా - యీ ప్రభుత్వం వారి వారసత్వం పుణికిపుచ్చుకున్నది కాబట్టి, యిప్పుడయినా యీ ప్రభుత్వం యీ మంచి పని చేస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, గౌ. లచ్చన్నగారు దీనిపై నన్ను పరిశీలించమన్నారు. నేను పరిశీలన చేస్తాను. ఓంకార్‌గారు గత ముఖ్యమంత్రిగారు యువకులు ఆ విధంగా చేస్తే హర్షిస్తాము, ప్రోత్సహిస్తామని చెప్పారు అని అన్నారు. ముఖ్యమంత్రిగారు పొరపాటుగా చెప్పివుంటారని నేను అనుకోను, ఓంకార్‌గారు పొరబాటుగా అర్థం చేసుకుని వుంటారు.

శ్రీ ఎం. ఓంకార్:— నా పొరబాటు లేదు, రికార్డు చూడండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అది కూడా చూసి, పరిశీలన చేయడం జరుగుతుంది. నేను హౌస్ యాంగ్జయిటీ అర్థం చేసుకున్నాను. వీటివలన ఎటువంటి అవాంఛనీయమైన పరిస్థితులు రాకూడదు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం రాకూడదు దీనికి మొత్తంగా ఎమ్యూజ్‌మెంట్ పార్క్స తీసివేయడం అనేది ఒక పద్ధతి, లేక పాటిని పెడితే అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా, మార్పు చేసి చేయవలసి వుంటుంది. ప్రభుత్వం ఈ విషయం సమగ్రంగా పరిశీలన చేస్తుంది.

శ్రీ సి హెచ్. కాశయ్య:—అసలు తీసివేయడం గురించి మేము అడుగుతున్నాం.

Sri M. Venkaiah Naidu :-When we are getting enough amusement and entertainment in cinemas, why this additional amusements parks to create.

Dr. M. Channa Reddy :-However, I do not consider that Mr. Venkaiah Naidu is expert on amusements.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇదొక సోషల్ ఈవిల్. దీనివల్ల గ్రామాలలో చదువుకున్న వారు అనేకమంది చెడిపోతున్నారు. మా ఆందోళనను గుర్తించి, అంటే ప్రజల ఆందోళనను గుర్తించి, ముఖ్య మంత్రిగారు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను.

Sri S. Jaipal Reddy :-We yield our palm to our Chief Minister about expertise in amusements. .

## Acquiring of Land for Laying Roads by Panchayati Raj Bodies in Nalgonda District

245—

*15 Q.-Sarvasri N. Raghava Reddy (Nakrakal) and A. Lakshminarayana (Miriyalguda):—Will the Minister for Revenhe be pleased to state:

(a) the extent of Patta land that has been voluntarily given by and acquired from ryots for laying roads by Panchayat Samithies and Zilla Parished in Nalgonda district:

(b) whether such land was deleted from patta :

(c) if not, the persons from whom land revenue, for that land is being collected: and

(d) whether steps will be taken at least now to cancel the land revenue and pattas?

రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ ఎస్. జర్దనాన రెడ్డి):-ఎ) ఎక. 4,897 38 గుంటలు.

(బి) 1887 ఫసలీ జమాబందీ సమయంలో ఎక 2,688,18 గుంటల విస్తీర్ణంగల భూమి పట్టానుండి తొలిగించబడింది.

(సి) పట్టాదార్ల నుండి భూమిశిస్తు వసూలు చేయటంలేదు.

(డి) అవునండి, వచ్చే జమాబందీలో (అంటే 1878 ఫసలీలో) మిగిలిన భూమిని పట్టానుండి తొలగించటానికి చర్యలు తీసుకొనబడతాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:. 80 సంవత్సరాలుగా కట్టుకుంటూపోతున్నారు రెండువేల ఎకరాలకు రద్దు చేశారు మిగితాది అట్లాగే ఉంది. ఈ సంవత్సరం రద్దు చేయాలి. 80 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకున్న వాటికికూడా శిస్తులు కట్టవలసి వస్తున్నది.

శ్రీ ఎస్. జనార్దన రెడ్డి:—వసూలు చేయడం లేదని చెబుతున్నాను. స్పెసిఫిక్‌గా రాఘవరెడ్డి గారు నాకు వ్రాస్తే వాపసు కూడా చేయిస్తాను.

## Bringing the Transfer of Registry and Revenue Records upto-date

246—

209 Q.-Sri V. Sivaramakrishna Rao (Badvel):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government of India has sanctioned Rs. 1 crore for bringing the transfer of Registry and Revenue records upto date: and

(b) if so, the reasons for the delay?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

## Illegal battas For Poromboke Lands by Certain Land Lords of Yellammagudem in Narasapur TQ.

247—

*571 Q.—Sri Ch. Vithal Reddy (Narsapur)—Will the Ministe for Revenue be pleased to state;

(a) whether it is a fact that the Land-Lords viz, Sri Vasudeva Rao, Sri RaghavendraRao and Sri Sridhara Rao etc, of Yellammagudem (Meddapalli) in Narasapur. taluk, Medak district, have got illegal pattas for Governmet porambokelands, bancharai and Kharej khata lands S. Nos. 449, 615, 500, 509; 303/3, 649, 648, 500, 330, 196, 615,311, 460, 615, 615/ 25, 444, 446/2,446/1 etc. in their names and in the names of their sons, daughters and others who are not in the village; and-

(b) if so, the action taken there on?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :—(ఎ) నిజమేనండి.

(బి) అక్రమంగా మంజూరు చేయబడిన పట్టాల రద్దుకు చర్య తీసుకోబడింది. అక్రమంగా మంజూరు చేసిన అధికారులపై కూడా చర్య తీసుకుంటున్నాం.

## Formation Of Nagarjuna Sugar Coop. Society At Gurazala

248—

*837.Q-Sri K. Govinda Rao:—Will the Minister for Commerce, Export Promotion, Suger Industries & Small Industries be pleased to state:

(a) when the Nagarjuna Sugar Coop., Society was formed at Gurazala in Guntur Dist.

(b) when the Govt: has taken decision to construct a Sugar Factory at Gurazala under Coop. Sector;

(c) the reasons for the delay in construction..the stage at which the proposal lies;

(d) whethr the Govt. are aware of the fact that the Share-holders of the factory are forced to pay the interest as well as instalments to the Agricultural Development Bank from which they borrowed loans to wards share capital;

(e) whether the site has been acquired for the factory?

(f) the period by which the construction of the factory will commence; and

(g) the period by which it will be completed?

చిన్న తరహా పరిశ్రమల మరియు చక్కెర పరిశ్రమ మంత్రి (శ్రీ కె.బి. నరసప్ప :—(ఎ) 2-–-1971 తేదీన ఏర్పాటు చేయబడింది.

(బి) 9-2-1971 తేదీన కేంద్ర ప్రభుత్వం తమ అధికార పత్రాన్ని మంజూరుచేసింది.

(సి) ఫ్యాక్టరీ నిర్మాణంలో ఎట్టి జాప్యం జరగలేదు. ఆ ఫ్యాక్టరీ 1979, డిశంబరు నాటికి పనిచేయడం ప్రారంభించగలదు.

(డి) అవునండి.

(ఇ) అవునండి.

(ఎఫ్) 1978, జులై నుండి నిర్మాణ పని ప్రారంభం కాగలదు.

(జి) 1979, డిశంబరు నాటికి నిర్మాణపు పని పూర్తి అవుతుంది.

### Setting Up Of Sugar Factories In The State

249—

*23-Q-. Sri Bhattam Sriramamurthy:—Will the Minister for Commerce, Export promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) the number of Sugar Factories proposed to be set up in tha State;

(b) whether any recent change of policy of Govt. of India is likely to adversely affect such proposals; and

(c) if so, the steps taken by the State Government?

శ్రీ కె. బి. నరసప్ప:—(ఎ) సహకారరంగంలో ఆరు చక్కెర ఫ్యాక్టరీలు, ప్రభుత్వ రంగంలో రెండు చక్కెర ఫ్యాక్టరీలు.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

### Loss Sustained By Cuddapah Coop. Sugars & Ltd.

250—

*1612 Q—Sri D. L. Ravindra Reddy (Mydukur):—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) whether it is a fact that the Cuddapah Co-operative Sugars Limited is running under loss;

(b) if so, the total amount of loss sustained;

(c) wther the sugar factory is paying the rate fied by the

Government to the ryots; and

(d) if not, the reasons therefor?

శ్రీ కె. బి. నరసప్ప:-

(ఎ) ఆవునండి.

(బి) అంచనా వేయబడిన నష్టం రూ॥ 57.08 లక్షలు.

(సి) అవునండి.

(డి) ఈ ప్రశ్న ఉదయించదు.

### Strike by the Employees of the Singareni Collieries

251—

*994 Q.-Sri Ch. Rajeswara Rao:—Will the Minister for Labour and Employment be pleased to state:

(a) whether the employees of the Singareni Collieries went on strike in the month of April, 1978:

(b) if so, their demands: and

(c) the steps taken by the Government to settele the matter?

కార్మిక శాఖామంత్రి (శ్రీ జి. వెంకట స్వామి):—(ఎ) అవునండి.

(బి) మరియు (సి) నిర్బంధ డిపాజిటు మొత్తాన్ని తమకు తిరిగి చెల్లించవలసిందని కార్మికులు సమ్మెచేశారు. ఆమొత్తాలు 1978 జూన్ మొదటి వారంలో చెల్లించడం జరిగింది. ఆ మీదట సమ్మెవిరమించబడింది.

Sri M. Omkar :—Please allow one or two suplpementaries.

Mr. Speaker :—You propose one thing in the Chambers and you come her eand oppose the samething. It is already 15 minutes beyond the question hour.

Sri S. Jaipal Reddy :—The Speaker may ration time but not humour.

Mr. Speaker :—Now L.A.Q. 376 Postponed for further Supplementaries. Will be taken up.

re : Amount of Rents received on toddy shops.

197—

శ్రీ పి. గంగారెడ్డి:— ఎడల్ల రేషను ఆపాలని నిర్ణయం చేశాము. తప్పకుండా అమలు చేస్తామని మనవిచేస్తున్నాను.

### Cyclone Affected Areas in Srikakulam District During November, 1977.

201—

*2. B. Q. Sarvasri P. Sri Ramamurthy (Amadalavasa) and K.A.N. Bhukta, (Harichandrapuram):-Will the Minister for Revenue pleased to state:

(a) the number of taluks affected by cyclone in Srikakulam District during November, 1977;

(b) the nature of damage occured and the relief measures taken so far by the Government; and

(c) the amonnt asked by the Colldctor, Srikakulam and the amount sanctioncd so far?

శ్రీ యస్. జనార్ధనరెడ్డి:—

ఎ 1977 నవంబరులో వచ్చిన తుఫాను, వరదలవల్ల 11 తాలూకాలు పాక్షికంగా దెబ్బతిన్నవి.

బి. వివరణ పత్రం సభా సమక్షములో వుంచబడింది.

సి. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు సహాయపనులకై 267 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వము సహాయపనులకై 84 లక్షల 60 వేలు కేటాయించింది. కలెక్టరు కూడ ఉచిత సహాయము క్రింద 1.67 లక్షలు ఖర్చు చేశారు.

L. A. Q. Postponed from 14-8-1978 to 18-8-1978

## Industries being run by Andhra Pradesh Small Scale Industries Development Corporation

203—

*46 Q.—Sri Nallapareddi Srinivasul Reddi;—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state ;

(a) the Industries being run by the Andhra Pradesh State Small Scale Industries Development Corporation either of its own accord or in collaboration with others ;

(b) whether those industries are running on profits ;

(c) the names of the industries that are running on losses;

(d) the reasons for the losses; and

(e) whether the APSSIDC has decided to hand over the Glass Factory and Ceramic Factory at Gudur to the APIDC ?

లఘు పరిశ్రమలశాఖా మంత్రి (శ్రీ కె. బి. నరసప్ప) :—(ఎ) సభా సమక్షములో వుంచిన వివరణననుసరించి ఈ సంస్థ శాఖా పరమైన 19 యూనిట్లు

నడుపుతున్నది. ఈ యూనిట్లుగాక తన పెట్టుబడితో పాల్గొనే పథకం క్రింద అదనంగా 38 లఘు పరిశ్రమల యూనిట్లను ప్రమోట్ చేసింది.

(బి) పైన పేర్కొన్న 19 యూనిట్లలో 13 యూనిట్లు లాభాలపై నడుస్తున్నాయి.

(సి) 1. మిషను షాపు, పటంచెరు.

2. రేడియో విభాగాలు, రిసీవర్లు తయారు చేసే యూనిట్లు, సనత్‌నగర్.

3. సైంటిఫిక్ గ్లాస్ యాంప్యూల్స్ అండ్ గ్లాస్ ఆపరేటస్ మాన్యుఫాక్చరింగు యూనిటు, చందులాల్ బారాదారి.

4. పింగాణి ఫ్యాక్టరీ, గూడూరు.

5. గ్లాస్ ఫ్యాక్టరీ గూడూరు.

6. ఎనామిల్ వేర్ యూనిట్, గూడూరు.

(డి) వివరణ సభా సమక్షంలో వుంచబడింది.

(ఇ) ఈ విషయం పరిశీలనలో వున్నది.

STATEMENT VIDE ANSWER TO (A)

List of Units run by the Andhra Pradesh Sma'l Scale Industrial Development Corporation.

| Sl. No. | Name of the Unit |
|---|---|
| (1) | (2) |
| 1. | General Engineering Workshop, Warangal. |
| 2. | Generel Engineering Workshop, Vijayawada. |
| 3. | General Engineering Workshop, Samalkot |
| 4. | General Engineering Workshop, Visakhapatnam. |
| 5. | General Engineering Workshop, Cuddapah. |
| 6. | General Engineering Workshop, Hyderabad. |
| 7. | Sheet Metal Workshop, Uravakonda, Anantapur District. |
| 8. | Furniture Mill-cum-Mechanised Wood Workshop, Sanathanagar, Hyderabad. |
| 9. | Radio Spare Parts and Receivers Manufacturing units, Sanathnagar, Hyderbad. |

| (1) | (2) |
|---|---|
| 10. | Ceramic and Artware Unit, Chandulal Baradari, Hyderadad |
| 11. | Bandage and Gauze Cloth Manufacturing unit, Tadpatri, Ananthapur District. |
| 12, | A.P. Small Scale Industrial Development Corporation Glass Factory Unit, Gudur, Nellore, District. |
| 13. | A.P. Small Scale Industrial Development Corporation Cermicware Unit, Gudur, Nellore, District. |
| 14. | A.P. Small Scale Industrial Development Corporation Enamelware Unit, Gudur, Nellore, District. |
| 15. | Engineering Consultancy, Construction and Steel Equipment Unit, Sanathanagar, Hyderabad. |
| 16. | Scientific Glass Ampules and Glass Apparatus Manufacturing Unit, Chandulal Baradari, Hyderabad. |
| 17, | Bandage and Gauze Cloth Manufacturing Unit, Nuzvid. |
| 18. | Bandage and Gauzve Cloth Manufacturing Unit, Kurnool. |
| 19. | A.P. Small Scale Industrial Development Corporation Tool Room, Sanathanagar, Hyderabad. |

STATEMENT VIDE ANSWERTO (d)

FOLLOWING ARE THE REASONS FOR THE LOSSES OF UNITS:

1. Machine Shop Patancheru:

Machine Shop, Patancheru has been constituted to help the productivity of Saslar Malleables Limited a joint venture of the Corporation. The Industrial Reconstruction Corporation of India has taken efforts to revive this unit, but did not succeed. As such the workload for Machine shop also has dwindled. It is proposed to diversify the production at Machine Shop, Patancheru by taking up packaging cases for Bharat Heavy Electricals Limited.

2. Radio Spare Parts and Receivers Manufacturing Unit, Hyderabad.

The requirements of the information Department for the production of the C.R. sets are over as most of the villages have been covered up with the provision of C.R. sets. The Corporation have taken up the diversification of production of electric gadgets and other allied products akin to industrial needs;

3. Scientific Glass Ampules and Glass Apparatus Manufacturing Units, Chandulal Baradari:

Scientific Glass Unit has been revived during 1976. The lack of patronisation by the schools and Colleges of the State is the main cause. Further the main producers of M/s Corning Glass and M/s Borosil to supply the blown articles to make up the Scientific Glass requirements had been another cause for producing the items to the market needs.

Certain equipment necessary to run this unit is being procured from M/s Veer Workshop, Delhi, the only supplier of these lathes. A revamping proposal is being chalked out to run this unit more profitiably.

4. Ceramic Factory, Gudur :

The productivity of the workers is low, the quality of the sanitary ware is poor. It become difficult to complete with most modern factories in the line like E.I.D. Parry etc. The tunnel kiln which has become obsolete is not giving as much as it should give. The National Industrial Development Corporation, Delhi has been commissioned to prepare a report for its revamping and same is awaited.

5, Glass Factory, Gudur :

The motivation of the workers is poor as they are paid low when compared to the wages being paid in the Ceramic Factory, Gudur. The investment on the unit being inadequate, is not commercially viable. Plans of modernisation such has installation of a generator to avoid the stoppage of work at power break-downs, bringing in economy of fuel with medium pressure burners from the present low pressure, preparation of production programme, introduction of incentives, wages linked with higher productivity etc. are being taken up. Diversification so as to have the maximum drawal of glass from the constant everheads to bring down the cost of production is being attempted.

6. Enamelware Unit, Gudur :

Orders from within the State like requirements of Public Works Department, Electricity Board, Police Department for the Enamelware unit are not forthcoming. Also the requirements of the hospitals for the enamel trays and allied products required for the Medical Department are not forthcoming. The Corporation are diversifying the production of consumer items for which necessary facilities have been provided and also diversifying the production to the requirements of the water gates for command area department.

Mr. Speaker :—Questions and Answers are over.

## MATTER UNDER RULE 329

re: Dharna before the Z. P. Office by the Teachers of Srikakulam District.

శ్రీ గౌతు లచ్చన్న:—సుమారు ఏడాది నుంచి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయులు జిల్లాపరిషత్తువారికి ఎన్నిసార్లు విజ్ఞాపనలు చేసినా ఈ సమస్య పరిష్కారం కానందువల్ల తప్పనిసరి అయి ధర్నా కార్యక్రమము తీసుకోనవలసివచ్చింది. జులై 5 వ తేదీన మొట్టమొదట ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియచేయవలసినదని ఒక జాబితా పంపించారు. 16–8–77 న జిల్లా పరిషత్తువారు ఉపాధ్యాయ సంఘాలతో ఒక అగ్రిమెంటును చేసుకోనడం జరిగింది. కలెక్టరు జిల్లాపరిషత్తు స్పెషల్ ఆఫీసరుగా వున్నారు. కాబట్టి వారి ఎదుట 21 అక్టోబరున మరల ఒక ఒప్పందం చేసుకోనడం జరిగింది ఆఫీసుద్వారా జరిగిన ఒప్పందం అమలు కాకపోతే మరల వారు ఆందోళన చేయడం, తత్ఫలితంగా కలెక్టరు ఎదుట ఒక ఒప్పందం చేసుకోనడం జరిగింది. అదికూడ అమలు కాలేదు గత సంవత్సరం యిది అంతా జరిగింది. ఈ సంవత్సరం మార్చి 19 వ తేదీన కమిటీ తీర్మానం చేసి తెలియచేయడము. ఏప్రిల్‌లో జిల్లా శాఖవారు ఒక విజ్ఞాపన చేయడం జరిగింది. ఎన్ని చేసినప్పటికి వారికి తగిన న్యాయం జరగనందువల్ల 18 జులైన ధర్నా కార్యక్రమము తీసుకోనవలసివచ్చింది. ఉపాధ్యాయులు యిచ్చిన సమస్యలను చూస్తే నిజముగా జిల్లా పరిషత్తువారు చాల నెగ్లిజెంట్‌గా వ్యవహారం చేశారని చెప్పడానికి మంత్రిగారుకూడ అంగీకరిస్తారని నా విశ్వాసము. అక్కడ జిల్లాపరిషత్తు సెక్రటరీ లోపమా ఎవరి లోపము? నాకు అర్థమయినంతవరకు జిల్లాపరిషత్తు సెక్రటరీగాని, దీనికి సంబంధించిన డెప్యూటీ సెక్రటరీగాని యిచ్చిన ప్రపోజల్స్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టరు సంతకం సంప్రదాయంగా జరిగిపోతున్న పద్ధతి. కలెక్టరు తనకున్న బాధ్యతలకు అదనంగా వున్న ఈ బాధ్యతను నిర్వహించడంలో పూర్తిగా న్యాయము చేయలేకపోతున్నారని చెప్పవలసివుంటుంది. వారి పనులనే సరిగా చూసుకోనలేక పోతున్నారు. సి.డి. చెల్లింపు, 1976 విద్యాసంవత్సరంలో సరెండర్ చేసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను హైస్కూలులోకి తీసుకురావాలని, గ్రేడ్ 2 తెలుగు హిందీ పండిట్స్, క్రాఫ్ట్ టీచర్స్‌కు సెలక్షన్ గ్రేడ్ అమలు చేయాలని, 21–1–73 కి బి.ఇడి. లుగా వుండి సెక్రటరీ పోస్ట్‌లో పని చేస్తున్నవారిని ప్రభుత్వ ఉత్తర్వులమేరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు నాన్ పేనల్ హెడ్‌మాస్టర్లను 1969 లో రివర్ట్ చేసి తిరిగి వారిని పేనల్ హెడ్‌మాస్టర్స్‌గా ప్రమోషన్స్ యిచ్చారు. ఈ మధ్య కాలములోకూడ వారి సర్వీసును హెడ్ మాస్టర్లుగా గుర్తించాలని కోరారు. సుమారు 51 సమస్యలను యిచ్చారు. ఈ 51 సమస్యలగురించి జిల్లా పరిషత్తులో చేసుకున్న అగ్రిమెంటు అయితేనేమి, తరువాత స్పెషల్ ఆఫీసర్ సమక్షములో జరిగిన అగ్రిమెంటు అయితేనేమి అమలు కాకుండా వుండవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఉపాధ్యాయుల మెమోలో చెప్పిన మాట నిజమైనపుడు తప్పకుండా పరిష్కరించడానికి వెంటనే చర్య తీసుకోవాలి. నెగ్లిజెంట్ యాటిట్యూడ్‌తో వున్న జిల్లాపరిషత్తు అధికారులపైన చర్య తీసుకోనకపోతే ఈ సమస్యలు ఎప్పటికపుడు ఎక్కువ అవుతూవుంటాయి. హైస్కూలు విద్యావిధానము ఉన్నత విద్యకు ఒక సోపానము. దీనిపట్ల అశ్రద్ధ వహిస్తే క్షమించడానికి

పీలు లేనిది. వీటిని అంగీకరించి అమలు చేయకపోవడము క్షమించరాని విషయం. వెంటనే చర్య తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, జిల్లాపరిషత్తు టీచర్స్ నెల రోజులుగా ధర్నా చేస్తున్నారు. 1977 అక్టోబరులో శాసన మండలి సభ్యుడు శ్రీ బాలకృష్ణమ్మగారు నిరాహారదీక్ష చేసినపుడు 3 మాసాలలో వారి సమస్యలను పూర్తి చేస్తామని కలెక్టరు హామీ యివ్వడంతో వారు తమ నిరాహార దీక్షను విరమించుకొన్నారు. సమితులలోను, పరిషత్తులోను 13 సంవత్సరాల క్రితం పోస్ట్ అయిన 1300 సెకండరి గ్రేడ్ టీచర్స్ రెగ్యులరైజ్ కాలేదు. జి.ఒ. 420 క్రింద ట్రాన్స్‌ఫర్ అయిన టీచర్లు రీ ట్రాన్స్‌ఫర్ కావాలని గవర్నమెంటు ఇచ్చిన డైరెక్టివ్‌ను ఆ జిల్లా పరిషత్తు అధికారులు అంగీకరించలేదు. ప్రభుత్వము అంటే వారి దృష్టిలో ఏమీ కాదు. నిర్దాక్షిణ్యంగా పరిపాలన చేస్తున్నారు. ఎక్కడయినా ట్రబుల్ వస్తే ముఖ్యమంత్రిగారు వెడుతున్నారు. ఇతర మంత్రులు వెడుతున్నారు అల్లరి లేకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. జిల్లా పరిషత్తుకు ఈ బాధ్యత వుందా లేదా ? రెవ్యూ కమిటీ మీటింగ్‌లో టీచర్ల సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరుగారు ప్రయత్నము చేయాలి అంటే మాకు విడిచిపెట్టండి చూస్తాం అని కలెక్టరు సమాధానమిచ్చారు. తక్షణమే కలెక్టరు ధర్నా చేస్తున్న టీచర్స్ ఫెడరేషన్ వారితో మాట్లాడి పరిష్కారము చేయాలని, ప్రభుత్వం తగిన డైరెక్టివ్ యివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, లచ్చన్నగారు వివరంగా చెప్పారు. కనుక నేను వివరాలలోకి పోవడంలేదు. బ్రతకలేనివాడు బడిపంతులు అన్న సామెత రోజులు గడుస్తున్నకొద్దీ నిజమనిపిస్తోంది. ఏ నెల జీతము ఆ నెల వస్తేనే బ్రతకలేని పంతుళ్ళు సంవత్సరం తరబడి జీతం రాకపోతే ఎట్లా బ్రతకగలుగుతారు ? ప్రమోషన్స్ సంబంధించిగాని, యితర సమస్యలకు సంబంధించిగాని ఒక ఒప్పందం కుదిరింది. అది అమలు కావడంలేదు. పరిస్థితి యింకా ఉద్రిక్త రూపము దాల్చి విషమించకుండా, విద్యా విధానము దెబ్బతినకుండా వెంటనే వారి సమస్యలను పరిష్కరించి పరిస్థితిని చక్కబరచాలని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయులు కలత చెందుతున్నారు. వెంటనే తగు చర్య తీసుకోవాలి.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి): అధ్యక్షా, ఉపాధ్యాయుల 9-50 a.m ధర్నా గురించి ప్రతిపక్షనాయకులు సమగ్రంగా సెలవిచ్చారు. ఈ రోజు వారి పరిస్థితి చూస్తుంటే దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వనట్లుగా వుంది. ఉపాధ్యాయులు కోరే కోర్కెలు కొత్తవి కావు. కొత్త చట్టాలు చేయాలని వారు ధర్నా చేయడం లేదు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న జి.వో.లు కానివ్వండి. ప్రయోజనాలు కానివ్వండి సకాలంలో, సక్రమంగా అమలు చేయటంలేదు కనుక వాటిని సక్రమంగా అమలు చేయాలనే ఈ రోజు ఆ ఉపాధ్యాయులు ధర్నా చేస్తున్నారు. ఈ విషయానికి సంబంధించే శాసనమండలి సభ్యులు శ్రీ బాలకృష్ణమ్మగారు ఆమరణ నిరాహార దీక్ష జరగడం. ఇక్కడ కలెక్టరు ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అయినా జాప్యంజరగటానికి

కారణం ఏమిటి? మన ప్రభుత్వానికి ఇది అప్రతిష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రయోజనాలకోసం జి.వో.లు ఇస్తున్నది. కాని వాటిని క్రింది యంత్రాంగం అమలు చేయకపోతే ఆ అప్రతిష్ట ఎవరిది? ఉపాధ్యాయులు ఊరికే ధర్నా చేయటం లేదు. విజ్ఞప్తులు చేశారు, మెమొరాండములు ఇచ్చారు. ఇక గతిలేక, విసుగెత్తి ఈ కార్యక్రమం చేపట్టారు, ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలు చేయని యంత్రాంగం వుంటే ఆ అప్రతిష్ట ప్రభుత్వానికే వస్తుందని మనవిచేస్తున్నాను. ఇటువంటి లోపాలు జిల్లా యంత్రాంగంలో జరుగుతున్నాయి. అక్కడి జిల్లా పరిషత్ సెక్రటరి, ఎక్కౌంట్స్ ఆఫీసరు ఇద్దరూ కలిసి 129 క్రింద చాలా అక్రమాలు చేశారని, లక్షలు ఆర్జించారని గోలగా వుంది. 129 జి.వో. సక్రమంగా అమలు చేయలేదు. మొన్న క్కడ్నుంచి పంచాయతి రాజ్ మంత్రిగారు పంచాయితి రాజ్ డిపార్టుమెంటు సెక్రటరి ఒక హెడ్ మాస్టర్ యం. కృష్ణమూర్తి అనే ఆయన్ను జలుమూరు నుండి శ్రీకూర్మం ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆ ఆర్డర్‌ను ఇంతవరకూ ఇంప్లిమెంట్ చేయలేదు. ప్రభుత్వ ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేయని ఉద్యోగులు అక్కడ ఎందుకు? శ్రీకాకుళం జిల్లాలో ఒక్క ఉద్యోగుల సమస్యే కాదు. ఉపాధ్యాయుల సమస్య కాదు. లక్షల విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇచ్చిన నిధులను ఖర్చు పెట్టకుండా, లాప్స్ చేసి సరెండర్ చేస్తున్నారు. ఇతర జిల్లాలలో డబ్బు ఖర్చు చేస్తూ ఇంకా అదనంగా కావాలని కోరుతుంటే శ్రీకాకుళం జిల్లాలో మాత్రం కేటాయించిన డబ్బే ఖర్చు పెట్టకుండా సరెండర్ చేసే అధికారులు వున్నారు. నేను విద్యాశాఖామంత్రిగారికి, పంచాయతీ రాజ్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడి జిల్లా పరిషత్ సెక్రటరిని, డిప్యూటి సెక్రటరిని, ఎక్కౌంట్స్ ఆఫీసరును విచారించి వెంటనే బదిలీ చేయాలి. అధ్యక్షా, నేటి ఉపాధ్యాయుని జీవిత పరిస్థితి ఏమిటో అందరకూ తెలుసు. ఆయన వున్న స్థానం ఏమిటో అందరకూ తెలుసు. ఈ సంఘంలో తల్లి తండ్రి తరువాత గురువు అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న పనులను ఉద్యోగులు అర్థం చేసుకోవాలి. ఇంతకుముందు వున్న ప్రభుత్వం వైఖరి వేరు కావచ్చు. కాని ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వ వైఖరి ఏమిటో ఉద్యోగులు అర్థం చేసుకోవాలి. ఈ ప్రభుత్వ విధానాలను అమలు చేయని ఉద్యోగులపై కఠిన చర్య తీసుకోవాలి. ఈ దేశంలో ఒక సి.వి. రామన్‌ను, ఒక శకుంతలను, ఒక ఇందిరాగాంధీని, ఒక చెన్నారెడ్డిని, ఒక అంజయ్యను సృష్టించింది ఉపాధ్యాయుడన్న సంగతి గుర్తులో వుంచుకోవాలి. అక్కడ జరుగుతున్న 324 కుటుంబాల గురువుగా వున్న ఉపాధ్యాయుల పరిస్థితి నేడు ఏమిటో ప్రభుత్వం అర్థం చేసుకోవాలి, మంత్రులు అర్థం చేసుకోవాలి. ఏ పరిస్థితిలో వారు ధర్నా చేస్తున్నారో అర్థం చేసుకోవాలి. వారి సమస్యలను పరిష్కరించటానికి మంత్రిగారు స్పష్టమైన హామీని ఇవ్వాలి. అలాగే పంచాయతీరాజ్ మంత్రిగారు జిల్లా పరిషత్ ఉద్యోగులను వెంటనే అక్కడ్నుంచి బదిలీ చేయాలి.

శ్రీ డి. శీతారాములు (నరసన్నపేట):— అధ్యక్షా, దాదాపుగా నెల రోజులనుండి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోవడం, పిదపవారు ప్రత్యక్ష చర్యకు దిగటం అందరకూ తెలిసినదే. అయితే గత నెలలో నేను జిల్లా కలెక్టరుగారితో ఇది ప్రస్తావించాను. వారి సమస్యలలో చాలా పర్శంటు జెన్యూయన్ వే వాటిని పరిష్కరిస్తాను అని చెప్పారు అయినా వారు ఇంతవరకూ సరైన శ్రద్ధ తీసుకోకపోవడం, వారితో సంప్రదించకపోవడం, ఇదొక ప్రతిష్టగా తీసుకొని నిర్లక్ష్యంచేయడం వల్లనే నేడు ఉపాధ్యాయులు దర్నా చేసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మంత్రిగారు వెంటనే చర్య తీసుకోకపోతే పరిస్థితి తీవ్రరూపం దాల్చే అవకాశం వుంది. ధర్నా చేసే ఉపాధ్యాయులపై ప్రతీకారచర్య తీసుకోవటానికి కలెక్టరు పేర్లు సేకరిస్తారని తెలుస్తున్నది. ఇలా విక్టిమైజ్ చేయడం సరైనదికాదు కనుక అటువంటి చర్యలను అరికట్టి వారి సమస్యలను వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు) :— అధ్యక్షా, ఉపాధ్యాయులు కూడా ప్రజలలో ఒక వర్గం, ప్రజలను చైతన్యవంతం చేసి, మేధావులుగా తయారు చేసేవారు ఉపాధ్యాయులు. అటువంటి ఉపాధ్యాయుల సమస్యల పట్ల కలెక్టరు చిన్న చూపు చూపడం సమర్థనీయం కాదు. కలెక్టరు వారి సమస్యలను సరిగా అర్థం చేసుకున్నట్లు కన్పించడం లేదు. వారి సమస్యలను పరిష్కరించటానికి బదులు ఇంకా క్లిష్టతరం చేసి రెచ్చగొట్టే ధోరణిలో వున్నట్లు కన్పిస్తున్నది. నేను మొన్న 7వ తేది కురుపాం సమితిలో ఈ విషయం ప్రస్తావించినప్పుడు కలెక్టరుగారు వారి సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని చెప్పి కూడా ఇంతవరకూ పరిష్కరించక పోవడం, మొండి పట్టుదలతో వుండటం వివేకమైన పని కాదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు వెంటనే జోక్యం కల్గించుకొని ఇక్కడ నుండి టెలిగ్రాఫ్ ఆర్డర్స్ పంపించాలని కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి (టెక్కలి) :— అధ్యక్షా, ఈ సమస్య యింత ఆలస్యం అయినా పరిష్కరించే మార్గం ఆలోచించకపోవడానికి—అక్కడి జిల్లా పరిషత్తు అధికారులు, సెక్రటరీ, డిప్యూటి సెక్రటరీ గాని, ఎక్కౌంట్సు ఆఫీసరు గాని ఏ పరిస్థితులకు దారి తీశారంటే, రాజకీయంగా మరికొన్ని చిన్న చిన్న యూనియన్స్‌చేత వారితో చేతులు కలిపి జిల్లాపరిషత్తు ఉద్యోగులు చేస్తున్న పని సక్రమమైనదేనని కరపత్రాలు వేయించి వారిని వారే సమర్థించుకునే పనికి దిగుతున్నారు. ఈ విధంగా స్థానిక రాజకీయవాదులతో జిల్లాపరిషత్తు అధికారులు చేతులు కలిపి వారు చేస్తున్నటువంటి తప్పులను కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత ఆలస్యం జరగవలసిన అవసరం లేదు. దానికి కావలసిన యంత్రాంగం జిల్లాపరిషత్తులో వుంది. ఈ సమస్యలు పరిష్కారం చేయడానికి అడ్డంకులు ఏమి వున్నవో ఆశ్చర్యంగా వుంది. అందుకని ప్రస్తుతం చేయవలసిన పని ఏమంటే, అక్కడ వున్నటువంటి జిల్లాపరిషత్తు సెక్రటరీని, డిప్యూటి సెక్రటరీని ఎకౌంట్సు ఆఫీసరును తక్షణమే బదలీ చేయించి యీ జాప్యానికి కారణం, ధర్నాకు, ధార్మి 10-00 a. m.

తీసిన పరిస్థితుల గురించి నిష్పాక్షిక ఎంక్వయిరీని మంత్రిగారు చేయించాలని మనవి చేస్తున్నాను. 24 గంటలలో యీ సమస్యను పరిష్కరించి ధర్నా ఎత్తించడానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా, ఈ విషయములో ముందు తయారు చేసిన స్టేటుమెంట్ చదివి తరువాత కొన్ని వివరాలు మీ ముందు వుంచుతాను. ఆ తరువాత సభ్యులకు ఏమైనా సందేహాలు వుంటే సమాధానము చెబుతాను.

12-7-77 తేదీన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీకాకుళం వారు సమర్పించిన విజ్ఞాపన పత్రములోని 51 సామూహిక సమస్యలను 18 వ్యక్తిగత సమస్యలను 30-7-77 లోగా పరిష్కరించని ఎడల జిల్లాపరిషత్తు కార్యాలయం ఎదుట ధర్నా జరుపబడుతుందని తెలిపారు. అందుమీదట జిల్లా పరిషత్తు కార్యదర్శి ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ యం. బాలకృష్ణమ్మ, ఎం.ఎల్.సి. గారితో చర్చలు జరిపి యిచ్చిన హామీపై ధర్నా విరమించబడింది. కేడర్ వైజ్ సెలక్షన్ గ్రేడు యిచ్చుట, జిల్లాపరిషత్తు వుద్యోగులకు కేడర్ వైజ్‌గా ప్రభుత్వ సర్వీసులో అబ్జార్వ్ చేయుట, సీనియారిటి లిస్టు తయారు చేయుట మొదలైన వ్యవధి కావలసిన పనులు ఉపాధ్యాయులు కోరిన మేరకు పూర్తికానందున 18-10-77 న ధర్నా జరుపుతున్నట్లు నోటీసు జారీ చేశారు. తిరిగి 18-10-77 వ తేదీన శ్రీకాకుళం జిల్లాపరిషత్తు ఆఫీసు ఎదుట ధర్నా జరుపబడింది. శ్రీ యం. బాలకృష్ణమ్మ, ఎం. ఎల్. సి. గారు 19-10-77 నుండి నిరవధిక నిరాహార దీక్షను సాగించారు. కలెక్టరుగారు కలగజేసుకున్న మీదట ఆ నిరాహార దీక్ష విరమించబడింది. 51 సామూహిక సమస్యలలో 44 జిల్లాపరిషత్తుకు, 7 పంచాయతి సమితులకు సంబంధించినవి. 18 వ్యక్తిగత సమస్యలలో 12 జిల్లాపరిషత్తుకు, 8 పంచాయతి సమితులకు సంబంధించినవి. మూడు డి. ఇ. ఓ. కు సంబంధించిన సమస్యలు. జిల్లాపరిషత్తుకు సంబంధించిన 44 సమస్యలలో మాకు అందించబడిన సమాచారమునుబట్టి 30 పరిష్కరించబడినవి. మిగతా సమస్యలు 12 లో ఏడు పరిష్కరించబడినవి. ఈ విధంగా చాలా సమస్యలు పరిష్కరించబడినవి. మిగతా సమస్యల పరిష్కారానికి కూడ సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. పంచాయతి సమితులకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించవలసినదిగా బి. డి. ఓ. లకు వ్రాయడం అయింది. కాని 1978 జూన్ నెలలో శ్రీకాకుళం ఉపాధ్యాయ పరిషత్తు వారు మొదట చెప్పిన విజ్ఞప్తిలో లేని కొన్ని సమస్యలతో యింకొక విజ్ఞప్తిని పంపించారు. అందులో 52 సామూహిక సమస్యలు, 22 వ్యక్తిగత సమస్యలు వున్నవి. సామూహిక సమస్యలు 12, వ్యక్తిగత సమస్యలలో 8 పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలకు కూడ సత్వరమే పరిష్కారం చేసే చర్యలు తీసుకోబడుతున్నాయి. ఆగస్టు 21 వ తేదీని పంచాయతిరాజ్ మంత్రిగారితో జిల్లా కలెక్టరుతో జిల్లాపరిషత్తు అధికారులతో శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయ ప్రతినిధులతో ఒక సమావేశము యీ విషయములో ఏర్పాటు చేయబడింది.

గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాలలో చాలా వాస్తవం వుంది. వాస్తవంగా జిల్లా పరిషత్తు అధికారులు యీ విషయములో కొంత జాప్యం చేయడం జరిగింది. మేము పదే పదే యీ విషయములో హెచ్చరించడం జరిగింది. తరువాత, కలక్టరుకు ట్రంక్ కాల్ చేసి ఎప్పటికప్పుడు కాంటాక్ట్ చేస్తూ వుండడం జరిగింది. నిన్న గాక మొన్న సాయంత్రము కలక్టరును కాంటాక్టు చేసి తక్షణమే యిక్కడికి రమ్మని చెప్పడం జరిగింది. జిల్లా పరిషత్తు సెక్రటరీని, డిప్యూటి ఎడ్యుకేషనల్ ఆఫీసరును, వాటికి సంబంధించిన వివరాలను తీసుకొని రావలసిందని 21వ తేది సాయంత్రం మూడు గంటలకు నా ఛాంబరులో సమావేశము ఏర్పాటు చేశామని చెప్పాను. ఆ మీటింగులో పంచాయతిరాజ్ శాఖ మంత్రిగారిని పార్టిసిపేట్ చేయుమని రెక్వెస్ట్ చేశాము. వారే అంగీకరించారు. వారే గాకుండా పంచాయతిరాజ్ కమీషనరు, ఇతర పంచాయతిరాజ్ అధికారులను ఆ మీటింగులో పార్టిసిపేట్ చేయుమని చెప్పాము. అంతకంటే ధర్నా చేసినటువంటి టీచర్సు ఫెడరేషను రిప్రజంటేటివ్స్‌ను తీసుకొని రమ్మని చెప్పాము. అంతేగాకుండా, టీచర్సుకు సంబంధించినటువంటి రిజిష్టర్డు ఆర్గనైజేషన్సు రిప్రజంటేటివ్స్‌ను అందరు ఆ మీటింగుకు వచ్చేట్లు ఏర్పాటు చేయమని చెప్పాము. నా వద్ద వున్న లిస్టు ప్రకారము అన్ని వివరాలతో దాదాపు 30 పేజీల రిపోర్టు వుంది. గౌరవసభ్యులు నిన్న యిచ్చిన కాల్ ఎటెన్షన్ నోటీసు వచ్చిన తరువాత తెల్లవార్లు పని చేయించి ఏవి సాల్వ్ అయినవి ఏవి సాల్వ్ కాలేదనే వివరాలను సేకరించాము. ఇవాళ 18 వ తేది. 21 వ తేదీ ఎంతో దూరము లేదు. అందరి సమక్షములో కలక్టరును పిలిపించి యివి అన్ని సక్రమంగా పరిష్కారం చేస్తామని ఆ చర్చలలో బాలకృష్ణమ్మగారు నా వద్ద వుండి వాటిలో పాల్గొంటారని మనవి చేస్తున్నాను. ఇందులో జాప్యం చేయాలనే వుద్దేశము ప్రభుత్వానికి లేదు పంచాయతిరాజ్ శాఖామాత్యులు కూడ లేదని చెప్పారు. ఈ విషయములో గౌరవసభ్యులు ఆందోళన, ఆవేదనను వ్యక్తం చేయడం న్యాయం. దానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేదానికి ప్రభుత్వం సత్వరమే చేయాలనే వుద్దేశముతో వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి :— ఇంతే ఆందోళనకు దారుదానికి కారణమైనటువంటి జిల్లాపరిషత్తు సెక్రటరీ మీద డిప్యూటి సెక్రటరీ మీద యితర వుద్యోగుల మీద ప్రభుత్వము ప్రత్యేకంగా ఏదైనా చర్య తీసుకుంటుందా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—జాప్యం చేయడానికి ఎవరు కారకులైన వారి మీద సరైనటువంటి చర్య తక్షణమే తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—త్వరలో సమావేశము ఏర్పాటు చేయడానికి మంత్రిగారు నిర్ణయం చేయడం సంతోషం. దానికి ఉపాధ్యాయ ప్రతినిధులు అంగీకరించారా ? ధర్నా విరమించారా ? తెలుస్తు పొజిషను ఏమిటి ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఇందులో చిన్న చిక్కు వుంది. బాలక్రిష్ణమ్మ గారు నాతో యీ విషయాలు సంప్రదించారు. ఆయన యిచ్చినటువంటి వాటి

మీద రిపోర్టు కాల్ ఫర్ చేశాము. ఆయనను యీ సంప్రదింపులకు రమ్మని చెప్పాను. కాని ఆయన చెప్పిందేమంటే ఎవరైతే ధర్నా చేస్తున్నారో ఆ ఎసోసియేషను వారినే పిలవాలి అని. మాకు వచ్చినటువంటి సమాచారమునుబట్టి యింతకు ముందు కలెక్టరు కూడ 29 వ తేదినాడు ఒక మీటింగు ఏర్పాటు చేసి జిల్లాలో వుండే ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను అందరిని పిలిస్తే బాలకృష్ణమ్మ గారి సంఘం ప్రతినిధులు రాలేదని ఆయన వ్రాశాడు. ఆ విషయముతో నిమిత్తం లేకుండా బాలకృష్ణమ్మగారు ఏ ఉపాధ్యాయ సంఘాన్ని నడుపుతున్నాడో ఆ సంఘాన్ని, జిల్లాలో వుండే యితర రిజిష్టర్డు టీచర్సు ఎసోసియేషను రిప్రజంటేటివ్సను-రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా రమ్మని కోరడం జరిగింది. ఆ ఆహ్వానాన్ని అంగీకరించి వస్తే సంతోషం. లేకపోతే ఆ తరువాత ఏమి చేయాలనేది సభకు మనవిచేస్తాను.

శ్రీ గౌతు లచ్చన్న :—21వ తేదీన పరిష్కారానికి మీటింగు అన్నారు, సంతోషం. ఇంతవరకు ధర్నా జరిగే పద్ధతులున్నవా ? లేకపోతే ఏదయినా హామీ యిచ్చి వారిని విరమింప చేసే పద్ధతి ఏదయినా వుందా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—బాలకృష్ణమ్మగారికి నేను చెప్పాను. మీరు
10-10 a.m. ఉపాధ్యాయుల గురించి ఎంత ఆవేదన పడుతున్నారో ప్రభుత్వం కూడ అంతే ఆవేదన పడుతున్నది, 21వ తేదీన మీ సమక్షములో అందరిని పిలిచి సమస్యను పరిష్కరించబోతున్నాము, యీ లోపల ధర్నాను విరమించుకోండి అని విజ్ఞప్తి చేస్తే ఆయన తన సంఘాన్ని మాత్రమే పిలువాలని అన్నారు. వారి సంఘాన్ని ఒక్కదానినే పిలవడం న్యాయం గాదేమోనని, అట్లాగ కాదని అన్నాను. విరమించుకోమని చెప్పాను. ఆ తరువాత వారు నా దగ్గరకు ఇంకా రాలేదు. ఏమి జరిగిందో నాకు తెలియదు. ఒకవేళ దర్నా 21వ తేదీవరకు జరిగినా ఆ సమస్యలు పరిష్కారం అవుతాయి కాబట్టి తరువాత ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అధ్యక్షా; ఈ సమస్యలకు ఒక పరిష్కారం వెంటనే తీసుకోకపోతే ధర్నాయే కాకుండా 18వ తేదీనుంచి కౌన్సిలు సభ్యులైన శ్రీ బాలకృష్ణమ్మగారు మళ్ళీ సెక్రటేరియట్ ముందు అమరణ నిరాహార దీక్ష జరుపుతామని అంటున్నారు. కాబట్టి మంత్రిగారు జోక్యం కల్పించుకొని దానిని విరమింపజేసే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వాటిలో వెంటనే చేయగలిగేవి కొన్ని ఉన్నాయి, టైము తీసుకునేవి కొన్ని ఉన్నాయి. ఏనాటికానాడు, ఎప్పటికప్పుడు నేను తీసుకొంటున్న చర్యలు అన్ని నా ప్రక్కనే ఉండి బాలకృష్ణమ్మగారు చూస్తున్నారు. అన్ని ఫైల్సులో నోటింగు అంతా ఆయన సమక్షంలో జరుగుతున్నాయి. ఇంకా ఆయన ఆమరణ నిరాహార దీక్ష పూనతాను అంటే ఏమి చెప్పను ? అవి పరిష్కరించవలసిన సమస్యలు అని గౌరవసభ్యులు అనుకుంటే వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని మనవిచేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు వ్లడ్సు సిట్యుయేషను గురించి త్వరలో స్టేట్ మెంటు చేస్తారు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—దానిమీద రెండు గంటలు డిస్కషన్ పెట్టాలి.

మిస్టర్ స్పీకర్ :—తరువాత చూద్దాము.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—ఎన్ని గంటలకు ముఖ్యమంత్రిగారు స్టేట్ మెంటు చేస్తారు ?

మిస్టర్ స్పీకర్ :—స్టేట్ మెంటు తయారవుతున్నది. అది ఎప్పుడయితే అప్పుడు చేసుకుందాము.

## PAPERS LAID ON THE TABLE.

### Amendment to the A.P. Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969

Sri P. Ganga Reddy:—Sir, I beg to relay on the table a copy of the amendment is the Andhra Pradesh Excise (Arrack and Toddy Licences General Conditions) Rules 1969 issued with Government Memo. No. 1186/TI/77-8, Revenue, dated the 20th September, 1977 and published at pages 550.551 of the Rules Supplement to Part-1 of the Andhra Pradesh Gazette dated the 29th September, 1977 as required under Sub-Section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker:—Paper laid.

### Annual Financial Statement (Budget) for 1978-79 (General Discussion)

Mr. Speaker:—Mr. Ch. Parasurama Naidu will continue his Budget speech.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—అధ్యక్షా, ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టినప్పుడు మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఇప్పుడే క్రొత్త ప్రభుత్వం ప్రారంభం అయింది. దీనిలో మా ఆలోచన ప్రవేశపెట్టడానికి అవకాశం చాలలేదు, ఇదివరకు తయారుచేసిన బడ్జెటును తాత్కాలికంగా పెట్టవలసి వచ్చింది, రాబోయే బడ్జెటులో ఆంధ్ర ప్రదేశ్ నంతటిని పచ్చగా చేసేటటువంటి, సౌభాగ్యంగా చేసేటటువంటి చక్కటి స్కీములు చూపిస్తాము, మా క్రొత్తదనం, నూతనతనం, మా ఆశయాలు అన్ని ప్రతిబింబించేటట్లు చేస్తామని చెప్పారు. అద్భుతంగా దాచి ఉన్నాను. మొగుడా వేరుండు అని చెప్పినట్లుగా చెప్పారు. అవి విని చాలా సంతోషించాము. ఆంధ్రప్రదేశ్ ను బాగుచేసే ప్రభుత్వం అయినప్పుడు చూసి ఆనందించవచ్చు, అభినందింపవచ్చు అనుకుంటే ఈ బడ్జెటులో ఒకటే ప్రత్యేకత ఉంది. ఇదివరకు ఉన్నటువంటి స్కీములన్నింటినీ కమిట్ అయ్యాము. కాబట్టి, కమిట్ ప్రోగ్రాములు ఉన్నాయి కాబట్టి ఒకే ఒక స్కీములో మేము ఏదో కొంత 55 కోట్ల రూపాయలకు చేయగలిగాము, అంతకన్నా చేయలేక పోయాము. అన్నారు. తమయొక్క నిస్సహాయత, అశక్తతను తెలియజేశారు. ఈ రాష్ట్రాన్ని సుభిక్షితం చేయడానికి కావలసిన వనరులు కనిపెట్టలేక పోయాము, క్షమించవలసిందని మొట్టమొదటసారిగా మనవిచేసుకొని వ్యవహారం చేస్తున్నారు. ప్రతి సందర్భంలో కూడా వెనుకబడిన కులాలవారికి, వీకర్ సెక్షన్సుకు అనేక

పనులు చేస్తున్నాము అని చెబుతున్నారు. అందరికి ఇళ్ళ స్థలాలు ఇస్తాము, ప్రతి ఒక్కరికి ఇస్తాము అని ఎంతెంతో చెప్పినటువంటి బండారం ఫైనాన్సు మినిష్టరు గారు చదివిన బడ్జెటు స్పీచ్‌లోని ఒక వాక్యంలో కనిపిస్తుంది. Distribution of house sites has gained tempo. ఇంతకాలం అటువంటి టెంపో లేదని అర్థం కాదా ? వీకర్ సెక్షన్సుకు కావలసినదంతా చేయవలసినదంతా చేసి పోతున్నాము, ప్రతి ఒక్కరికీ ఇళ్ళ పట్టాలు ఇస్తున్నాము అని చెప్పింది అంతా ఏమైంది ? Is it not a confession of total failure so far ?

(Mr. Deputy Speaker in the Chair)

ఇప్పుడు ఇంకా టెంపో గెయిన్ చేస్తున్నారు. ఫైనాన్సు మినిస్టరుగారు చెప్పినది నేను మనవి చేస్తున్నాను. టెంపో గెయిన్ చేస్తున్నాము అంటే నడక ప్రారంభం అయింది. అది అంతా డాంబికం. కంటిన్యుయేషన్ ఆఫ్ ది ప్రివియస్ ప్రభుత్వం క్రింద నేను ఈ ప్రభుత్వాన్ని తీసుకుంటాను. గత 31 స వత్సరాల కాలంలో ఇంకా టెంపో గెయిన్ చేయలేదు. ఈ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు, వీకర్ సెక్షన్సు హౌస్ సైట్స్ ఇచ్చేటటువంటి ప్రోగ్రాం గురించి మనవి చేస్తాను. బ్యాక్‌వర్డు క్లాసెస్ ఈ ప్రోగ్రాం పెట్టి హరిజనులకు, ట్రయిబల్స్‌కు, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు భేధాభిప్రాయాలు కలిగేటట్లు, తగాదాలు వచ్చేట్లు చేస్తున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, బడ్జెటు డిబేటు జరుగుతున్నప్పుడు ఇంత ఉదాసీనతగా మంత్రులు ప్రవర్తించడం నాకున్నటువంటి 25 సంవత్సరాల అనుభవంలో ఎప్పుడూ ఎరుగను. వారికెవరికి పట్టనట్లుగా నిన్న బడ్జెటు డిబేటుజరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు లేరు. స్పీకరుగారు కూడా ఏదో పని ఉండి వెళ్ళిపోయారు.అది వేరే సంగతి. నిన్న ఆర్థికమంత్రిగారుకొంత ఓపికపట్టారు. ఈ వేళ వారు లేరు. మంత్రివర్గంలోని 32 మందిలో చెప్పకుంటే ముగ్గురు గట్టివాళ్ళు కనిపించరు. ఒక్క గంగారెడ్డిగారు తప్ప. ఇది చాలా అవసవ్యమైనది. ఇది అబ్జక్షనబుల్ విషయం. ఇది తప్పు. ఈ సభను గౌరవిస్తున్నారో లేదో, మంత్రులకు ఏమైనా ఆలోచన ఉందా లేదా? మాకు మెజారిటీ ఉంది, పాస్ అవుతుంది, ఏమి మాట్లాడుకున్నా మాట్లాడుకోని అనే ధోరణి అవలంభిస్తున్నట్లు ఉంది. అది తప్పు.

శ్రీ పి. గంగారెడ్డి :—అయ్యో నాది ఒక్క మనవి. నలుగురు క్యాబినెట్ మంత్రులు ఇక్కడ కూర్చుంటే ఎవరూ లేరు అనేది—గట్టి అంటే ఏమిటి-ఫిజికల్‌గానా లేకపోతే—

శ్రీ గౌతు లచ్చన్న :—ఎవరూ లేరు అని కాదు, బడ్జెట్ చర్చకు సంబంధించి ఇక్కడ ఆర్థిక మంత్రిగారు లేరు, ముఖ్యమంత్రిగారు లేరు. ఎవరూ బాధ్యతగల మంత్రులు లేరు. అందరూ సీనియర్లు జూనియర్‌లు అంటున్నానని అనుకోకండి సీనియర్లు ఉన్నారు. కాని ఇది అవసవ్యమైన పరిస్థితి. ఇదివరకూ ఎప్పుడూ జరగలేదు. ఇది చాలా తప్పుడు సాంప్రదాయం, తప్పుడు పద్ధతి. ఇది జాగ్రత్తగా శ్రద్ధగా వినండి. మీరు సమాధానాలు ఎలాగూ చెప్పరు. చేతులు ఎత్తమంటే

రెండు చేతులు ఎత్తినవారు కూడా ఉండవచ్చు. అది వేరే సంగతి. కాని ఇది తప్పుడు సంప్రదాయం అని మాత్రం నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు :—పాయింటాఫ్ ఆర్డరు, రెండు చేతులు ఎత్తేవారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు కూర్చోండి. మంత్రిగారు జవాబు ఇస్తున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—పుచ్చకాయలు దొంగ అంటే బుజాలు తడుము కోవడం ఎందుకు ?

Sri P. Venkata Rao :—He has no right to say that the Legislators are raising their two hands.

Mr. Deputy speaker :—He is bringing it to the notice of the Government.

Sri P. Venkata Rao :—He cannot pass such remarks.

శ్రీ గౌతు లచ్చన్న :-చేతులు ఎత్తడం మీ డ్యూటీ అని నేను చెప్పినట్లుగా చేతులు ఎత్తేవారు ఉన్నారు అనడం—

శ్రీ పి. వెంకటరావు :—మంత్రులు ఉండగా అది అవసన్యం ఎట్లా— 10-20 a. m

శ్రీ గౌతు లచ్చన్న :—చాలా అవసవ్యం. మీకు తెలియని మాటలు ఎందుకండి మాట్లాడుతారు ? ఏదో సభామర్యాద తెలిసినట్లుగా మాట్లాడుతారు.

శ్రీ పి. వెంకటరావు :—మాకూ తెలుసు. We know as you know

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-ఆనరబుల్ మినిస్టరుగారు రిప్లయి ఇస్తున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. గంగారెడ్డి :—కాబినెట్‌కి జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంది. నలుగురు క్యాబినెట్ ర్యాంకు మినిస్టర్లు కూర్చొని నోట్సు తీసుకుంటూ ఉండగా వారు అట్లా అనడం అంత సబబుగా ఉండదు.

Mr. Deputy Speaker : —That is all right. Better the Finance Minister is present here అని వారి అభిప్రాయం. వారు కౌన్సిలుకు పోయారు కాబట్టి—

శ్రీ గౌతు లచ్చన్న :-క్యాబినెట్ మంత్రులు అన్నవారు ఉంటే సరిపోతుంది అనేది సరిఅయిన సాంప్రదాయం కాదనే నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అచ్చన్నగారు, మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. అది సరే. వారు రిప్రెజెంటు చేస్తారు.

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరు మాకు చెప్పి వెళ్ళారు. నోటు చేసుకోమని. ఆయన కౌన్సిల్‌లో ఆన్సరు చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నాకు తెలుసు. నాకు కూడా చెప్పారు.

శ్రీ పి. గంగారెడ్డి :—అధ్యక్షా, తమకు తెలిసి ఉండగా తమరు దీనిని ఎలా చేయడం when he had informed you Sir, it is not fair on the part of the Leader of the Opposition to pass..

శ్రీ గౌతు లచ్చన్న :—అసలు నా అబ్జక్షనే దానిమీద. బడ్జెట్ సమావేశము అవుతున్నప్పుడు వారి ప్రశ్న మరొక రోజుకి పెట్టుకోవాలి. ఆర్థికమంత్రి అయినా ఉండాలి. ముఖ్యమంత్రి అయినా ఉండాలి. బడ్జెటు చర్చలకు సాంప్రదాయం ఉన్నది.

శ్రీ పి. గంగారెడ్డి :—అయ్యా, కౌన్సిల్ మీటింగ్ పెట్టడం మా మంత్రి గారి పని కాదు. అది కౌన్సిలు చైర్మన్‌గారి పని. వారికి తెలియాలి.

శ్రీ గౌతు లచ్చన్న :- ముందుగా చెప్పకుంటే మార్చుకుంటారు. వారు అనేకము మార్పించుకొంటున్నారు. వారి ప్రశ్నలకు మరొకరిచే సమాధానాలు చెప్పించుకొంటున్న సంఘటనలు ఉన్నాయి. అది లేదని ఎందుకు అంటారు? దీనికి ఇంపార్టెన్సు ఇవ్వాలి అనేది గమనించండి అనేదే నామనవి.

శ్రీ పి. గంగారెడ్డి:— నాకు పార్లమెంటులో అనుభవం ఉంది. ఫైనాన్సు మినిష్టరుగారు లేకుండా ఎవరైనా ఇంకో మంత్రికూర్చొని నోట్సు తీసుకొని వారికి పాస్ ఆన్ చేస్తారు. దాంట్లో మునిగిపోయింది ఏమీ లేదు.

శ్రీ గౌతు లచ్చన్న:- మునిగిపోయే సంగతి ఏమీ లేదనే మీకు ధైర్యం. ఆధైర్యం ఉండే ఇట్లా చేస్తున్నారు అనే నేను మనవి చేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:- అధ్యక్షా, అపోజిషన్ లీడరుగారు ఇనిషియేటు చేశారు కాబట్టి ఈ హవుసు ఫీలింగుని చీఫ్ మినిష్టరుగారికి తెలియజేస్తే వారు కరెక్టు సెన్సులో అర్థము చేసుకుంటారు. ముందు ముందు ఎక్కువ సంఖ్యలో మంత్రులు ఉండే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

Mr. Deputy Speaker·— There is nothing wrong in it. Certainly. they will convey.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :— మూడు కోట్లపైబై అయిదు లక్షల రూపాయలు బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి ఇళ్ళ స్థలాల నిమిత్తం ఎలాట్ చేశాము అన్నారు. అంటే మనిషి ఒక్కంటికి రూపాయి పావలా ఉంటుందేమో ఈ బ్యాక్ వర్డు క్లాసెస్ లెక్కకి. అటువంటి ఎలాట్‌మెంటు చేసి వారిని ఉద్ధరిస్తున్నాము విప్లవం తీసుకువచ్చి పెట్టాము. సాంఘిక విప్లవం తెచ్చి పెట్టాము అనే చెప్పుకునే అర్హత కూడా లేదు అని మనవి చేస్తున్నాను. అంతే కాదండి. హవుసు సైట్స్ ఇవ్వడం ఈ పురాతన పద్ధతే ఇంకా ఉంది. 10 ఏళ్ళనుంచి హవుస్ సైట్స్ ఉన్నది. 15 ఏళ్ళ క్రిందట ఇచ్చిన హవుస్ సైట్స్ ఉన్నాయి. ఇన్ని ఉంటే వాళ్ళేమో ఇళ్ళు కట్టుకోగలిగారా? కట్టుకోలేరు. ఇల్లు కట్టుకోడానికి ఒక ప్రొవిజన్ ఏర్పాటు చేయాలి. ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్‌సెస్, బ్యాంకులు ఇవ్వాలి. వారు ఇవ్వరు. కాబట్టి హవుసు సైట్స్ ఇచ్చాము అంతే

వారికి మళ్లీ ఇళ్ళు కట్టుకోడానికి ఒక ప్రొవిజన్ కలుగచేసే మార్గాన్ని ఇవ్వడమనేది ఒక పద్ధతి అని మనవి చేస్తున్నాను. ఇది అడుక్కునేవారికి పారవేసే డబ్బులా ఉంది డబ్బు ఇంకా ఎక్కువ ఉండాలి. రెండవది సెగ్రిగేషనిస్టుస్ పోలసీ గవర్నమెంటువారు ఫాలో అవుతున్నారు. ఏనాడో విశ్వామిత్రుడు కాలంలో ఈ అన్‌టచ్‌బిలిటీ అనే ప్రాబ్లెమ్ ఉత్పన్నం జరిగిననాడు ఈ సెగ్రిగేషన్ ఆఫ్ ది హరిజన్స్ అన్నది వచ్చింది. ఇప్పుడు గవర్నమెంటువారు చేస్తున్నది ఏమిటి? ప్రత్యేకంగా హరిజనులకు అదిగో ఒక ఎకరా స్థలం, ఆ స్థలంలో మీరు హరిజనులు ఉండండి, ఊరవతలికి వెళ్లండి ఆ ఎకరా స్థలంలో మీరు హరిజనులు ఉండండి అంటే మరి ఇది ఏ రకమైన హరిజనోద్ధరణ? ఇంతకంటే హాస్యాస్పదమైనది లేదు. ఈ సెగ్రిగేషన్ అనే ఒక curse ఏనాడో విశ్వామిత్రుడు పరశురాముడు వారి యుద్ధాల కాలంలో వచ్చినది. అప్పటినుంచి ఇప్పటివరకు అదే పాలసీ కంటిన్యూ చేయడంలో దాని కంటే హాస్యాస్పదం మరొకటి లేదు. ఆ హౌస్ సైట్సు ఇచ్చేప్పుడు బ్యాక్‌వర్డు క్లాసెస్ పూర్ మెన్, హరిజన పూర్ మెన్ గిరిజన పూర్ మెన్ అని వీటిలో డిస్టింక్షన్ ఏమిటి? ఆర్థికంగానే దీనికి బేసిస్ తీసుకొని హరిజనులు గిరిజనుల వాళ్లు ఇంత సంఖ్య, వీళ్ళు ఇంత సంఖ్య అనే లెక్కలేకుండా అప్లయి చేసినటువంటి హరిజనుడు, బ్యాక్‌వర్డు క్లాస్ అందరికీ కూడా ఒకేచోట ఒకే లైనులో ఒక ఇల్లు హరిజనుడు ఉంటే, ఒక ఇల్లు గిరిజనుడు ఉంటే ఒక ఇల్లు బ్యాక్‌వర్డు క్లాసు ఆ విధంగా ఒక వరుసలో పెడితే ఇప్పటికైనా సోషల్ చేంజి రావడానికి అవకాశం ఉంటుంది. హరిజనులే కాక పూర్తిగా బ్యాక్‌వర్డు క్లాసు పూర్ మెన్ ఉన్నారు. వాళ్ళు కూడా జనరేషన్స్ నుంచి పూర్ మెన్‌గా ఉన్నారు. వారు ఎంత పేదవారో వీరూ అంతే పేదవారు. అందుచేత పావర్టీ క్రైటీరియాతో బ్యాక్‌వర్డు క్లాస్‌కి, హరిజనుడుకి, గిరిజనుడుకి దరఖాస్తులు పెట్టినవారికి ఎవరికైనా ఇవ్వడానికి వీలు ఉంది అంటే అది ఇచ్చి ఒక సెగ్రిగేషనిస్టుగా కాకుండా పూర్తిగా స్థలాలు అందులో ఊరిమధ్యలో లేకపోతే ఆ ఇచ్చినటువంటి కాలనీలో వీరందరు మిశ్రమం అయ్యేట్లుగా కావలసిన ఏర్పాట్లు చేస్తూ ఇవ్వవలసిందని నేను మనవిచేస్తున్నాను. మీరు అన్నిటికీ మొత్తంమీద 12 వందల చిల్లర, వందల కోట్ల రూపాయలు సంవత్సరం మీద ఖర్చు పెడుతున్నారు. ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు అయినా సరే ఎవరైనా గుండెమీద చేయివేసుకొని ఆలోచిస్తే వారికి సంతృప్తి కలిగిందని చెప్పగలిగే స్థితిలో లేరు. చెప్పడానికి ఆ మినిస్టరు గారికి కూడ ధైర్యము చాలదనే నేను మనవిచేస్తున్నాను. ఒకసారి మినిస్టర్లు కార్లు విడిచిపెట్టి కొంచెం బస్సులలో మినిస్టరు అని తెలియకుండా ప్రయాణం చేస్తే వీరిని గురించి, ప్రభుత్వాన్ని గురించి ఎంత విమర్శ ఉందో ఎటువంటి సంభాషణ జరుగుతుందో తెలుస్తుంది. పూర్వం రాజులు ఆ పని చేసేవారు. ఇప్పుడు మంత్రులు ఏమో కారులు దిగలేము అంటే చాల ప్రమాదకరమైన మాట. కాబట్టి అప్పుడప్పుడు కారు దిగి బస్సులోనో ట్రయినులోనో ప్రయాణం చేసి ప్రజల యొక్క భావము ఏమిటో తెలుసుకొని వ్యవహారం చేయమని మనవిచేస్తున్నాను ముఖ్యంగా మీరు ఇక్కడ ఏమి చెప్పండి ఏమి చేయండి మన ఉద్దేశం ఎలా ఉండనీయండి Administrative

machinery is a failure. Administrative machinery is acting like a thorough obstacle in the implementation of good policies of democracy. అయ్యేటప్పుడు ఏమి చెయ్యాలి ? ఇదిగో ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ చేస్తున్నాము అంటారు. 31 ఏళ్ళ కాలం నుంచి అంటూ ఉన్నాము. ఎన్ని మంత్రివర్గాలు వచ్చాయి. ఎంతరు చీఫ్ మినిస్టర్లు వచ్చారో. వచ్చినవారు గట్టి వారు అనుకుంటుంటే ఆ గట్టిలేదు. ఏమీ లేదు. మొత్తంమీద ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ అనేది ఏమీ తేలలేదు. వెంకటరావుగారి ప్రభుత్వ కాలంలో జరగ లేదు. కళా వెంకటరావు రివెన్యూ మినిష్టరు నేటివరకూ ఎవరూ చేయనిది నేను చేస్తున్నాను రివెన్యూ బోర్డును ఎబాలిష్ చేస్తున్నాను. అన్నారు. రివెన్యూ బోర్డు ఎబాలిష్ లేదు ఏమీ లేదు. మళ్లీ క్రొత్త సీసాలో పాత ద్రావకం పోసి అదే సెటప్ ఉంచారు. కాని అలాగు ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ లేనిది మీరు ఇంకా పరిపాలన అనేది సవ్యంగాను ప్రజా సౌకర్యంగాను చేయలేరు అని మనవి చేస్తున్నాను. ఆ బేసిక్ ప్రాబ్లెమ్స్‌ని మీరు రియలైజు చేయాలి. అది మీ చేతనౌనా కాదా ? ఈ ఉద్యోగస్థుల చేత పనిచేయించే విధంగా ఎడ్మినిస్టేటివ్ రిఫారమ్స్ తీసుకురాగలమా, లేకా దీనికి పునాది ప్రారంభం లోనే ఉన్నది. విలేజి ఎడ్మినిస్ట్రేషన్‌లోనే ఉన్నది. ఈ విలేజి ఎడ్మినిస్ట్రేషన్‌లో ఈ కరణం, మునసబు ఇన్స్టిట్యూషన్ ఫ్యూడల్

10-30 a. m. సోషన్స్‌తో ఉండేటటువంటిది. వారికి వంశపారంపర్యా హక్కులు పోయినా ఆ వంశపారంపర్యా మున్సబుగా ఉండే కుటుంబాలే అక్కడ ఉండబట్టి ఆ పరిపాలన ఫ్యూడల్ రీతిన ఆ గ్రామ మేనేజిమెంటు అనేది జరుగుతున్నది కాబట్టి ఈ ఆఫీసుల తాలూకు సిస్టిమును, ఈ ఎడ్మినిస్ట్రేషనను పూర్తిగా రద్దుచేసి పూర్తిగా పంచాయితీరాజ్‌ను పెట్టండి. ట్రస్టు ది పీపుల్. ఇక్కడ మీరు ఎలా ఆధిపత్యంలో ప్రజలచేత ఎన్నికయినటువంటి మనుషులు సుప్రీమ్ అథారిటీగా ఉన్నారో అలాగే గ్రామాలలో ఎన్నికయినటువంటి ఆ గ్రామ కమిటీ ఆ పంచాయితీరాజ్‌ను సుప్రీం అథారిటీగా రికగ్నయిజ్ చేసే పద్ధతి ఎందుకు లేదు ? తక్కిన ప్రభుత్వోద్యోగులు అందరూ కూడా వారికి సబార్డినేట్సుగా ఉండే పరిస్థితి జరగాలి. అలాగే సమితిలో కూడా. డీసెంట్రలైజేషన్, డెమోక్రటైజేషన్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ జరగందే ఏమీ లాభంలేదు. ఇప్పుడు ఒక సూపర్‌వైజర్ ట్రాన్స్‌ఫర్ ఇక్కడనుండి జరగాలి. ఇక్కడ ఉండే ఛీఫ్ ఇంజనీరు చేయాలి. ఒక అసిస్టెంటు ఇంజనీరు ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఇక్కడ ఉండే ఛీఫ్ ఇంజనీరో, సెక్రటరీనో జరపాలి. ఇలాగు ప్రతిదానికి ఈ హైదరాబాదు వచ్చే ఏర్పాట్లు పోవాలి. చిన్న స్కీము కావాలంటే ఇక్కడ కేంద్రీకరించబడి ఉన్నది. పంచాయితీరాజ్‌ను చంపారు, పంచాయితీరాజ్‌ను ఖూనీ చేశారు. పంచాయితీ రాజ్ బ్రతికిలేదు. అది శవాకారంగా ఉంది. ఆఫీసులకు పోతే కుళ్ళుకంపు కొడుతూ ఉన్నది. ఆఫీసర్లకు పనిలేదు. అక్కడ ఉండే సిబ్బందికి పనిలేదు. వాళ్ళకు జీతాలు ఇచ్చి కొన్ని సంవత్సరాలుగా వాళ్ళను అట్లాగే ఉంచుతున్నారు. మీకు నిజమైన ధైర్యసాహసాలు ఉంటే ఎడ్మినిస్ట్రేషన్ రిఫారమ్సు అనేది విత్ డీసెంట్రలైజేషన్ అండ్ డెమోక్రటైజేషన్ అనే రెండింటిని మిళితంచేసి త్వరితంగా

రివల్యూషనరీగా చేయమని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ బోర్డు ఆఫ్ రెవెన్యూను బూటకం ఎబాలిషన్ కాకుండా నిజమైన ఎబాలిషన్ చేయండి. అప్పుడు అనుకున్నారు ఈ కమీషనర్సును రీజియనలైజ్ చేసి రెండు జిల్లాలకు ఒకరిని వేస్తారని. మొత్తంమీద బూటకం మాట్లాడి, చేతకానితనం చూపించి నిస్సారమైన, మనస్సుతో ఆ విధంగా ఉద్యోగులకు మామూలు పరిస్థితే నడవ నిస్తున్నారు గాని ఏ విధమైన మార్పు తేలేదు. ఈ బడ్జెటు డెఫిషిట్ బడ్జెటు. ఇప్పుడే పన్నులు వేస్తామని చెప్పలేదు. ఏదో వసూళ్ళుచేసి చేస్తామంటున్నారు. కానీ నా అనుమానం ఏ స్టేజీలోనో ప్రజలమీద పన్నులువేసే పద్ధతి వస్తుంది. మీ మనసులో ఏమి ఉన్నదో మాకు తెలియదు. కానీ తప్పనిసరిగా ఈ ప్రమాదం ఉన్నది. ఇప్పటికే పన్నుల భారం విపరీతంగా ఉన్నది. ప్రజలు మోయలేనటు వంటి పన్నుల భారం ఉన్నది. కనుక మళ్ళీ పన్నులు వేసి ఈ డెఫిషిట్‌ను నింపు తాము అనేది ఏ పరిస్థితులలోను మీరు రానివ్వరనే హామీ కావాలి. పన్నులు కాకుండా ఖర్చులో ఎంతో దుబారా ఉన్నది. బంట్రోతులు అక్కరమాలి ఉన్నారు. ఆఫీసర్లు అక్కరమాలి ఉన్నారు. కనుక ఎకనమైజింగ్ కమిటీని వేసి ఖర్చులు తగ్గించి ఈ లోటును భర్తీచేయడాని ప్రయత్నించండిగానీ ఈ పన్నులు వేసే విధానంతో దీనిని భర్తీ చేయవద్దని మనవిచేస్తున్నాను.

ఏ మేజర్ ప్రాబ్లెమ్సును ఈ బడ్జెటు డీల్ చేసిందో తెలియదు. మాకు పూర్వం కమిట్‌మెంట్సు ఉన్నాయి వాటికి మేము ఏమీ చేయలేక పోయాము. We made a beginning in the re-organisation in the plan priorities. ఈ సోషల్ వెల్‌ఫేర్‌కు ఆదివరకు వున్నదానికంటె ఎక్కువ డబ్బు ఇచ్చాము. కాబట్టి, we made a beginning in the re-organisation in the plan priorities. అనే మాట వాడారు. అది కూడా నాకు చాలా సంతోషం. We made a beginning...అంటే ఓ, నా, మాల దగ్గర ఉన్నాము అని చెప్పి ప్రభుత్వంవారు నిష్కర్షగా, ఏ మాత్రం సంకోచం లేకుండా గొంగళి ఎక్కడ ఉందంటే వేసిన చోటనే ఉంవన్న విధంగా వప్పుకొన్నారు. అది చాలా సంతోషం. చేతకాకపోతే మాకు చేతకాలేదు అని చెప్పారు. చేతకాని వాళ్లు అట్లాగే కూర్చుంటే రాష్ట్రానికి ప్రమాదం ఉంది. మాకు చేతకాదని చెప్పి, మేము చేయలేము అని చెప్పి వప్పు కున్న మనుష్యులు ఆ విధంగా అధికారంలో కూర్చునివుండేకంటే కొంచెం త్వరగా దారితీస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఫ్యామిలీ ప్లానింగును విడిచి పెట్టే శారు. అనెంప్లాయిమెంటు, ఫ్యామిలీ ప్లానింగు ఇంటర్ లింక్‌డు. జనాభా పెరిగి పోతున్నది. ఈ కృషిలో ఎక్కడా ఏమీ లోటు లేదు. అనంతంగా తెంపు లేకుండా సంవత్సరానికి కోటిన్నర జనాభా పెరిగిపోతున్నది. అక్కడ దానిని స్టాపు చెయడం లేదు. అన్‌ఎంప్లాయిమెంట్‌కు రూరల్ ఇండస్ట్రీసు, విలేజి ఇండస్ట్రీసు, కాటేజి ఇండస్ట్రీసు ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ ఐడెంటిఫై చేయు డానికి ఏర్పాట్లు చేస్తున్నాము అనేది గాలిలో మాటలే. గాలిలో మాటలతో ప్రజలను ఎంత కాలం సంతృప్తి పరచగలరు? సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కు వెళ్ళిన వాడు ఒక పరిశ్రమ స్థాపించాడంటే వాడు కుండలు ఎత్తిపోక తప్పదు. ఎందుకంటే దానికి మార్కెటింగు ఫెసిలిటీ లేదు. మార్కెటింగు ఫెసిలిటీ లేకుండా వాడికి ప్రభుత్వం రు. 50 వేలు ఇచ్చి, వాడు రు. 10 వేలు పెడితే వాడు మొత్తం. ఈ

రు. 60 వేలకు కుందేళ్ళ అవుతున్నాడు. మొత్తం మీద పరిశ్రమ లేదు. ఈ ట్రయినింగు పెట్టాము అన్నదానికి చాలా తక్కువ డబ్బు పెట్టారు. దానికి తోడు మార్కెటింగు కూడా ఏర్పాటు చేసి ఈ ఫ్యామిలీ ప్లానింగు కంట్రోలు చేసి ప్రొడక్షను తీసుకువచ్చే సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్సు కావాలి. ప్రతి ఊరుకు బస్సులు వేస్తామన్నారు. ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటి ఉండదు. ఇటువంటి తప్పుడు మాటలు ఎందుకు చెబుతారు? ప్రచారం కొరకా? మా పార్వతీపురం తాలూకాలో ఏ ఊరికైనా కాలి నడకనైనా వెళ్ళలేము ఈ కాలంలో బురదలో దిగిపోతాం అటువంటి పరిస్థితిలో ఉన్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఆ పరిస్థితి తెలిసివుండి కూడా మంత్రిగారు 6 మాసాలలో బస్సులు ప్రతి గ్రామానికి తీసుకువెళుతాము అంటే అది సెల్ఫ్ డిసెప్షన్. అటువంటి మాటలు చెప్పవద్దని మనవిచేస్తున్నాను. చెప్పేదేదో ప్రజలు నమ్మేట్లుగా చెప్పండి. మీకు ముందు నమ్మకం ఉందా అనేది కొలబద్దగా పెట్టుకోండి. ఏమన్నా జరగా లంటే ఈ రూరల్ సెక్టారుకు కావలసినటువంటి ఎలాట్‌మెంట్ ఇచ్చి ఎక్కువగా రోడ్సు మీద కాన్‌సంట్రేట్ చేయండి. పట్టణాలలోని రోడ్లకు వెచ్చించడానికి ఎన్ని కోట్ల రూపాయలైనా ఉన్నది. పల్లెటూళ్ళకు అయ్యేప్పటికి కంట్రి బ్యూషన్ ఎంత, మేచింగు గ్రాంటు ఎంత, మీ ఊరునుంచి ఎంత సహాయం చేస్తారు అనే మాటలు వస్తున్నాయి. ఎంతకాలం పట్టణవాసులు దేశ ఆదాయం అంతా వారి ప్రయోజనాలకు వినియోగించుకొని, గ్రామస్తులను వెనకకు పెట్టి కాళ్ళ క్రింద పెట్టి నలిపి ఈ పరిపాలన చేస్తారు? ఇంక ఎంతో కాలం సహించరు. పల్లె, గ్రామస్తులు, వ్యవసాయదారులు యావన్మంది రాజకీయ చైతన్యం కలిగి వారికి జరుగుతున్న అన్యాయాల మీద తిరుగుబాటు చేస్తారు ఇక్కడ శాసన సభ్యులలో వ్యవసాయదారులు ఎందరో ఉన్నారు. వారు శాసనసభలోను, తమ పార్టీలలోనూ మాట్లాడి, వ్యవసాయ విప్లవం తీసుకువచ్చి, గ్రామాలకు నిండైన అధిపత్యం తెచ్చే పద్ధతి ఏమాత్రం కూడా జరగకుండా ఉన్నది. ప్రభుత్వం కూడా వ్యవసాయదారుల బిడ్డలే అయినప్పటికి కూడా ధైర్యసాహసాలు లేక ఈ విధంగా వ్యవసాయం రంగం చాలా క్షీణ దశలో ఉన్నదని మనవిచేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి):—అధ్యక్షా, నిన్న కొద్దిగా మాట్లాడిన
10-40. a.m. తరువాత మళ్ళీ టైమ్ యిచ్చినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఈ బడ్జెట్ గురించి నిన్న చెప్పినమాట పునరుద్ఘాటన చేస్తాను. మా ప్రభుత్వం వారు ప్రవేశ ఈ బడ్జెట్ మా ఎన్నికల ప్రణాళికకు చాల ప్రతిబింబంగా ఉన్నది. ఈ రకంగా ప్రవేశపెట్టినందుకు మా పార్టీ మంత్రివర్గాన్ని చాల ప్రోత్సహిస్తున్నాను. చాల ఉత్సాహపరుస్తున్నాను. కాని అభినందించలేకపోతున్నాను. దానికి కారణం ఈ బడ్జెట్‌లో వారు ప్రతిపాదించిన అన్ని విషయాలు కూడ తు. చ. తప్పకుండా ప్రజలకు అందించినప్పుడు మాత్రమే అభినందనకు అర్హులు అవుతారు అనే అభి ప్రాయంతో చెపుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వివిధ రాష్ట్రాలలో ఎన్నోరకాలైన బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏవి కూడ

పూర్తిగా అమలు జరగలేదనే రిపోర్ట్ దేశం మొత్తంమీద వచ్చిన సంగతి అందరికి తెలుసు. ఈ దేశంలో యిప్పుడున్నటువంటి ప్రజాస్వామిక పద్ధతులవల్ల ఎంత నిర్దిష్టంగా విశాలంగా, ఎంత సహృదయంతో పేదవారికి సహకారం చేయాలని బడ్జెట్ ప్రవేశపెట్టినా యంత్రాంగ లోపంవల్ల, పరిపాలనా పద్ధతుల లోపంవల్ల అది అమలు చేయడంలేదనే ప్రపంచ సత్యాన్ని భారతదేశ చరిత్రలో యివ్వాళ లిఖించబడి వున్నది. అందుచేత ఏ రాష్ట్రంలో ఏ పార్టీవారు ప్రభుత్వం నిర్వహించినా అక్కడున్నటువంటి ప్రతిపక్షాలయొక్క విమర్శకు గురి అవకాశం అక్కడున్నటువంటి ప్రభుత్వాలు పడిపోతూ ఉండడం మళ్ళీ లేస్తూ ఉండడం అనేది మనకు జ్ఞాపకం చేస్తుంది ప్రస్తుతం జరుగుతున్న చరిత్ర. అయితే ఈ చరిత్ర నుంచి క్రొత్త మలుపు క్రొత్త రూపం, మౌలికమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా ఇందిరాకాంగ్రెస్ ప్రభుత్వం వున్నది. అట్టడుగున ఉన్నటువంటి పేద ప్రజలు, దిక్కు మొక్కు లేక రోడ్డుమీద గుడిసెలలో, గుడ్డ లేక తిండి లేక పడిఉన్నటువంటి జనం,ఇందిరాగాంధి పిలుపువల్ల మాకు ఓట్లువేసి గెలిపించారు. ఆ విషయాన్ని విస్మరించకుండా మా ప్రభుత్వంవారు చక్కటి బడ్జెట్ తయారు చేశారు. ప్రతిపక్షం వారిని అవగాహన చేసుకోమంటున్నాను. అర్ధ సంవత్సరం బడ్జెట్ యిది. స్వరాజ్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఇంతతక్కువ టైములో యింతఎక్కువ పర్సెంటేజ్ పేదవారికి అట్టడుగున ఉన్న వారికి బడ్జెట్‌లో కేటాయించారా అనేది అవగాహన చేసుకొని తరువాత విమర్శించడం మంచిదేమోనని నా అభిప్రాయం. అటువంటిది భారతదేశ చరిత్రలోనే లేదు అని నేను అనుకుంటున్నాను. నా అభిప్రాయం రైట్ కావచ్చు, తప్పు కావచ్చు. ఇంత తక్కువ టైమ్‌లో యింత ఎక్కువ మొత్తాన్ని పేద ప్రజానీకానికి ఏ ప్రభుత్వం కూడ ఏర్పాటు చేయనందుకు మంత్రివర్గం వారిని యింకొకసారి ప్రోత్సహిస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—ఎక్కువమొత్తం కేటాయించినారు అన్నారు. దరిద్రం ఏ మేరకు తగ్గిందో చెప్పగలరా ?

శ్రీ జి. రామచంద్రరాజు :—నా అభిప్రాయం రైట్ కావచ్చు రాంగ్ కావచ్చు, మీరు అవగాహన చేసుకోండి. విశాలంగా నా విషయాలు రిసీవ్ చేసుకోవడం మంచిదని చెపుతున్నాను. అమలు జరగడంలో చాల లోపభూయిష్టంగా వున్నది. మంత్రివర్గంవారికి యిదివరకే చెప్పాను క్రింద నుంచి తాసిల్దారు లెవెల్‌వరకు ఉన్న యంత్రాంగాన్ని పూర్తిగా మార్చి వేయాలి, మార్చివేస్తున్నారు. గ్రామాలలో ప్రజలకు న్యాయాన్యాయాలు ఏమాత్రం జరగకపోబట్టే ఎన్ని కోట్లరూపాయలు వెచ్చించినా రాంగ్ ఛానెల్‌లో వెళ్ళిపోతున్నది. ఈ ఆర్థికం అంతా వెళ్ళిపోయి ఒకచోట చేరుతున్నది. అందుచేత దేశంలో తక్కువమంది భాగ్యవంతులు అయిపోయారు. ఎక్కువమంది పేదవారు అయిపోయారు. దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గంవారు తాము ప్రవేశం పెట్టిన బడ్జెట్‌ను ఖచ్చితంగా ఆ ప్రజలకు చెందేటట్లుగా, వారికి ఉపయోగపడేటట్లుగా పరిపాలనా పద్ధతులను మార్చి పరిపాలన చేయమని, దానికి అందరు

తోడ్పడతారని నేను మనవిచేస్తున్నాను. దానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నాను. రెండు కోట్ల రూపాయలు రోడ్ల కొరకు కేటాయించారు. పట్టణాలలో సిమెంట్ రోడ్స్, తారు రోడ్స్, ఎయిర్ క డిపన్డ్ రోడ్స్ తయారు అవుతున్నాయి. కుగ్రామాలలో జనానికి యిప్పటికీ తాలూకా హెడ్ క్వార్టర్ కు రావడానికి రోడ్డు లేనటువంటి దుస్థితి వున్నది. ఆ దుస్థితిని పోగొట్టాలని అట్టడుగున ఉన్న ప్రజల ఓట్లు వచ్చిన మా ప్రభుత్వం గుర్తించాలని హెచ్చరిస్తున్నాను. రెండు రకాల కూలీలు వచ్చారు. ఇండస్ట్రియల్ కూలీలకు ఎన్నోరకాలుగా ఉపకారాలు జరిగాయి. ఇవ్వాళ వ్యవసాయకూలీలయొక్క అగచాట్లు పరమ శత్రువులు కూడ దుఃఖించవలసిన హీనస్థితిలో వున్నాయి. వ్యవసాయ కూలీలు కూలికోసం తూర్పుగోదావరి జిల్లానుంచి పశ్చిమ గోదావరి జిల్లాకు వస్తారు. రెండు రోజులు పిల్లలతో గర్భిణిస్త్రీలు పడరాని పాట్లుపడి బస్సెక్కిన తరువాత బస్సువాడు దిగిపొమ్మంటాడు ఆ అగచాట్లనుంచి వారిని తప్పించాలి. బస్సులలో తట్ట పిడత కుండలు పైనవేసుకుంటే దానికికూడ డబ్బులు పుచ్చుకుంటున్నాడు. వీడు పొట్ట చేత్తోపుచ్చుకొని కూలికి పోతున్నాడు. వాడి దగ్గిర డబ్బు పుచ్చుకుంటున్నాడు. దానిని మార్పు చేయాలి. తన తట్టను తానే నెత్తిమీద పెట్టుకొని బస్ పైన వేసికొన్నప్పుడు వాడికి ఏ రకమైన డబ్బులు ఎవరూ పుచ్చుకోడానికి వీలు లేదు. వీలు వుండకూడదు. ఆ కూలి రోజులలో ఆ బస్సులలో వెళ్ళే కూలీలకు రాయితీ కలిగించాలి. వ్యవసాయ కూలీలు ఈ నాడు కుగ్రామాలలో, రోడ్ల మీద స్మశానాలలో, కాలవ గట్ల మీద కాపురం వుండే దుస్థితిలో ఉన్నారు. నేను పర్యటించి వచ్చి చెబుతున్నాను. వారందరికి పట్టాలు యివ్వాలి. వారందరికి తగిన సౌకర్యాలు చేయాలి. డెల్టా ఏరియాలలో పల్లం భూములు యిస్తున్నారు. అవి పూడ్చుకోడానికి మట్టిలేదు. ఆ స్థలాలు అలాగే వున్నాయి పూడ్చి మట్టితో సహా గవర్నమెంటు ఏర్పాటు చేయాలి. (ఇంటరప్షన్స్) మీ స్నేహితులు, మా స్నేహితులు. అందుకనే మీ పిల్లలు మా పిల్లలు, మన పిల్లలు అన్నాను. ఆయన కూడ కొన్నాళ్ళు ప్రభుత్వంలో ఉన్నారు. జనతాపార్టీలో ఉన్న వారు ప్రభుత్వం చేశారు. మా కంటె ఎక్కువ అనుభవించారు. వరకు రామనాయుడుగారు నాకు పాత స్నేహితులు. నేనా పరిపాలన చేసినది ? మీ పిల్లలు మా పిల్లలు కలిసి మన పిల్లల మీద దెబ్బ గొడుతున్నట్లు మాట్లాడుతారు ఏమిటి మీ జనతాపార్టీలో ఎంతమంది ఉన్నారు. ఎంతమంది మంత్రివర్గములో వున్నారు. ఎంతమంది కార్లు అనుభవించారో, ఎంతమంది తప్పులు చేశారో నాకు ఛాన్స్ యిస్తే ఋజువుచేస్తాను. నేను యివ్వాళ వాడినికాదు. ఇవ్వాళ వచ్చాను అనుకుంటున్నారేమో వారు. వారందరు పుట్టకముందు రాజ్యంలో ఉన్నాను. డెల్టా ఏరియాలలో ప్రత్యేకంగా చూసుకోమన్నాను. మా మంత్రివర్గం వారికి నిర్భయంగా నిర్దిష్టంగా సూచనలు చేస్తున్నాను. మీరు చేయకపోతే అప్పుడు మీరు మేము కలిసి ఆలోచిద్దాము. మీరు వారిలో కలిసిపోతే మేము చేయగలిగేది లేదు. మీ వాళ్ళువచ్చి యిందులో కలిసిపోయి పాడుచేయవచ్చు. మీవాళ్ళు వస్తున్నారు పాడుచేస్తున్నారనికూడ చెప్పాను. నిన్న వినలేదేమో నా ఉపన్యాసం. పల్లపుస్థలాలు పూడ్చేయమంటున్నారు. ధాన్యం ధర నిర్ణయించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి వున్నది. పోయినదాళవాలో కేంద్రప్రభుత్వం వారు సరైనధర యివ్వక కష్టపడిన

రైతుధాన్యం బస్తా 20 రూపాయలకు అమ్ముకొన్నారు. ఇవ్వాళధర 80 రూపాయలు వున్నది. అందుచేత ప్రభుత్వం ముందుగానే కేంద్రప్రభుత్వంతో సంప్రదించి రైతు యొక్క ధాన్యం మార్కెట్‌కు వచ్చే రోజుకే నిర్దిష్టంగా మార్కెట్ రేట్ ఏర్పాటు చేసి తీరాలి. చిన్న రైతులు సర్వనాశనం అయిపోయారు. ఇంకా ఉన్నది కూడ సర్వనాశనం కాబోతున్నారు ధాన్యం ధర విషయంలో కేంద్రప్రభుత్వంతో వెంటనే సంప్రదించి నిర్ణయం చేయమని నేను సూచన చేస్తున్నాను. రైతులు పండించేటటువంటిది కొంత ఇవ్వాళ ముంపులో మునిగి పోతున్నది మురుగు కాలవల బాగునేతకు మరికొంత హెచ్చించాలి. అవసరం అయితే ఊడ్పులు అయిపోయిన వెంటనే చెత్త తీయించే ఏర్పాటు చేయాలి. లేక పోయినట్లయితే రైతుకు యిటువంటి దుస్థితే ఏర్పడుతూ ఉంటుంది. 5 ఎకరాలు రెండున్నర ఎకరాల లోపు వారు దుక్కి దున్నుకొనే స్థితిలో లేరు. వారు ట్రాక్టరు కొనలేరు. అందుచేత అక్కడక్కడ కేంద్రాలు పెట్టి ట్రాక్టర్స్ పెట్టి తక్కువ ధరకు చిన్న రైతుకు ట్రాక్టర్ ద్వారా దున్నించే ఏర్పాటు చేసి కష్టపడే రైతులకు, కూలీలకు సరైన పరిస్థితులు గ్రామాలలో కల్పించకపోతే ఈ దేశంలో అరాచకం తప్పితే మరొకటి రాదని చెపుతున్నాను. ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోమని మంత్రులను ప్రోత్సహిస్తున్నాను.

నిరుద్యోగ సమస్య. ఈ దేశంలో నిరుద్యోగ సమస్య నేనో ఎవరో తీసుకు వచ్చినది కాదు 30 సంవత్సరాలుగా స్వరాజ్యం వచ్చినప్పటినుంచి దేశంలో అభివృద్ధి నిరోధకులు ఈ ప్రభుత్వాన్ని పట్టుకొని సర్వనాశనం చేశారు ఈ దేశాన్ని అని నేను ఘంటాపధంగా చెబుతున్నాను. ఋజువు చేస్తాను. అందుచేత యివ్వాళ పారిశ్రామిక విప్లవం రావాలి. క్రింద నుంచి విప్లవం రావాలి. మార్పులు రావాలి. ఈ మార్పులో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు నిర్దుష్టమైన ఏర్పాట్లు చేయాలి. మంత్రివర్గం యివ్వాళ నిరుద్యోగులకు బ్రహ్మాండమైన స్కీములు ఏర్పాటు చేశారు. అయితే అమలు జరగడం ఏ మాత్రం ఫెయిల్ కాకుండా, మాకు వ్యతిరేకంగా పోటీ చేసినవారు మాలోకి వచ్చి కలిసి చెడగొట్టకుండా ప్రిమత్తతగా ఉండమని హెచ్చరిస్తున్నాను. అప్పుడే నేను మా మంత్రులను అభినందిస్తాను. ఇప్పుడు బ్రహ్మాండమైన బడ్జెట్ భారత దేశంలోనే అదర్శంగా అగ్రగామిగా తీసుకువచ్చినందుకు అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి) :—అధ్యక్షా, ఈ బడ్జెట్ వాగ్దానాలకు ప్రతీకగా ఉండకపోగా వాగ్దానాలను కుదించి ఈ బడ్జెట్ ఎట్లా వచ్చినదో అట్లాగే దీనిమీద చర్చకూడ చాల కుదించి వేస్తున్నారు. 10 నిముషాలలో ముగించమంటే మీరు చెప్పేది ఏమి లేదు, అది పాస్ అయిపోతుంది అని చెప్పడం తప్ప మరొకటి కాదు. దీనిని అర్థం చేసుకోలేకపోతున్నాము. ఈ బడ్జెట్ సరిగా లేదని మా అభిప్రాయాలను యిక్కడనే చెప్పి మంత్రులను మార్పు చేయగల మేమో మా బాధ్యతలలో ఉండి ప్రయత్నం చేయవలసి వున్నది. ఇది చేయలేక పోతే యిక్కడనుంచి మాట్లాడకుండా మీరు మమ్మల్ని పంపిస్తే ప్రజలలోనే చేస్తాము. ప్రతిపక్షానికి టైమ్ యిచ్చి దీనిలో మంచి చెడ్డలను విచారించడానికి మంత్రివర్గం, పాలకవర్గం పూనుకుంటే బాగా ఉండేది. ఇక్కడ మెజారిటీ

వున్నది కనుక మేము పెట్టేశాము అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారు. ఇది బాగా లేదు. ఇందాక పరశురామనాయుడుగారు చెప్పినట్లు మంత్రిగారుకూడ యిక్కడ లేరు. మా అభిప్రాయం ఎవరు తీసుకుంటారో అర్థం కాకుండా వున్నది. అయినా మా విధి కాబట్టి మీరు యిచ్చిన టైమ్‌లో చెప్పేందుకు పూనుకుంటున్నాను ఈ మంత్రివర్గం వచ్చి ఆరు నెలలు అయినట్లు వున్నది. ఏ ఒక్క విషయం వదలిపెట్టకుండా చాల పెద్ద వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలు విని మేము ఆశ్చర్యంలో పడ్డాము. ఎందుకు ఆశ్చర్యంలో పడ్డాము అంటే — యివి యిలా జరగాలని కోరిక లేకకాదు. చేయగలరా అనేది ఆశ్చర్యం. కాని అటువంటివి ఏమి ఆలోచించకుండా చేశారు. వాళ్ళకు ఆశలు ఆకాశం ఎత్తు కల్పించారు. ఈ బడ్జెట్ ద్వారా ఈ నాడు నేలమీదకు వచ్చి కూర్చున్నారు. ఆ నేల కూడ పాత నేలమీద కూర్చున్నారు ఎవరైతే విప్లవం, విప్లవకర మార్పులు అని మాట్లాడుతున్నారో ఆ పెద్దలకు ఒక్కటి మాత్రం చెప్పదలచుకొన్నాను. ఈ దేశంలో విప్లవం. విప్లవకరమైన మార్పులు తీసుకురావడానికి అర్హులైన వాళ్ళం ఎవరము యిక్కడ లేము. 30 ఏళ్ళ మీ ప్రభుత్వం చేయలేదు. ఇక చేయలేదు. చేయబోదు. ఇది మరచిపోయి మీరు ఊరికే విప్లవం అని నోటితో మాట్లాడినంతమాత్రాన విప్లవాలు వస్తాయి అనుకుంటే పొరపాటు. విప్లవం తీసుకురావడమే ఉద్దేశ్యం అయితే ఒక పని చేయండి. చట్టాలను కొంచెం సవరించండి. అంతేకాదు. ప్రజలకు చొరవ యిచ్చి ఈ చట్టాలను ప్రజలనే అమలు చేసుకోమని నియంతృత్వ యంత్రాంగాన్ని నిరోధించండి, లంచగొండి విధానాన్ని నిరోధించండి. పట్టుకొని శిక్షించండి అని చెప్పాల్సి వస్తుంది. ఆ మాట చెప్పగలరా ? మీరు చెప్పలేరు.

ఈనాడు వచ్చిన ప్రభుత్వం ఏ వాగ్దానాలుచేసినప్పటికి ఏ బడ్జెట్ తీసుకువచ్చినప్పటికి దానిని తీసుకువెళ్లి నియంతృతమైన యంత్రాంగం, లంచగొండి విధానంతో కూడుకొన్న యంత్రాంగం చేతిలో పెట్టి మంత్రులు చేతులు ఎత్తుతారు. నోటి మాటలు ఖాళీ చేతులు, తప్ప మీ దగ్గర ఏమి లేవని నేను అనుకొంటున్నాను. అందువల్ల ఈ బడ్జెట్ అసమర్థవంతమైనదని, మీరు ఏమి చేయలేని స్థితి క్రమక్రమంగా తీసుకువచ్చి పెట్టినదని అభిప్రాయ పడుతున్నాను.

పంచపాండవులు అంటే మంచంకోళ్లలాగా ముగ్గురు అని చెప్పినట్లు ప్రభుత్వం చెప్పిన వాగ్దానానికి ఈ బడ్జెట్‌కు పోలిక లేదు ఊరూరా బస్సులు అన్నారు. ఒక్క రోడ్డులేదు మేము ఆశ్చర్యపోయినది అందుకే. తాలూకాలో రెండు రోడ్లు ఉన్నాయి. బస్సులు నడవడానికి వీలు లేనటువంటి గతుకులతో కూడిన రోడ్స్ ఉన్నాయి. ఏ గోతిలో ఎప్పుడు పడిపోతుందో ఆ డ్రైవరుకు ఆ మరణ సమస్య అది. అందులో కూర్చున్న ప్రయాణీకులకు కూడ జీవన్మరణ సమస్య అది. ఆటువంటిచోట నడుపుతాము అని అన్నాము కనుక బస్‌ను పంపిస్తే వారంరోజులలో క్రొత్త బస్సులు, పాతబస్సులు అయిపోయి దానిలో ఉన్న పార్ట్ అన్ని విరిగిపోయి అవి అక్కడ కూర్చుని ఈ రోడ్‌న యిక బస్ రాదు అని చెప్పి ఎత్తేస్తున్నారు. ఇప్పటికి 5 రూట్స్‌కు బస్సులు పంపించారు 5 రూట్లలో కూడా బస్సులు ఎత్తేసుకొని కూర్చున్నారు. ఆఖరికి మీరు పంపిన బస్సులు ఏక్కడికి పోయినాయి అంటే ఉన్నా జనాగాం రోడ్ మీదనే గిరగిర తిరిగేకాడికి

వచ్చినాయి. క్రొత్త రూట్స్‌ను ఏమి ప్రారంభించలేదు. అటు వంటి స్థితిలో రోడ్స్‌కోసం యింత డబ్బు యిచ్చాము అన్నారు. ఇంతంతా మీ అధికార యంత్రాంగము చేతిలో తినడానికి ఏ రోడ్స్ కాంట్రాక్టర్స్ మిగుల్చుకోవడానికి తప్ప దీని వల్ల కంప్లీట్ చేసే స్థితి లేదు. ఆర్థిక సరుకు ఎంత ఉన్నచో ఆ సరుకును బట్టి ఈ నాడు ఈ బడ్జెట్ పెట్టబడింది. ఇది మీ చేతులో ఎంత మాత్రము లేదని ఈ నాడు స్పష్టం అయింది. మీ వాగ్దానాలు సంగతి ఏమిటి? పూర్తి చేసుకోగలుగుతారా? చేసుకోలేరు. మీరు ఏమిచేయ లేక పోతే మీకు ఆర్థికం సరుగ లేకపోతే ప్రజలు చేసుకొనేటటు వంటిది కోకొల్లలు పనులు ఉన్నాయి. అవి చేయించండి. ప్రజలను చేసుకోమనండి. చేసుకుంటారు. ఇవ్వాళ భూస్వాములు ఊళ్ల ప్రక్కన ఈనాటికి మెట్ట ప్రాంతాలు తీసుకోడానికి అనువుగా ఉన్నాయి. యిళ్ల స్థలాలుగా మిగిలి ఉన్నాయి. ఆ స్థలాలను ఆక్రమించమని చెప్పగలరా ప్రజలతో? డబ్బు ముట్టాలి. భూసామ్వికి ఆ తరువాత ఆక్రమించాలి. అక్కడ ఉన్న అధికారులు. తాసిల్దారు, బి. డి. ఓ. లేకపోతే యింకెవరైనా సరే సర్టిఫికెట్స్ యిచ్చిన తరువాత మూడేళ్ల తరువాత కూడ ఖబ్జా యివ్వలేక పోయారు. మా తాలూకాలో బండరామారం అనే ఊరిలో మూడు ఎకరాల భూమి ఒక భూస్వామిని ఆయన అప్లికేషన్ పెట్టి యిళ్ల స్థలాలకు తీసుకోండి అని యిచ్చారు. ఇచ్చిన తరువాత డబ్బు ముట్టినదాకా దాని మీదకు పోనివ్వ లేదు డబ్బు ముట్టినది. తరువాత పాడి మామిడి చెట్లు కూలి పోయి ఉన్నవి ఎప్పటివో తాతల నాటి. వాటికోసం 75 వేల రూపాయలు ఎస్టిమేషన్ వెయించుకొని తీసుకొనే దాకా వాటిలోనికి రానివ్వనని యిప్పటికే జనాన్ని పోనివ్వడం లేదు. ప్రతిపక్షంలో ఉన్న వాళ్లం డబ్బు ముట్టేది 25 వేల రూపాయలు, యింక ముట్టడానికి వీలు లేని హరిజనుల చేత ఆక్రమింప చేస్తే తెల్లారి పోలీసు ప్రత్యక్షమై వారిని తీసుకువచ్చి స్టేషన్‌లో పెడుతున్నారు. పోలీసులు ఈ కారణంచేతనో మరో కారణం చేతనో కేసులు పెడుతున్నారు. ఇటువంటి స్థితిలో మీరు దీని అమలు చేయగలుగుతారని నమ్మమంటున్నారు. చేయగలుగుతారని నమ్మించడాని ప్రయత్నం చేస్తున్నారు ఇది అసాధ్యం. అందుకని చాల మూల విషయాలలోకి వెళ్లాలని ఈ పాలక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను అమలు చేసే చట్టంలో ఉన్న విధానాన్ని మార్చాలి. 10 లక్షలు, 5 లక్షల రూపాయల సమస్య కాదు. ఇంతంత డబ్బు ఎక్కడ నుంచి తేగలరు? కుండలో ఉన్న అన్నం కుండలో ఉండాలి. బిడ్డలు దుడ్డుల్లాగా ఉండాలని చెపుతున్నారు. ఇది ఎలా సాధ్యం? కుండలో అన్నం తక్కువ పెడితేనే సాధ్యం. భూస్వాములు వీరందరు ఎప్పటిలాగా ఉండాలి. పేదలారా, మీరందరు ఉద్ధరించబడాలి అని ఉపన్యాసం యిస్తే అయ్యేదేనా! సీలింగ్ పెట్టారు. అనగా భూసంస్కరణలు తీసుకు వచ్చి పెట్టారు అమలు చేయగలిగారా, అవన్నీ చెల్లాచెదరై పోయినాయి. ఉన్న భూములు ఉన్న తీరుగానే ఉన్నాయి ఎవరి చేతులలో ఉన్నాయో వారి చేతులలోనే ఉన్నాయి తప్ప అందులో ఒక ఎకరా రాలేదు ఇంకా కోర్టు లో ఉన్నాయని చెప్పుకొన్నారు. ఆ కోర్టుల నుంచి ఊడదీయలేరు. జనానికి యివ్వలేరు. జనం ఆక్రమించుకొన్న నాడే యిది సాధ్యం అవుతుంది తప్ప యింకొకటి కాదు. ఇది ఎప్పుడో తేలి పోయింది. ఎప్పటి కప్పుడు ఆశలను క్రొత్తవి చేస్తున్నారు తప్ప ఆచరణ మాత్రం క్రొత్తది చేయడం లేదు. ఆశలను క్రొత్తవి చేయడం గొప్ప కాదు. చాల మంది విప్లవం వస్తున్నట్లు నమ్ముతున్నారు మనం దగా పడుతున్నాము. ఆత్మ

వంచన పడుతున్నాము. ఇది విప్లవం అనే మాట చెప్పడానికి వీలు లేదు. ఆ రకంగా మీరు మూలమైన మార్పులు తీసుకు రావడం లేదు భూస్వామ్య విధానాన్ని రద్దు చేయడం లేదు. పెట్టుబడిదారీ విధానాన్ని రద్దు చేయడం లేదు ఫాక్టరీలలో కూలీల కూలి పెంచడం లేదు. వారు సమ్మె చేస్తే వారి హక్కులు మీరు ఒప్పుకోవడం లేదు. ఉద్యోగులు సమ్మె చేస్తే ఒప్పుకోవడం లేదు. టీచర్స్ సమ్మె చేస్తే, ధర్నా చేస్తే నెలలకు నెలలు సాగించే ఈ ప్రభుత్వం ఎవరి హక్కులను రక్షిస్తుంది. ఎవరి కోర్కెలను రక్షిస్తుందని నమ్ము మంటున్నారు. కనుక మీరు మూలంలోకి వెళ్లి పరిశీలించుకోండి. ఈ బడ్జెట్ ను తిరిగి పెట్టండి. ప్రతి పథకాలను కూడ గట్టండి. ఏమి చేయాలని అని ఆలోచించండి లంచగొండి విధానాన్ని అరికట్టాలి. మామూలుగా ఎన్ని

11 00 a.m. మిషన్లు వేసినా సాధ్యం అయ్యే పని కాదు. మించమని చెప్పగలరా? మిమ్మల్ని మించి వున్నారువారు. మంత్రివర్గాన్ని మించి లచగొండితనం పరిపాలిస్తున్నది యీనాడు. దానిని కనుక మీరు ముట్టుకుంటే, తీగ గుంజితే డొంకంతా కదులుతుంది. చివరికి మంత్రివర్గం కూడా వుంటుందో వుండదో ఒక చిన్న వుదాహరణ చెబుతాను. పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో దానిని బట్టి తెలుస్తుంది. ఒక వూళ్లో కుంటను తెంపారు అక్కడ వుండే భూస్వాములు. దానిక్రింద హరిజనులకు 80 ఎకరాల భూమి వుంది. రెండేళ్లు కాలం కాలేదు. కాలం అయిన సంవత్సరం వెళ్లి అందులో నీళ్ళునిండితే దాని లోపల వున్నా భూస్వాముల భూమి మునిగిపోతుందని దాన్ని తెంపేశారు. మేము తహసిల్దారు వద్దకు వెళ్లి కుయ్యోమొర్రో యని మొత్తున్నాం. దీన్ని తెంపేశారు, ఏమైనా ఉపాయం చెప్పండి అని అడిగితే, ఎందుకుతెంపేస్తారు, విల్లేగు, యిది నక్షాలో వుంది, కనుక మీరు వెళ్లి పోసుకోండి లేకపోతే నేను పోలీసులను సపోర్టు పంపుతాను అన్నాడు. ఇదేదో నిజంగానే విప్లవం వచ్చినట్లుంది అనుకున్నాను నేను ఎందుకంటె ప్రజలకు సపోర్టుగా పోలీసులను పంపించడం చాలా కష్టంకదా. సరే మేము వెళ్ళాం. దానినుంచి పోయ్యడం ప్రారంభించాం, పోలీసులు వచ్చారు, ఇక్కడనుంచి రాలేదు. అక్కడ నుంచి వచ్చారు. పోలీసుల్ని భూస్వాములు తీసుకొచ్చారు. హరిజనులను అరెస్టుచేసి స్టేషనకు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. నేను తహసిల్దారుకు ఫోన్ చేశాను. ఏమయ్యా, నువ్వొకటి చెప్పావు, ఇక్కడొకటి జరుగుతున్నది. ఏమిటి సంగతి? అని అడిగితే అయన ఏమన్నాడంటే మీరు వెళ్లిపోశారు, ప్రభుత్వ నుంచిపోయించేదాకా మీరుఆగలేదు. కనుక వాళ్ళు మిమ్మల్ని అరెస్టు చేశారు అందువల్ల ఈకేసులో నాకేమి సంబంధం లేదు. నేను మాత్రం కలెక్టరుకు వ్రాసిపోయొచ్చునా, లేదా అనేది కనుక్కుంటాను అన్నారు. ఈ లోపల వాళ్ళు కుంటకు గండిపెట్టడం, నీళ్ళు పోవడం అంత జరిగి పోయింది. కలెక్టరు వద్దకువెళ్ళాం, అక్కడ ఉన్న వారు అబ్జెక్షన్ చెబుతున్నారు. ఆ లోపల వున్నా భూస్వాములు కోర్టుకువెళ్ళారు. స్టే తెచ్చారు. కాబట్టియిక్కడ మేము ఏమి యివ్వడానికి వీలేదు అని కలెక్టరు చేతులెత్తాడు. ఇటువంటి స్థితిలో ఏ హరిజనులను, ఏ పేదలను మీరు ఉద్ధరిస్తారు? ఇక్కడ సూర్యాపేట ఎం.ఎల్.ఎ. గారుకూడా వున్నారు. అయిన కాంగ్రెస్(ఐ) అయినప్పటికి నాతోబాటు వచ్చి సపోర్టు చేశాడు. హరిజనుల భూమి క్రిందవున్నది కాబట్టి కుంట కూడ బొయ్యాలి అన్నాడు.

ఒయినా ఆయన ఏమీ చెయ్యలేకపోయాడు, ప్రతిపక్షంలో వున్న నేనుకూడా ఏమీ చెయ్యలేకపోయాను. ఇది పరిస్థితి. కాబట్టి, ఏ బడ్జెటు ప్రవేశ పెట్టినప్పటికీ, మీరూ ఏమీ చెయ్యలేరు క్రొత్త బడ్జెటు తీసుకొచ్చాము, చిత్తశుద్ధితో అమలు జరుపుతామని చెప్పినా క్రిందకు వెళ్ళి మీరు దీనిని అమలు చేయలేరు. ఎవరూ ఏమీ చేయలేరు ద్వంద్వ పరిపాలన యీనాడు నడుస్తున్నది. ప్రజా ప్రతినిధులము అనుకున్న వారే అక్కడ ఏమీ చెయ్యలేని స్థితిలో వున్నారు. మీరు ఇక్కడ శాసనాలు చేసి భజన చేసుకుంటూ కూర్చుంటే అక్కడమాత్రం భూస్వాముల భజన, పెట్టుబడిదారుల భజన యంత్రాంగం చేయడానికి సిద్ధంగా వున్నది. కాబట్టి యీ ద్వంద్వ పరిపాలనలో, ఎన్ని లక్షలు కేటాయించినా, ఎన్ని కోట్లు కేటాయించినా లాభం లేదు. వెనుకటి రోజుల్లో రాజులు ప్రజలు ఏవిధంగా వున్నారో తెలుసుకోవడానికి మారు వేషాలు వేసుకుని వెళ్ళి చూస్తూవుండేవారట. ఇప్పుడు మారు వేషాలు వెయ్యనక్కరలేదు. ఆ యంత్రాంగాన్ని ఎట్లా కప్పిపుచ్చుకోవాలో తెలుసుకోవడం కొరకు మారువేషం వేస్తున్నారు మారుమాటలు మాట్లాడుతున్నారు మీకందరికి తెలుసు యీనాడు లంచగొండితనం ఎంత తీవ్రస్థాయిలో వున్నదో, ప్రతిదానికి మీ వద్దకు పరుగెత్తుకు రావలసివస్తున్నది. ఒక చిన్న పని కావాలంటే మీ దగ్గరకు పరుగెత్తుకు వస్తున్నాం. తీరా మీ వద్దకు వస్తే చేస్తాం అంటున్నారు. కాని మీరు ఆర్డరు చేసినా, క్రిందకు వచ్చేప్పటికి, ఖాళీ కాగితమే చేతికి వస్తుంది. ఏమిటి మీపరకూ వచ్చినలాభం? ఈ మంత్రి ఏమీ చేయలేనివాడని నిరాశ చెంది మామూలు జనం వూరుకుంటున్నారు. మీరుకూడా మారువేషాలు వేసుకొని వెళ్ళి చూడండి. లేకపోతే, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడినవారి చేతిలో ఏమైనా అధికారాలు పెట్టండి. ఎందుకంటే—అసలు యీ ఎం.ఎల్.ఎ. కావడం ఎందుకో అర్థం కావడం లేదు. ఎం.ఎల్.ఎ. ప్రజలకొరకు ఏమి చేయగలడు? మా మినిస్టర్ యీ వాగ్దానం చేశాడు అని చెప్పుకోడానికా? ప్రచారం చేయడానికా? ప్రచారకులమా మనం? ఈ బడ్జెటు తీసికెళ్ళి చాలా ఉత్తమోత్తమమైనది, ప్రగతిశీలమైనది అని ప్రచారం చేయడానికి వున్నామా? లేక దీనిని అమలు జరపడానికి మన చేతుల్లో ఏమైనా అధికారం ఉందా? నేను నాలుగు నెలలుగా ఆఫీసుల చుట్టూ, పోలీసు స్టేషన్ల చుట్టూ పిల్లికూనలా తిరుగుతున్నాను అన్యాయం జరుగుతున్నది, వాళ్ళను అరెస్టు చేయకండి డి.వై.ఎస్.పి. గారూ అని అడిగితే లాభం లేదు, హోం మినిస్టరు వద్దకుకూడా వచ్చాను. అన్యాయంగా పట్టుకుంటున్నారు, అరెస్టు చేస్తున్నారు, గోడ కూలిపోయిందని ఉత్తినే అరెస్టు చేసి కేసు పెట్టారు అని చెప్పుకున్నా లాభం లేకుండా పోయింది నేనేమి చెయ్యగలను, కోర్టులో చార్జిషీటు దాఖలయింది, ఇప్పుడు నేనేమి చేయగలను. అని హోం మినిస్టర్ గారు, అక్కడ నుంచి తహసిల్దారు వద్దకు వెళ్ళి—ఏమండీ ఇళ్ళ స్థలాలు మంజూరు అయినవి, కాని లోపలకు పోనివ్వడం లేదు అని అడిగితే—అది నా చేతిలో లేదు, బి.డి.ఒ అని ఆయన. అక్కడ నుంచి బి డి ఒ వద్దకు పోయి, ఏమండి? అని అడిగితే — భూస్వాములు కంప్లెయింట్ పెట్టారు కోర్టులో, నేనేమి చేయగలను అని ఆయన. ఇంక, ఎం.ఎల్.ఎ. ఏమి చెయ్యడానికి వున్నది? కావాలంటే సంతకాలు పెట్టి, చిత్తాలు ఎత్తుకుని, మీ బడ్జెట్ కు మేము ఆమోదం తెలపడానికే పనికివస్తే; అందుకొరకే

మేమిక్కడ వున్నామంటె మాత్ర ఇదంతా వృధా ప్రజలకు ఎన్నెన్నో ఆశలు పెట్టి, డబ్బు ఖర్చుపెటి, శ్రమపెట్టి యిక్కడకు రావడం వల్ల ప్రయోగం జరుగుతుందని మాత్రం నేను అనుకోవడం లేదు. కాబట్టి, యీ విషయం చాలా తీవ్రంగా ఆలోచించాలి. ఈనాడు వున్న పరిపాలనా యంత్రాంగాన్ని, పద్ధతులను బాగు చేయడానికి పూనుకుంటారా, లేదా? దీనిని తీవ్రంగా ఆలోచించాలి. ఈ బడ్జెట్ చాలా అధ్వాన్నంగా వుంది. ఇది మీరు చేసే వాగ్దానాలకు అనుగుణంగా లేదు.

ఇంకొక విషయం చెప్పి ముగిస్తాను ఎందుకంటే - నాకూ యింటరెస్టు లేదు మొత్తం బడ్జెట్ అస్సు వున్నప్పుడు, అక్కడ పరిపాలా యంత్రాంగం ఆ విధంగా వున్నప్పుడు యింక ఏమి చెప్పి ఏమి లాభం. అయినా ఒక్క విషయం చివరిగా చెప్పి ముగిస్తాను అదే స్త్రీల విషయం. యువజనులని, క్రీడలని, మహిళా శిశు సంరక్షణ అని మూడు సబ్జెక్ట్సు కలిపి పెట్టారు. బహుశా వీరి గురించి కూడా కలిపోతే సాంప్రదాయం పూర్తి కాదనో, లేక వోట్లు గుర్తుకు వచ్చో పెట్టివుంటారు ఎంటిక సగం వోట్లు ఆడవాళ్ళవే గదా. ఇందిరమ్మ పేరు చెప్పుకుని మీరు వచ్చారు గదా. అందుకని మాట మాత్రం అన్నారు. మీరు స్త్రీలకు సంబంధించి యింతకుముందు చేసిందేమీ లేదు ఇప్పుడు చేసేదిలేదు. కనీసం యిప్పుడు చెయ్యడానికి యోచిస్తున్నట్లుగా కూడా లేదు, కనీసం అంకెలలో చూపించినట్లు, వాగ్దానాలు చేసినట్లు మాకు కూడా కాసిని వాగ్దానాలయినా చెయ్యండి, పల్లెల్లో మరుగుదొడ్లు లేక స్త్రీలు ఎంతో బాధపడుతున్నారు. ఎలక్షన్సులో అందరు భర్తలకూ చెప్పుకుని వుంటారు, నాకు కూడా చెప్పారు. తప్పక చేస్తాం అన్నాం. పంచాయతీలకు ఆర్డరు వేస్తాం అన్నారు కాని, ఆర్డరు రాలేదు. ఊరిలో ఫలానా స్థలం యింత కొరకు వదలిపెట్టండి అని అంటే అక్కడ భూస్వాములకు డబ్బు యివ్వాలి కాబట్టి మీరు కొనలేరు కాబట్టి, కనీసం గ్రామకంఠంలో వున్న భూమినయినా జనాభాలో సగం మంది వున్న స్త్రీల మరుగుదొడ్లకొరకు కేటాయించండి. దొడ్లు ఎలాగూ మీరు కట్టలేరు. చాలా డబ్బు ఖర్చు అవుతుంది. కనీసం స్థలం అయినా వొదలండి, అలాగే ప్రసూతి వైద్యశాలలు, చుట్టుప్రక్కల వూళ్ళలో పెద్ద పెద్ద గ్రామాలు వున్నాయి అక్కడ ప్రసూతి సెంటర్సు పెట్టలేరా. లేడీ డాక్టర్సును వెయ్యలేరా? చదువుకుని నిరుద్యోగులుగా ఎంతోమంది లేడీ డాక్టర్సు వున్నారు. అది కూడా మీరు చెయ్యలేకపోతే, కనీసం వూళ్ళలో వుండి తాతలనాటి నుంచి చేస్తున్న నాటు మంత్రసానులకు శిక్షణ యిచ్చి, మందులు యిచ్చి పెట్టండి, దానికొరకు కూడా మీరు యిందులో ఏమీ చెప్పలేదే, స్త్రీల విషయం చాలా నిర్లక్ష్యం చేయబడింది, సగభాగం వున్న స్త్రీ జనాభాను, వారి వోట్లు అయినా దృష్టిలో పెట్టుకుని, సగం బడ్జెట్ స్త్రీల కొరకు కేటాయించకపోతే స్త్రీలకు చాలా అన్యాయం జరుగుతుంది. అందుకని, యీ బడ్జెటును మీరు వుపసంహరించుకుని, ఆ మూలాగ్రం మార్చి, ప్రతిపక్షం యొక్క సహకారం కూడా తీసుకుని కొత్త బడెట్‌ను రూపొందించి తిరిగి ప్రవేశ పెట్టాలని నేను చెబుతున్నాను.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి) :—అధ్యక్షా, శ్రీమతి స్వరాజ్యం గారు చాలా చక్కగా, యీనాడు ప్రభుత్వం నడుస్తున్న తీరుతెన్నుల గురించి చెప్పిన తరువాత, బహుశః నేను ఏమి చెప్పినా చేలవగానే వుంటుందని మనవి చేస్తున్నాను.

ఆర్థికమంత్రిగారు బడ్జెటు ప్రతిపాదిస్తూ ప్రజల యొక్క ఆశలు, ఆకాంక్ష 11-00 a. m. లకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేర్పులు చేసి '78-79 బడ్జెటును తయారు చేసినట్లుగా చెప్పారు. అంతేగాదు, బడ్జెట్‌లో జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత యిచ్చినట్లు, లోగడ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తి చేయడానికి ప్రాధాన్యత నిచ్చినట్లు చెప్పారు. కాని, వారి ప్రసంగానికి, జరుగుతున్న వానికి ఎక్కడా పొంతన లేదని నేను తెలియజేస్తున్నాను. లోగడ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టును ఇరిగేషను ప్రాజెక్టుగా కన్వర్టు చేసి వెనుకబడిన రాయలసీమ ప్రాంతాలకు నీటి సదుపాయం కలిగిస్తామని బీడులు బారిన బంజరు భూములను సస్యశ్యామలంగా మారుస్తామని అవసరమైన ఆర్థిక సహాయం వీలైతే ఇతర దేశాలనుంచి పొంది అయినా త్వరలో పూర్తి చేస్తామని ప్రకటించారు. కాని యీనాడు నదీ జలాల ఒడంబడిక ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషను ప్రాజెక్టుగా కన్వర్టు చేయడానికి నీరు చాలదని ప్రకటిస్తున్నారు జంట నగరాలకు మంచినీటి సదుపాయంకొరకు కృష్ణానదీ జలాలు పైప్‌లైన్ వేసి అందిస్తామని అంటున్నారు. నల్గొండ జిల్లాలో కొన్ని కోట్లు ఖర్చుచేసి హైలెవెల్ కెనాల్ త్రవ్వి ఇరిగేషను ఫెసిలిటీస్ ఇస్తామని చెబుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి ఇవ్వలేని నీరు క్రొత్త పథకాలు చేపట్టడానికి ఎక్కడనుండి లభ్యం అవుతుందో గుర్తించవలసినదిగా కోరుతున్నాను. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అన్యాయం జరిగినప్పటికి ఏ ప్రాంతంలోని ప్రజల కనీస అవసరాలు తీర్చలేకపోయినప్పటికి వారిలో కలిగిన అసంతృప్తికి అందువల్ల వచ్చే పరిణామాలకు బాధ్యత ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఏ ప్రాంతం వెనుకబడి ఉన్నప్పటికి దానిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. అది నల్గొండ జిల్లా కావచ్చు. శ్రీకాకుళం జిల్లా కావచ్చు. దాని అవసరమైన పథకాలు చేపట్టాలి ఉన్న పథకాలపై మాస్క వేసి క్రొత్త పథకాలు చేపట్టడం భావ్యం కాదని మనవి చేస్తున్నాను. ఆర్థికమంత్రి గారు తమ ప్రసంగంలో నిరుద్యోగ సమస్యకు చాలా ప్రాధాన్యత యిచ్చినట్లు చెప్పారు. రెండు కోట్లు ఖర్చుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు సెల్ఫ ఎంప్లాయిమెంట్ స్కీములు చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలవల్లనే యీ సమస్య తీరదని మనకందరకు తెలుసును. ఈనాడు సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వమే సమస్యలను రూపొందిస్తుంటే ఏవిధంగా సమస్యలు పరిష్కారం అవుతాయని మనవిచేస్తున్నాను. దీనికి తార్కాణంగా నెలరోజుల క్రితం యిచ్చిన జి.ఓ. వల్ల ఎంత తారతమ్యం వచ్చిందో గమనించవలసి వుంది. ఆ జి.ఓ. లో ఒక మాట చెప్పారు. ఎక్కడ పరిశ్రమలు ఉన్నప్పటికి ఆ పరిశ్రమ నుంచి 10 కి.మీ రేడియస్‌లో ఉన్నవారికిమాత్రమే రు. 500 లు బేసిక్ పే లోపల పోస్టులు ఇస్తామని చెప్పారు. మిగతావాటిలో 80 శాతం ఆ జిల్లావారికే యిస్తామని అన్నారు.

గ్రామ ప్రాంతాలనుంచి వచ్చినవారు కాని యితరులు కాని పరిశ్రమలకు ప్రభుత్వం యిస్తున్న సౌకర్యాలు కారణంగా జంట నగరాలలో కాని విశాఖపట్టణం వంటి చోట్లకాని పరిశ్రమలు పెట్టవచ్చును. అట్లాగే కేంద్రం స్థాపించిన పరిశ్రమలుండ వచ్చును. వాటిలో 10 కి.మీ. బైట ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని మనమందరం గమనించాలి. విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం పెట్టాలని అన్నా, రామగుండంలో ఎరువుల కర్మాగారం పెట్టాలని అన్నా అందరం కలిసి ముక్త కంఠంతో మాకు పరిశ్రమలు కావాలని అడిగాము కాని మా జిల్లాకు కావాలి, మా ప్రాంతానికి కావాలని ఎవరూ అడుగలేదు. ఈ విధంగా జి.వో. ఇవ్వడంవల్ల జంట నగరాలలోనివారికి విశాఖపట్టణంలోని వారికి తప్ప మిగతా రాష్ట్రంలోని ప్రజలకు అన్యాయం జరుగుతుందని చెబుతాను. అక్కడ ఉండే నిరుద్యోగుల సమస్య ఏ విధంగా తీరుతుందని మీ ద్వారా వారిని అడుగుతున్నాను ఈ విధంగా స్థానిక పద నిర్వచనంతో ఉద్యోగాలలో తారతమ్యం చూపిస్తే యువకులలో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకుంటాయని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఎప్పుడు చూచినప్పటికి ప్రభుత్వం ఒక మాట చెబుతూంటారు. అది గ్రామాభ్యుదయం. అదే మా ధ్యేయం అంటారు. ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు. రోడ్డు రవాణా సౌకర్యాలు, ఆర్. టి.సి. బస్సులు గ్రామ గ్రామాని అక్టోబరు చివరకు ఏర్పాటు చేస్తామని అన్నారు. మా తెనాలి తాలూకా డెవలప్డ్ ఏరియా. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి అక్కడకు రాదు. మాకు ఉన్న రోడ్లు కాలువ గట్ల వెంబడి ఉంటాయి. వర్షా కాలంలో గ్రామంలోనికి పోవాలంటే నీళ్లలోనుంచి వెళ్ళవలసిందే. తెనాలికి 4 కి మీ. దూరంలో ఉన్న గ్రామమైనా నీళ్ళలో నుండి పోవలసి ఉంటుంది. గ్రామాలకు పోవడానికి రోడ్లు లేనప్పుడు ఏ విధంగా రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేస్తారో అర్థం కావడం లేదు. రోడ్లు, బిల్డింగ్స్, ఆర్.టిసి ప్రభుత్వ డిపార్టుమెంట్సుగా ఉన్నప్పటికి వాటి మధ్య కోఆర్డినేషను లేనంతవరకు ఆ పని జరుగదని మనవి చేస్తున్నాను. మనకు సహజమైన జల సంపద ఉంది. అపారమైన అటవీ సంపద ఉంది. భూసారం కలిగిన భూవసతి, కష్టపడి పనిచేసే రైతులున్నారు. ఐనప్పటికి మన రాష్ట్రానికి ఆర్థిక సుస్థిరత లేదంటే మనం వేసిన ప్లాన్సులో లోపం ఉందని దానిని చక్క దిద్దుకోవలసిఉంది. చిన్న చిన్న విషయాలకు పట్టుదలకు పోయినందువల్ల ఆర్థిక పరిస్థితి మెరుగు కాదని మనవి చేస్తున్నాను. ఒకే మాట చెప్పి ముగిస్తాను. ఇంతకు ముందు గౌరవ సభ్యురాలు చెప్పింది. ఏ ఎలక్షను వచ్చినా, ఏ సందర్భంలో వోట్లు వేయవలసి వచ్చినా, 50 శాతం ఉన్న మా వోట్లు కావాలంటారు. బడ్జెటులో చూస్తే స్త్రీ సంక్షేమానికి 50 లక్షల నుంచి 130 లక్షలకు పెంచారు కాని ఏ ఏ పథకాలు చేపట్టబోతున్నారో, ఏ విధంగా మహిళలకు తోడ్పడబోతున్నారో వ్రాయలేదు. జాబ్ ఓరియంటెట్ కోర్సుల విషయంలో కాని ఉద్యోగాల రిజర్వేషను విషయంలో కాని చిన్న చిన్న కనీస అవసరాల విషయం వచ్చినప్పటికి స్త్రీ

పట్టించుకోకపోవడం విచారంగా ఉందని మనవి చేస్తున్నాను. మహిళలకు సంబంధించినంత వరకు తప్పకుండా ఇంకా ప్రాముఖ్యత ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. వ్యవసాయం తరువాత మనకున్న ముఖ్యమైన రంగం చేనేత పరిశ్రమ. చేనేత పారిశ్రామికుల జీవితాలలో ఎన్ని ఒడుదుడుకలున్నాయో అందరికి తెలుసు; వారి కష్టసుఖాలు గమనించి వారికి ఎక్కువగా ఎలాట్ చేయకపోతే ఎట్లా ? ఆప్కో వారికే ఎలాట్ చేసారు. అదొక్కటే చాలదని మనవి చేస్తున్నాను నాకీ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాలయ్య (కామారెడ్డి) :—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను; వారు అనుభవజ్ఞులు, అన్ని విషయాలు తెలిసిన వారు ఐనప్పటికి ప్రత్యేకమైన స్థానం కల్పించవలసిన కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. హరిజనుల గురించి వెనుకబడిన తరగతుల గురించి కొంత డబ్బు కేటాయించినట్లు చెప్పారు. ఐతే వెనుకబడిన తరగతుల వారికి కేటాయించిన డబ్బు తక్కువగా ఉంది రెండు కోట్లు రూపాయలు మాత్రం కనిపిస్తున్నది. కోట్ల సంఖ్యలో ఉన్న వెనుకబడిన ప్రజలకు ఇది సరిపోదని వేరే చెప్పనక్కరలేదు. హరిజనులకు వెనుకబడిన తరగతులవారికి ఇందులో చూపించారు. కాని స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి ఇంతవరకు మన నుంచి ఎలాంటి సహాయం పొందని జాతులున్నాయి. ఉదాహరణకు తెలంగాణాలో దాసరి వాళ్లున్నారు, బుడబుడక్కల వాళ్లున్నారు. గంగిరెద్దుల వాళ్లున్నారు. సిచ్చికుంటన వాళ్లున్నారు. బిచ్చగాళ్ళలో చాలా రకాలున్నారు. స్వతంత్రం లభించినప్పటినుంచి నేటివరకు. నాకు తెలిసినంతవరకు, వారి పరిస్థితి అట్లాగే ఉంది. ఊరి అవతల చెట్ల క్రింద గడిసెలు వేసుకుని ఉంటారు ఇప్పుడూ అదే విధంగా ఉన్నారు. వారిని మొత్తం సమాజంలో చేర్చడానికి ప్రయత్నాలు జరిగినట్లు లేదు. హరిజనులకు వెనకబడిన తరగతుల వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టుకునే అవకాశం కలిగిస్తున్నారు. వ్యవసాయ భూములు ఇవ్వడం కూడా జరుగుతోంది. కాని ఈ కులాల వారికి అటువంటి సదుపాయం ఏమీ జరుగలేదు. వారికి కూడా కొంత డబ్బు కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నేటి ఆధునిక పరిస్థితులలో వృత్తులు చేసుకునే వారి వృత్తులు పోయాయి. ఉదాహరణ పద్మశాలీలు. వృత్తి కోల్పోవడంవల్ల మన రాష్ట్రం నుంచి లక్షల మంది భివాండి బొంబాయి, అహమ్మదాబాదు వెళ్ళి కూలినాలి చేసుకని బ్రతుకుతున్నారు. ప్రతి తాలూకా కేంద్రంలోను మర మగ్గాలు పెట్టడానికి డబ్బు కేటాయిస్తే బాగుంటుందని నా మనవి. మన రాష్ట్రానికి అపారమైన సంపదను సమకూర్చే గీత కార్మికులున్నారు. మద్య నిషేధం అమలు చేయాలని ఆలోచిస్తున్నారు. మన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అది సాధ్యం కాదని తోస్తుంది. దీనిపై చాలా చర్చలు జరిగాయి. మద్య నిషేధం బదులు మన సంపద పెంచుకోవాలంటే ప్రతి గ్రామంలోను ఈత చెట్లను ఇప్ప చెట్లను

నరికి వేసే బదులు చెరువు గట్లపైన బంజరు భూములలోను వాటిని ఎక్కువగా పెంచితె అందుకు అవసరమైన డబ్బు కేటాయిస్తే ప్రభుత్వానికి ఎంతో ఆదాయం ఆదాయం పెరుగుతుంది. గీత కార్మికులకు పని దొరకుతుంది.

11-20 a.m. పల్లె ప్రాంతాలలో అనేక మంది బీదవారు రకరకాల వృత్తులు చేసుకొనే వారికి తగిన ప్రోత్సాహము కల్గడంలేదు వారి వారి వృత్తులను అభివృద్ధి చేసుకొనడానికి ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేస్తే బాగుటుంది. బెస్తవారు చేపల వృత్తిపైన ఆధారపడి జీవనము చేస్తూ వుంటారు. ఆంధ్ర ప్రాంతములో మర పడవలు, నైలాను వలలు యిచ్చారు. తెలంగాణా ప్రాంతములో నిజామ్‌సాగర్ క్రింద కాని, మానేరు, పోచంపాడు ప్రాంతాలలో కాని చెరువుమధ్యకు వెళ్ళి చేపలు పట్టుకొనడానికి వీలుగా పడవలు, ఆధునిక పరికరాలు యివ్వడానికి కొంత డబ్బు కేటాయించాలని కోరుతున్నాను నిజామాబాద్ జిల్లాలో నిజామ్‌సాగర్ అనే పెద్ద చెరువు వుంది. నా చిన్నతనములో ఆ చెరువుక్రింద 3 లక్షల ఎకరాలు పండినట్లు అంచనా వేశారు. కాని యిపుడు ఒక లక్ష ఎకరాలలో మాత్రమే పండుతున్నది ఆ చెరువు మట్టితో నిండినది. మట్టిని తీసివేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. ఇంకా పూర్తి కాలేదు మట్టిని తీసివేయడానికి ప్రయత్నము చేస్తే మరొక రెండు లక్షల ఎకరాలలో పంట పండుతుంది బెస్తవారికి జీవనోపాధికి వృత్తి దొరుకుతుంది దానికిగాను ప్రత్యేకంగా కేటాయించాలని మనవి చేస్తున్నాను.

గ్రామాలలోని దవాఖానాలకు మందులు సప్లయి చేస్తున్నారు. అవి సరిపోవడంలేదు రోగులు మందులను బయట కొనుక్కోవలసి వస్తున్నది. మందులు ఎక్కువగా సప్లయి చేయాలని కోరుతున్నాను. ప్రాచీనకాలములో ఆయుర్వేదానికి ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చేవారు. కాని యిపుడు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినట్లు లేదు. గ్రామాలలో ఆయుర్వేద దవాఖానాలు కూడ ఏర్పాటుచేయడానికి డబ్బు కేటాయిస్తే బాగుంటుంది.

రోడ్స్. 10 సంవత్సరాల క్రితము మొరుంవేసి విడిచిపెట్టిన రోడ్స్ అట్లాగే ఉన్నాయి. వాటిని మెటలింగ్ చేయడానికి ప్రయత్నించాలి.

త్రాగే నీటికి ప్రాముఖ్యత నివ్వాలి. కొన్నిచోట్ల బోర్ వెల్స్ వేయడం జరిగింది. వేసవికాలములో నీటి ఎద్దడి ఏర్పడి చాల యిబ్బంది పడినారు. మంచినీటి వసతి కోసము కూడ ఎక్కువ డబ్బు కేటాయించాలి. అక్టోబరునుంచి ప్రతి గ్రామానికి బస్ సౌకర్యము ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. బస్‌లు నడవడానికి రోడ్స్ బాగావుండాలి. బస్ సౌకర్యము కలుగచేయడానికి ఎక్కువ బస్‌లు అవసరమవుతాయి. దానికి తగినంత డబ్బు కేటాయించాలి. గ్రామాలలో స్త్రీలు తగిన వృత్తి అవకాశాలు లేక బాధపడుతున్నారు. కూలి నాలి దొరకక ఉపవాసం ఉంటున్నారు.

సబ్బుల పరిశ్రమ, అగిపెట్టెల పరిశ్రమ వంటివి పెట్టి గ్రామాలలో స్త్రీలకు పని కల్పించాలి. అనేకమంది యువకులు నిరుద్యోగముతో బాధ పడుతున్నారు.

బడ్జెటులో వారికోసం కొంత డబ్బు కేటాయించారు కాని అది సరిపోదు. దీని విషయములో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వపక్ష సభ్యులు కాని, ప్రతిపక్షాలవారు కాని ఆంధ్రరాష్ట్రాన్ని స్వర్గసీమగా చూడాలని భావిస్తున్నారు. మన దగ్గర వున్న డబ్బునుబట్టి కేటాయింపులు చేయడం జరుగుతున్నది. ఆధునిక సౌకర్యాలు పట్టణాలలోనే దొరుకుతున్నాయి. హైదరాబాదు-సికింద్రాబాద్, నిజామాబాద్, గుంటూరు వంటి పట్టణాలలోనే దొరుకుతున్నాయి పల్లె ప్రాంతాలకు మరచిపోవడం జరుగుతున్నది. పట్టణ ప్రాంతాలలోనే ఏదైనా పరిశ్రమ పెట్టుకోవాలంటే బ్యాంక్సు అప్పులు యిస్తున్నాయి. పెద్ద పెద్ద హోటల్స్ పెట్టుకోనడానికి అప్పులు యిస్తున్నారు. ఒక లక్ష రూపాయలు పల్లె ప్రాంతాలలో ఒక్కొక్కరికి రు. 1000 ల వంతున 100 మందికి యిస్తే వారు ఏదైనా చిన్న పరిశ్రమ పెట్టుకుని బ్రతకడానికి వీలుంటుంది. కోట్ల రూపాయలు సినీ తారలు బాకీ వున్నట్లు పత్రికలలో చూశాము. అటువంటి ధనవంతులనుంచి వచ్చే డబ్బు అయినంతవరకు వసూలుచేసి పేదవారికి యిచ్చి సద్వినియోగముచేయ డానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

## NON-OFFICIAL RESOLUTIONS

re : Crash Programme of Building Low cost Houses for agricultural labourers, industial workers and other weaker sections. (Contd.)

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, 14 శాతము షెడ్యూల్డ్ కులాలకు, 5 శాతము షెడ్యూల్డ్ తెగలకు, 45 శాతము వెనుకబడిన వారికి సంబంధించిన మేజర్ ఇస్యూపైన చర్చించబోతున్నాము. ఈ పెర్సంటేజి ప్రకారం చూస్తే 55 శాతము కులాల వారిగా కవర్ చేయవలసివస్తుంది. ఎకనమికల్లీ బేక్‌వర్డ్ క్లాసెస్, రిక్షా పుల్లర్స్, అగ్రకులాలలో పేదలుగా వున్నవారిని తీసుకుంటే మొత్తం 82 శాతము వరకు ఈ హౌసింగ్ స్కీములో కవర్ చేయవలసిన ఆవసరం ఉంటుంది. ఈ మేజర్ ఇష్యూని కవర్ చేసే ముందు మన బడ్జెటు ఫిగర్స్‌ని చూస్తే చాలా విడ్డూరంగా వుందని మనవిచేస్తున్నాను. బలహీనవర్గాలవారి సంక్షేమానికి రు. 13.42 లక్షలు కేటాయించారు. అంటే 8 శాతము కూడ యివ్వడం జరగడములేదు. మనము ఏ సమసమాజ నిర్మాణానికి యిక్కడ కూర్చొన్నామో ఏ దీనజన బంధువుగా కంకణము కట్టుకుని పరిపాలన చేస్తున్నామో వారి బడ్జెటు అంకెలు చూస్తే చాల శోచనీయముగా వున్నాయని చెప్పవలసి వుంటుంది. వారైనా విమర్శనా పూర్వకంగా బడ్జెటు చదువుకొంటే 8 శాతము కూడ బలహీనవర్గాల వారి సంక్షేమానికి లేదని తెలుస్తుంది. ఇంటిగ్రేటెడ్ ప్లాన్ తోనే ఈ హౌసింగ్ సమస్యను పురస్కరించగలము. పూర్వపు అనుభవం చూస్తే ఇదివరలో 10 కోట్లు ఎల్.ఐ.సి. నుండి తెచ్చి వీకర్ సెక్షన్స్‌కు ఇవ్వడం జరిగింది. ఆ ఇండ్ల నిర్మాణం ఎలా చేశామో చూడాలి. ఇండ్లు నిర్మించిన తరువాత ఎంతమంది వాటిలో చేరారనేది చూస్తే చాలా శోచ

నియంగా వుంది. దాదాపు 52 పర్సెంటు మంది ఆ ఇండ్లలో వుండటం లేదు. ప్రభుత్వం వేసిన స్కీమ్స్ చూస్తే చాలా ఉన్నాయి. 1. Integrated Industrial Workers and Sections Housing Project 1952, (2) Low Income Group Housing Scheme, 1954, (3) Slum Clearance of 1956. (4) Village Housing Project, 1956, (5) Rental Housing Scheme of State Government Employees 1959. అని ఇలా మొత్తం పది, పన్నెండు స్కీమ్స్ పెట్టారు కాని వాటిలో రెండు పర్సెంట్ కూడా సాధించలేకపోయాము. కర్నూలు విషయం చూస్తే In Kurnool, 70 Quarters constructed by the State Housing Board are not being occupied since two years. వాటిని పది లక్షల ఖర్చుతో కట్టారు కాని వాటిలో 70 పర్సెంటు మంది వుండటం లేదు. దానికి కారణం అక్కడ నీరు లేకపోవడం, లైట్లు లేకపోవడం, వూరికి దూరంగా అన్ హైజనిక్ పరిస్థితులు వుండటం. స్థానికంగా వుండే పెద్దలను, అధికారులను అక్కడ వుండే వారిని సంప్రదించకుండా తమ కిష్టమైనట్లు కట్టటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ప్రతిసారీ సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు ఒక స్కీము ప్రకటిస్తారు. కోపరేటివ్ మంత్రిగారు ఒక స్కీము ప్రకటిస్తారు. హౌసింగ్ మంత్రిగారు ఒక స్కీము ప్రకటిస్తారు. చేనేత మంత్రిగారు వారి కార్మికులకు ఒక స్కీము ప్రకటిస్తారు. ఎవరి స్కీము వారిది, ఎవరికి వారే యమునాతీరే అన్నట్లు, అమరనాథరెడ్డిగారు 5 వేల ఇండ్లు కడతామన్నారు. సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు 50 వేల ఇండ్లు కట్టిస్తానని ఒకసారి, 8 వేల ఇండ్లని ఒకసారి చెప్పారు. ఈ సంవత్సరం 500 ఇస్తాం, తరువాత మిగిలినది ఇస్తామన్నారు. హౌసింగ్ మినిష్టరుగారు ఏమి చేయబోతున్నారో ఇంకా చెప్పలేదు. రూరల్ హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేయాలనే ఆలోచన వుందని చెప్పారు. దాని అవసరం ఎంత వున్నదో, ఏ రూపంలో వుంటుందో మంత్రిగారు స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను. ఇందుకు సంబంధించి నేనొక సూచన చేయదలచుకున్నాను. డైరెక్టుగా ప్రభుత్వం ఖర్చు పెట్టే బదులు కోపరేటివ్ సెక్టారు ద్వారా కాని, బ్యాంకుల ద్వారా కాని చేయిస్తే బాగుంటుంది. దీనిని ఒక సంవత్సరం ప్రోగ్రాంగా కాకుండా సమగ్రమైన పథకం ఒకటి తయారుచేసుకొనిఅమలుజరపాలి. సీడ్ మనీగా కొంత ఇచ్చి మిగిలినది కోఆపరేటివ్స్ ద్వారా, లేకపోతే బ్యాంకుల ద్వారా ఏర్పాటు చేయించి ఇండ్లు కట్టిస్తే బాగుంటుంది. ఆలిండియాతో పోల్చి చూస్తేమన రాష్ట్ర పరిస్థితి సంతృప్తికరంగా లేదు. సర్వే చేశారు. Only 16% of the houses in rural areas are pucca houses. The rest of them are not. In Urban areas, every 3rd house is a thatched house. This is the survey report. In Urban area, every 6th house is a semi-pucca house. ఏ రాష్ట్రంలో కూడా ఇంత దీన పరిస్థితి లేదు. భారత ప్రభుత్వం జరిపించిన సర్వే రిపోర్టులో వున్న విషయం మనవి చేస్తున్నాను. 63% of the houses are having only living room. There is no privacy, 69% of the houses are depending upon kerosene lights. The average area for

house-hold in the State is less than the average figure in India. మన హైదరాబాదు పట్టణం విషయంచూస్తే యావరేజిని మనజనాభా 48 పర్సెంటు పెరుగుతున్నది. అంటే ఇక్కడ పుడుతున్నారని కాదు, ఇతర ప్రాంతాల నుండి వచ్చినవారు. కాని ఇక్కడ ఇండ్ల నిర్మాణం చూస్తే 15 పర్సెంటు కంటే ఎక్కువ పెరగలేదు. ఈ గ్యాప్‌ను ఫిలప్ చేయటానికి ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. మీ ప్లాను ఏమిటో ఈ బడ్జెటులో కన్పించడంలేదు. 30 సంవత్సరాల మీ పరిపాలన ఎంత బాగా చేశారో ఈ రిపోర్టు బట్టే తెలుస్తున్నది. ఇప్పటికైనా సమగ్రమైన ప్లానువేసి ప్రజలకు ఇండ్ల సదుపాయాలు కలుగచేయండని మనవి చేస్తున్నాను. 1971-72లో 34 వేల యిండ్ల ప్రోగ్రాం తీసుకున్నారు - గవర్నమెంటు పక్షాన కానీయండి నాన్ గవర్నమెంటు పక్షాన కానీయండి 17,246 ఇండ్లు 329 రూపాయలు ఒక్కొక్క యింటి మీద ఖర్చు పెట్టారని సర్వేలో తేలింది. ఇంత తక్కువ ఖర్చా? నాలాంటి పొడుగు మనిషి అయితే అందులో పడుకోవడమే కష్టంగా వుంటుంది. 329 రూపాయలు ఖర్చు పెడితే ఎలా వుంటుంది ఆ యిల్లు? ఎంత చీఫ్ హౌస్ కట్టుకున్నా మూడు నాలుగు వేల రూపాయలు ఖర్చుపెడితే గాని రెండు రూములు తయారు కావు. సిటీలో అయితే 7, 8 వేలు రూపాయలు కావాలి. అందుకని చీప్‌గా కట్టినా పక్కా హౌస్‌లు కట్టాలని చీప్ మెటీరియల్‌తో మంచి యిండ్లు కట్టి మనుష్యులు నివసించడానికి వీలుగా వుండేట్లు చూడాలని చెబుతున్నాను. ఆంధ్రదేశములో యిండ్ల ప్రోగ్రాం చూస్తే 63% of the houses are having one living room. 64, 65 పర్సెంటు ఒక్క లివింగ్ రూమ్ వున్నవి. వాటిలో పిల్లలు పెద్దలు ఎట్లా వుంటారు? కోళ్లను, ఆవులను బర్రెలను, పందులను పెట్టుకోండి అనిమీరు ఎన్నో ప్రోగ్రామ్స్ యిస్తున్నారు. అవి అన్ని ఎట్లా పెట్టుకుంటాడు? కుక్కలతోపాటు ఆ ఒక్క రూములో ఎట్లా వుంటాడు? ఇది చాల గంభీరమైనటువంటి యిస్యూ. 9 పర్సెంటుకు అసలు రూము లేదు, పాకవేసి వుంటుంది. అన్ని విషయాలు దానిలో జరుగుతూ వుంటాయి. Because there is no privacy. 9, 10 పర్సెంటు అలాగ వున్నవి. హరిజనులు, బీదవారు చూస్తే 20 పర్సెంటు దాకా యీ ఫిగర్సు పోతుంది. వారిని అయినా మొదట ఆదుకునే పరిస్థితి ఏర్పాటు చేయాలి లేకపోతే మిజరబుల్‌గా ఫేల్ అయినారని చెప్పవలసివస్తుంది. అపోజిషనులో వున్న సభ్యురాలు చెప్పారు. 93% of the present houses have no lavatories. పట్టణాలలో లేవు. తాలూకాలలో లేవు. గ్రామాలలో అసలు లేవు. దానికి రాజకీయమైన ఒక కార్యక్రమం తీసుకోవాలి పాయఖానా కడితేనేగాని మా పార్టీలో మెంబరుగా వుండడానికి లేదని కార్యక్రమం తీసుకుంటేనేగాని అది పరిష్కారం కాదు. దీనిని ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన యిస్యూగా మనము భావించి వార్ ఫుటింగ్ మీద హౌసింగు మినిస్టరుగారు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటి మంత్రిగారు ఇక్కడ లేరు. 92% of the houses are depending upon the kerosene lights. గ్యాసు నూనెతో తప్ప వెలుతురు వుండదు ఈ పరిస్థితిని అధిగమించాలి. ఏమంటే బడ్జెటు రిపోర్టు చదువుతారు, కలక్టర్సుకు లెటర్సు వ్రాస్తారు. హౌసింగు కాలనీ

11-40 a. m.

లలో ఎలక్ట్రిఫికేషను యీ సంవత్సరము వంద చేశామని ఫిగరు యిస్తారు. హరిజనవాడలలో బ్యాక్‌వర్డు పీపులు వున్నచోట లైట్లు వెలిగేది చూడలేదు. మంత్రిగారు వచ్చినప్పుడు స్విచ్ ఆన్ సెర్మనీ జరుగుతున్నది మంత్రిగారు వెళ్లిన తరువాత అంధకారంగా వుంటుంది

పోతే హౌసింగు కాలనీలు కట్టేప్పుడు ఆరోగ్యంగా వుండేట్లు కట్టకండి. ఏ ప్రోగ్రాం తీసుకున్నా బ్రాడ్ బేస్డుగా తీసుకోండి హరిజనులకు రెండు, మూడు వేలు యిస్తాము, వారు కట్టుకుంటారని గాకుండా ఆరోగ్యంగా వుండే పరిస్థితులను గురించి ఆలోచించండి. కరీంనగరం జిల్లాలో కలరా వ్యాపించింది. త్రాగడానికి మంచి నీరు లేదు. మన రాష్ట్రములో శుభ్ర మైనటువంటి మంచి నీరు కావాలంటే నూటికి ముగ్గురికి లభిస్తుంది. అంటే 30 సంవత్సరాల తరువాత మన ఆలోచనలో మార్పు రాకపోతే అది నాయకత్వం దోషం, నాయకత్వం బేక్‌వర్డునెస్ అని తెలుస్తుంది. ముఖ్యమంత్రిగారు ఏదో ఫిగరు యిచ్చారు. 60 లక్షలో 70 లక్షలో హోటలుకు యిచ్చారు. సెవన్‌స్టార్సు, లేక ఫైవ్‌స్టార్సు హోటలుకో యిస్తున్నారు. ఇవి ఎవరికి వుపయోగపడుతాయి ? మీకు ఉపయోగపడవచ్చు కాని జనసామాన్యానికి వుపయోగపడదు. 60 లక్షలు పెట్టి ఆ హోటలులో పార్టిసిపేషను వుందంటే సిగ్గుచేటు అయిన విషయం. ఇంకా సమ సమాజం, సోషలిజం, ఇందిరాగాంధి అని చెప్పడం సిగ్గుచేటు. హోటలులో ప్రభుత్వానికి భాగస్వామ్యం ఏమిటి ? ఇంకా ప్రజల కార్యక్రమాలు లేవా ? ఇప్పటికైనా దానికి ఫుల్‌స్టాప్ పెట్టండి. ఫైవ్‌స్టారు, సెవన్‌స్టారు హోటల్సు బదులు వెనుకబడినవారికి హౌసింగు కాలనీలు వుండాలి. ఇండ్లు కట్టించే కార్యక్రమం తీసుకొని సంవత్సరానికి 20 రూపాయలు వసూలు చేసే పద్ధతి పెట్టారు. బి.డి.ఓ. వెళ్ళి 20,30 రూపాయలు యిస్తావా అంటాడు, వారికి ఆర్థిక స్తోమత వుండదు, రోజు రెండు మూడు రూపాయలు సంపాదించేవారు ఎక్కడి నుంచి తెచ్చి కడుతారు ?

చేనేత పారిశ్రామికుల కొరకు అక్కడక్కడ పది, 20 యిండ్లు కట్టారు. చేనేత పారిశ్రామికుడు బట్ట నేసుకొని యిక్కడకు వస్తే — ఆప్కో అని పెట్టారు - బాగా లంచాలు తీసుకుంటున్నారు. వాడు వూరిలో కష్టపడి బట్ట నేసుకొని యిండ్లకు తీసుకువస్తే లంచం యిస్తేనే కొంటామనే దుర్దశ వుంటే వాడు ఇంటి డబ్బు ఎక్కడినుండి కడుతాడు ? పిల్లలను ఎట్లా పోషిస్తాడు ? సమస్యలన్నీ ఒకటికి ఒకటి యింటర్‌లింక్డుగా వుంటాయి. ఇండ్లు కట్టిస్తాము, బ్రతకాలంటే కాదు. అయిదువేల రూపాయలు యిస్తే ఎలా తీరుస్తాడు ? ప్రభుత్వానికి యిది తెలిసి వుండాలి. ఎకానమీ అంతా యింటర్‌లింక్డుగా వుంటుంది. కేబినెట్ తుణ్ణంగా ఆలోచించాలి. ఈ బడ్జెటు విడ్డూరముగా వుంది. 0.8 పర్సెంటు వీకరు సెక్షన్సుకు పెట్టారంటే ఇందిరాగాంధీ పేరు మీద వారి నుండి ఓట్లు తీసుకొని అగ్రవర్ణాల వారు ఎట్లా దోచుకుంటున్నారో చెప్పకనే కనబడుతున్నది. ఇప్పటికైనా రియలైజు చేసి యీ అమౌంటును బాగా పెంచాలి. The average

area for house hold in the state is less than the average figure in India. ఒక యిల్లు కట్టుకోడానికి భూమి యిస్తారు, ఎంత యిస్తున్నారు? ఎంత వుంటే బాగుంటుందో ఆలోచించాలి. ఆంధ్ర దేశములో రైతాంగం ఎక్కువ. రైతు బ్రతకాలంటే, బర్రె, ఆవు కుడితికుండ వుంచటానికి చోటు, బావికి చోటు వీటి అన్నింటికి చోటు వుండాలి. వాంకి యిచ్చేది వంద గజాలు. ఆల్ ఇండియా ఫిగరుతో చూచినప్పుడు తక్కువ భూమి కేటాయించడం జరుగుతున్నది ఎక్కువ భూమి యిస్తేనే బాగుంటుంది. ప్రభుత్వం ఎప్పుడూ పంచుతూ పోదు. భూమి పెరుగదు. మనుష్యులు పెరుగుతారు. యిచ్చేటప్పుడే వాడికి వుండే సంతానాన్ని మిగతా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కొంచెం ఎక్కువ యివ్వాలి. ఆల్ ఇండియా ఫిగరు కంటే తక్కువగాకుండా చూడాలని మనవి చేస్తున్నాను. పక్కా యిండ్లు మన రాష్ట్రంలో ఆల్ ఇండియా ఫిగర్సుకంటే తక్కువ వున్నవి. థ్యాచ్డె హౌసెస్ మన రాష్ట్రములో కేరళ రాష్ట్రములో ఎక్కువ వున్నవి. దీనిని వార్ ఫుటింగులో తీసుకొని ఈ కార్యక్రమాన్ని నడుపుతారని 11-50 a.m. ఆశిస్తున్నాను. ఈ రూరల్ హౌసింగ్ ప్రోజక్టు ఆలోచనలో ఉందని సెలవిచ్చారు కనుక దానిమీద ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని గాంధి జయంతి అయిన అక్టోబరు రెండవ తేదీ నాటికి అయినా అది కార్యరూపం దాల్చేట్లు కాన్‌సెంట్రేషను చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా హౌసింగ్ ప్రాబ్లం లేకుండా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి వెంకట్రావు:—అధ్యక్షా, హౌసింగ్ స్కీము మీద నాన్‌అఫిషియల్ రిజల్యూషను పెట్టారు, బాగానే ఉంది. జనార్ధన రెడ్డిగారు విమర్శ చేస్తూ ఏవిధంగా చేస్తే సమాజం మారడానికి అవకాశం ఉందో చెప్పకుండా ఇంకొక రకంగా చెప్పారు. ఈ రిజల్యూషనులో సంవత్సరానికి లక్ష ఇళ్ళు కట్టించాలని పెట్టారు. బాగానే ఉంది. ఇది సాధ్యం కాదనే విషయం అని రిజల్యూషనే చెబుతున్నది. కేరళలో ఉన్న పద్ధతిలో ఈ రూరల్ హౌసింగ్ స్కీమును తీసుకుంటే మంచిది. గతంలో మాదిరిగా ఇళ్లు కారే పద్ధతిలో కాకుండా సౌండు లైన్సులో తీసుకోనడం మంచిది. దీనికి బడ్జెటులో ఎక్కువగా కేటాయింపులు లేవు. గ్రామాలలో ఉన్నటువంటి పేదవారికి ఇంకా హౌసు సైట్సు ఇవ్వలేదు. ఆ ప్రాబ్లం ఎంతో తీవ్రంగా ఉన్నప్పుడు సంవత్సరానికి లక్షల ఇళ్లు కట్టించి ఇవ్వడమనేది సాధ్యం అయ్యే విషయం కాదు, కాని వాళ్లకు కట్టించవలసిన అవసరం ఉంది. దీనిని ఎట్లాగ కేటగిరైజు చేసుకోవాలనే మాట మనం మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడ మొట్టమొదటినుంచి ఒకటి జరుగుతూ వచ్చింది. విలేజి సెక్టారును, ఇండస్ట్రియల్ హౌసెస్‌ను నెగ్లెక్టు చేయడం జరుగుతూ వచ్చింది. దీనికి ప్రభుత్వంమీద ఉన్న ఒత్తిడే ముఖ్య కారణం. గ్రామాలలో పూర్వంనుంచి ఏ తాలూకు పాకలలో ఉంటూ వచ్చారో ఇప్పుడూ అలాగే ఉండడం జరుగుతున్నది. మనం అభివృద్ధి చెందుతున్నాము, మన ప్రక్కన ఉన్న పరిస్థితులు మారడం లేదనే బాధ ఒకటి ఉంది. ఏదైనా ముందు స్థలాలు కావలసిన వారందరికి ఇచ్చిన తరువాత ఒక

ప్లాను ప్రకారం ఇన్ని ఎకరాల లోపు భూమి ఉన్నవారికి లేక ఇంత ఆదాయం కన్నా తక్కువ ఆదాయం ఉన్నవారికి ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇస్తుందని పెట్టుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను కేరళలో జరిగిన పనిని చూడడానికి మన రాష్ట్రంనుంచి ఇద్దరు మంత్రులు వెళ్ళిరావడం జరిగింది. ఆ విషయాలు మన సభముందు ఏమీ ఉంచలేదు. ఎవరిదగ్గరైతే బ్లాక్ మనీ లక్షలు, లక్షల రూపాయలు మురిగిపోయిందో వారు ఆ డబ్బుతో పట్టణాలలో 6,7 ఎయిర్ కండిషన్ రూములతో పెద్ద పెద్ద భవనాలు కట్టుకునే పరిస్థితి ఉంది ఈ రకంగా కొడుకుపేర ఒకటి, కోడలు పేర ఒకటి, కూతురు పేర ఒకటి కొన్ని లక్షలతో ఇళ్ళు కట్టుకునే పరిస్థితి ఉండకూడదు. కాబట్టి దీనికి ఫులుస్టాఫ్ పెట్టడానికి సీలింగు పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఈ రకంగా చిన్న ఇళ్లు కట్టుకొనడానికి పర్మిషను ఇస్తాము దానిప్రకారంగా అద్దె తీసుకోండని చెప్పడానికి మనకు అభ్యంతరం ఉండకూడదు. పట్టణాలలో ఉండే రద్దీ తగ్గాలంటే, సామాన్య మానవునికి అందుబాటులోకి రావాలి అంటె అ విధంగా చేయవలసి ఉంటుంది. వారి దగ్గర ఉన్నటువంటి డబ్బు తీసుకునే హక్కు మనకు లేదు కాబట్టి వారికి మనం ఈ అవకాశం ఇవ్వవచ్చు ఎవరైతే చిన్న చిన్న ఇళ్లు ఉద్యోగస్థులకు అద్దెలకు ఇవ్వడాని ఫలానా ప్లాను ప్రకారం కడతారో వారికి ప్రభుత్వము అవకాశాలు ఇస్తుందని చెబితే పెద్ద పెద్ద విలాస భవనాలు పెరిగే ప్రమాదం తప్పుతుంది. ప్రభుత్వమే నేరుగా భవనాలు కట్టించి ఇవ్వాలనే మాట హాస్యాస్పదంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. సంవత్సరానికి లక్ష ఇళ్ళు కట్టాలంటే దాదాపు మనకున్నటువంటి బడ్జెటు దీనికే సరిపోతుందనికూడా మనవి చేస్తున్నాను. నాకు ఒక అనుమానం ఉంది. గతంలో 10 కోట్ల రూపాయలు ఎల్ ఐ సి. నుంచి తీసుకొని సమితులవారిగా ఇళ్లు కట్టించడం జరిగింది. వారు అద్దె కడితే దానితో ఆ అప్పు తీర్చాలని అనుకున్నారు. కాని అలాగ జరుగకపోవడంతో ఎల్. ఐ. సి. వారు మా డబ్బు ప్రభుత్వం తీర్చకపోతే ఫలానా లోను ఆపుతామని అంటే ఆ 10 కోట్ల రూపాయలు ప్రభుత్వమే కట్టుకొనడం జరిగింది. అటువంటి పరిస్థితులు కాకుండా చూడాలి. కౌన్సిలులో చక్రపాణిగారి అధ్యక్షతన ఈ సందర్భంలో హౌసు కమిటీని వేయడం జరిగింది. వారు రాష్ట్రం అంతా తిరిగి రిపోర్టు సబ్ మిట్ చేయడం జరిగింది. ఆ 10 కోట్ల రూపాయలతో కట్టిన ఇళ్లు అన్నీ కారిపోతున్నాయి, నివాసయోగ్యంగా లేవు, లోపభూయిష్టంగా ఉన్నాయని వారు చెప్పారు. దానిమీద తగినటువంటి చర్యలు జిల్లా పరిషత్తులద్వారా లేక గవర్నమెంటే డైరక్టుగా తీసుకొని వాటిని సరైన పద్ధతిలోకి తేవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా ఇళ్ళు తగలబడిపోయినప్పుడు వారిలో కొంతమంది కొద్దిగా భూమి ఉండి లోను తీర్చుకోగలము అన్నవాళ్లు ముందుకువచ్చి లోన్సు ఇప్పించుండి అంటె ఇప్పించే పరిస్థితులలో లేము. ఇక్కడున్నటువంటి నేషనలైజ్డ్ బ్యాంకు కాని కమర్షియల్ బ్యాంకుసు కాని, కార్పొరేషన్సు కాని పట్టణాలలో ఏ పెద్దవారికి ఇళ్ళు కట్టిస్తే బాగుంటుందనే ఆలోచన చేయడం జరుగుతున్నది కాని గ్రామాలలో ఉన్నవారికి లోను ఇద్దామనే మాట వారి దగ్గర లేదు. ఏదో ఆలన చేస్తున్నామని

ముఖ్యమంత్రిగారు మనవి చేసారు. ఇది చాలదని మనవిచేస్తున్నాను. ఏ బ్యాంకు అయినా తను ఇచ్చేటటువంటి క్రెడిట్‌లో ఈ ఇళ్ళకు 5, 10 శాతం ఇస్తామనే మాట తీసుకొని, అది రూరల్ సెక్టారులో ఇస్తామనే మాట అంటే 4, 5 ఎకరాలు ఉన్నవాళ్ళు ముందుకువచ్చి ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను పేదవారు ముందుకువచ్చి ఇళ్లు కట్టుకుంటామని అంటే ఫారెస్టు డిపార్టుమెంటు వారు కూడా సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఫారెస్టు డిపార్టుమెంటు దగ్గర కావలసినటువంటి మెటీరియల్ ఉంది. ఆ డిపార్టుమెంటు ముందుకువచ్చి దూలాలు మొదలైనవి ఒక స్కీము ప్రకారం ఎవరికైతే బ్యాంకులవారు అప్పులు ఇస్తారో వారికి 2, 3 వందల రూపాయలు విలువచేసేవి ఇవ్వవచ్చు. అలాగే ఇంకొక డిపార్టుమెంట్‌ను చి పూల్ చేసి అటువంటి స్కీమును డెవలప్ చేయవలసిన అవసరం ఉంది అని నేను అనుకొంటున్నాను. లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టాలంటే అది సాధ్యం అయ్యే మాట కాదు. మన పేద సోదరులను ఆదుకోవాలన్నప్పుడు తప్పకుండా ప్రతి ఒకరు ఇళ్ళు కట్టి తీరాలి. కాబట్టి ఒక సిస్టం ప్రకారం నేషనలైజ్డు బ్యాంక్సు 5 10 శాతం ఎంతో కొంత అమౌంటును టార్గెట్‌గా పెట్టుకొని హౌసింగు స్కీముకు డబ్బు ఇస్తే, ఫారెస్టు డిపార్టుమెంటువారుకూడా సహాయం చేస్తే లోకల్‌గా ఉన్నటువంటి లీడర్సు ఏమైనా కార్యక్రమాలు తీసుకొని చేయడానికి వీలౌతుందని సలహా ఇస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ. లక్ష్మినారాయణ :— అధ్యక్షా, గత 30 సంవత్సరాలనుంచి ఈ 12-00 Noon
బడుగు వర్గాల సమస్య, హరిజన ఇళ్ల స్థలాల సమస్య, ఈ పేదవాళ్ళ సమస్య, ఈ షెడ్యూల్డ్ కాస్టువాళ్ళ సమస్యను గురించి మనం చెబుతూ వస్తూ ఉన్నాము. కాని ఈ నాటికి అది ఎంతవరకు పరిష్కరించబడ్డది అనేది మరి ఈనాడు కొత్త బడ్జెటును ఆమోదించే ముందు మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంలో పట్టణాలలో అక్కడక్కడ హరిజనులకు ఇళ్ళుకట్టి హరిజనులకు, వెనుకబడ్డ జాతులకు ఇళ్ళు కట్టిస్తున్నాము అనేది చెబుతున్నారు గాని పల్లెసీమలలో ఉన్న, వెనుకబడ్డ వర్గానికి ఈనాటి వరకు అక్కడక్కడ కేటాయించారు ఈ నాటి వరకు ఇళ్ళ స్థలాలు కేటాయించ బడకుండా ఉన్న గ్రామాలు చాలా ఉన్నాయి హరిజన ఇళ్ళ స్థలాల సమస్యను ఒక రాజకీయ సమస్యగా భావించి అధికారంలో ఉన్న పార్టీ ఆయా కార్యక్రమాలలో రాజకీయంగా తమకు ప్రత్యర్థులుగా ఉన్న వారిని లొంగ దీసు కోవడానికి ఉపయోగించడం జరుగుతూ ఉంది. ఉదాహరణకు నల్లగొండజిల్లా హుజూర్ నగర్ తాలూకాలో మఠంపల్లి అనే గ్రామంలో హరిజనులకు ఉన్న దాదాపు ఏడు ఎకరాల భూమి, ప్రతి కుటుంబానికి 30 గుంటలు, ఎకరం ఇల్లా ఉన్న భూమి రెండుకార్లుగా పండుతూ ఉన్నది ఆ భూమిని హరిజన ఇళ్ళ స్థలాల క్రిందకు తీసుకన్నారు. అట్లాగే అక్కడ పేద రైతాంగానికి చెందిన భూమి రెండుకార్లు పండే భూమి ప్రతి రైతుకి మూడు ఎకరాలు, నాలుగు ఎకరాలు మాత్రం ఉంది. అది రెండుకార్లు పండుతుంది. పంపునేల, దీనిని కూడా తీసుకున్నారు ఆ రైతులు తమకు ఉన్న మెరకని హరిజన ఇళ్ళ స్థలాలకు

ఇస్తాము అంటే కూడా తీసుకోకుండా ఈ భూమిని కావాలి అని తీసుకొని, హరిజనులు ఇక మాకు భూమి వద్దు అని అనుకునేలాగ వాళ్ల భూమినే కేటాయించి ఇవ్వడం జరిగింది. దీని విషయంలో రెవెన్యూ బోర్డు వారికి కలెక్టరుకి, గవర్నమెంటుకి కూడా హరిజనుల తరపున మెమోరాండం కూడా ఇవ్వడం జరిగింది. కాని ఈ నాటికి ఏలాంటి చర్య తీసుకోక తిరిగి ఆ భూమిని ఆక్రమించుకోవాలని ఉన్న పైర్లు పీకివేయడం కోసం పోలీసులు మాటి మాటికి దానిమీదకు వెళ్ళి పైరు ఉన్నది అనే సాకుతోటి పంచనామాలు చేసి వస్తూ ఉన్నారు. ఈ వేళ హరిజనులను ఉద్ధరించుతామని చెప్పి మనం అందరం ప్రతి పక్షాలు, అధికార పార్టీ ముఖ్యంగా అధికారం చేతులో పెట్టుకొని అందరం అంటూ ఉన్నాముగాని వాస్తవంగా గ్రామంలో దీనిని తమకు ఎదురుగా ఉండే పక్షాన్ని. తమతో ఏకీభవించని వర్గం మీద కక్ష తీసుకోవడం కోసమే ఉపయోగిస్తున్నారని అనుకోవలసి వస్తుంది. అట్లాగే కోదండరామపురంలో హరిజనులు గత 10 ఏళ్ళ నుంది హరిజన ఇళ్ళస్థలాలకోసం పైరవీ చేస్తున్నారు. అక్కడ ఉన్న మామూలి బంజరాయి కేటాయించారు. అయినా ఆ గ్రామంలో ఉన్న భూస్వాములు అక్కడ పంచాయతీ ప్రెసిడెంటు వీరందరు వారికి కోలనీ దక్కకుండా ఏరేదు వర్గాలను తీసుకువచ్చి దాంట్లో పెట్టి ఈనాటివరకు వాళ్ళకు దక్కకుండా చేశారు. ఈ సమస్య అపరిష్కృతంగానే ఉన్నది. ఇకపోతే వారు ఇళ్లు కట్టుకోలేని స్థితిలో ఉన్నారు. హరిజనులకు ప్రతి కుటుంబానికి రూ. 500 లు ఇవ్వాలి. అట్లా ఇస్తే వారు అప్పులుపాలు కాకుండా గుడిసెలు అయినా వేసుకుని జీవిస్తారు. అనేక చోట్ల ఇళ్ళస్థలాలు ఇచ్చాముగాని వారు కట్టుకోలేకుండా ఉన్నారు. ఇప్పటికి కట్టుకున్న చోట వారు వేసుకున్న గుడిశకోసం తెచ్చిన అప్పులు తీర్చక వారు తెచ్చిన అప్పులనే జీతాలు చేస్తూనే పోతున్నారు గాని ఈ నాటి వరకు అప్పులు తీరకుండా అట్లాగే ఉంటున్నారు. అందుకని మన బడ్జెటులో హరిజన ఇళ్ళస్థలాలకు కేటాయించడమే కాకుండా వారికి ప్రతి ఇంటికి 500 రూపాయలు కనీసం ఇవ్వడం ద్వారా ఆ రకంగా వారి గుడిశలు, కొద్దిపాటి ఇళ్ళు కట్టుకోడానికి అయినా అవకాశం కల్పించాలని ఈ విషయంలో హరిజనుల ఇళ్ళ స్థలాల కేటాయింపులు అనే పేరుతో పేదవాళ్ళ, ఈ పేద వర్గాల ఇళ్ళ స్థలాలే తీసుకొని పంటభూమిని తీసుకొని చేసే పద్ధతి చాల అక్రమం. దానిపైన వెంటనే ప్రభుత్వం వారు ఆలోచించి తగు చర్య తీసుకొని, ప్రధానంగా మఠన్‌పల్లి గ్రామంలో వారిని ఆదుకోడం కోసం ప్రయత్నం చేయాలి. వాళ్లు ఎన్ని చోట్ల చెప్పుకున్నా నిష్ప్రయోజనమైంది. రాజకీయ కక్షలు సాధించడంకోసం పేదవాళ్ళకు గుంటా సెంటూ కూడా లేకుండా ఈ నాడు దానిని స్వాధీనం చేసుకోవడం కోసం పదే పదే ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఎవరికి చెప్పుకోవాలో వారికి అర్థము కావడం లేదు. అందుకని వెంటనే పేదవాళ్ళమీద కక్షలు సాధించుకోవడం కాకుండా వాస్తవంగా పేదజనాన్ని ఉద్ధరించడంకోసమే, హరిజనులు, వెనుకబడిన జనానికి, ఇళ్ళు లేనివారికి ఇళ్ళు ఇవ్వడం కోసమే ఈ సమస్యను ఉపయోగించడంతోబాటు

వారికి ఆర్థిక సహాయం కూడా కల్పించి చేయాలని కోరుతున్నాను. ఈ మధ్యనే మిరియాలగూడెం, హుజూర్‌నగర్ తాలూకా ఎన్.టి. ల తరఫున సోషల్ వెల్ఫేరు ఆఫీసరు తరఫునుంచి ఇంటికి 500 రూపాయలు యజమాని కట్టుకుంటే మిగతా రెండు వేలు ప్రభుత్వము తరఫునుంచి ఖర్చు పెట్టడానికి ఏర్పాటు చేస్తున్నామని అది కనీసం 50 ఇళ్లు గ్రూపుగా కట్టుకునేటట్లుగా ఉంటే బ్యాంకులోనుంచి సహాయం దొరుకుతుందని చెప్పి ఒక స్కీము ప్రవేశపెట్టడం జరిగింది. ఆ సందర్భంలో వారితో కలిసి చర్చించాము. అయితే ఈ నాటికి పూరి పాకలు వేసుకోలేని స్థితిలో ఉన్న ఈ జనం 500 రూపాయలు తెచ్చి పెట్టే స్థితిలో మాత్రంలేరు. స్కీములో వాళ్ళకు ఏ భూమినైతే మనం ఇస్తున్నామో కనీసం ఆ భూమిని అయినా తాకట్టు పెట్టుకొని వారికి ఇళ్ళు వసతులు కల్పించాలి. ఆ ప్రయత్నమైనా చేయాలి అని నేను అభిప్రాయ పడుతున్నాను. అదేవిధంగా ఇప్పటికీ కక్ష సాధించడం కోసం, పేదవాళ్ళ భూములు, వెనుకబడిన జాతుల భూములే ఇళ్ళ స్థలాలు క్రింద తీసుకోవాలి అని ఎక్కడైతే ప్రయత్నాలు జరుగుతున్నాయో, జిల్లా లెవెల్ వరకు అధికార్లమీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ రకంగా పేదవాళ్ల భూములే తీసుకొనే పద్ధతి మదన్‌పల్లిలో హరిజన భూములు ఇళ్ల స్థలాలకు తీసుకున్న విధంగా కాకుండా ఆ పద్ధతిని అరికట్టడం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఆ హరిజనులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

డాక్టరు వి. శివరామకృష్ణారావు:—అధ్యక్షా, ఇక్కడ ఈనాడు ప్రవేశపెట్టిన ఈ అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ మరొక లక్ష ఇళ్ళు కట్టాలి అనేటటువంటి ప్రతిపాదన ఏ మాత్రం అతిశయోక్తి కాదు అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఆ మాత్రం అంచనాతో ఈ కార్యక్రమం ప్రారంభించకపోతే ఇప్పటిలాగానే కుంటుకుంటూపోతే ఎంతో కాలం జరుగుతుంది. ఇప్పటికి 30 సంవత్సరాలు కాలం అయిపోయింది, ఈ బడ్జెట్ లోపల సోషల్ వెల్ఫేర్ క్రింద హరిజనులకు కేటాయించిన స్థలం క్రింద చూపించిన మొత్తం చాల తక్కువ. పోయిన సంవత్సరం అనగా 1977లో తీసుకున్న భూములకు ఇంకా మా జిల్లా హరిజన ఇళ్ళ స్థలాలకొరకు తీసుకొన్న వాటికి ఈ నాటికి కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. ఆ భూములు మాత్రమే తీసుకొని స్వాధీనం చేసుకొని హరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. వారికి వెళ్ళవలసిన కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరగలేదు. మరి ఇప్పుడే లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు ఆ భూములు కేవలం చిన్నకారు రైతులు లేకుంటే మధ్య తరగతి కుటుంబాలకు చెందిన భూములు, వారి భూములు పోగొట్టుకొని కూడా కాంపెన్‌సేషన్ డబ్బు రాక చాల బాధ పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ సంవత్సరం కేటాయింపు బడ్జెటు లోపల చాల తక్కువ జరిగింది. ఇది చాల శోచనీయం అయిన విషయం. మనం దీనిని పెంచవలసిన అవసరం ఉన్నది. అయితే ఈ కోలనీస్ ప్రతి ఊరిలో రాష్ట్రం అంతటా మీరు గమనించే ఉంటారు అనుకుంటాను, ఊరి బయట చాల స్వేచ్ఛగా గాలి వస్తుంది అనే ఉద్దేశంతోనో లేక ఏ ఉద్దేశంతో కడుతున్నారో గాని వారిని బహిష్కరించినట్లుగా దాదాపు అర్ధమైలు1, మైలుదూరము తీసుకుపోతూ కోలనీలు కడుతున్నారు.

వాళ్లలో అస్పృశ్యత అనే భావము తొలగిపోవడంలేదు. ఎక్కడైనా వీలువుంటే గ్రామంలో కేటాయించినపుడు మంచిది గాని వాళ్ళకుగాను ప్రత్యేకంగా ఒక మైలు దూరము తీసుకొనిపోయి ఆ స్థలాలను కేటాయించి అక్కడ వాళ్ళకు వసతి గృహాలను నిర్మించడం చాల అసమంజసంగాను అసందర్భంగాను కనబడుతూ ఉంది. పోతే మా కాన్‌స్టిట్యూయన్సీ విషయం చాల విచిత్రమైన విషయం, చాల దారుణంగా ఉన్నది. నేను శాసన సభ్యుడుగా ఎన్నిక అయినప్పటినుంచి ఒక హరిజన కాలనీ కోసం స్థలం తీసుకోవాలని గుంతపల్లి బద్వేల్ దగ్గర ప్రయత్నం చేస్తుంటే ఆ రివెన్యూ అధికార్లు కనీసం కొంతమంది అయినా నాతో సహకరించకుండా కనీసం క్రింది లోయస్టు ఉద్యోగి కరణం దీనికి ప్రతిబంధకాలు పెట్టి 5 సెంట్లకు 500 రూపాయలు ఇస్తే, 10 సెంట్లకు వెయ్యి రూపాయలు ఇస్తే వాటికి కావలసిన మనుషులకు మాత్రమే ఇస్తున్నాడు గాని, హరిజన కాలనికి కావలసిన స్థలం 19 ఎకరాలు ఉంది. ఆ 19 ఎకరాలు హరిజన కాలనీకి కన్వర్టు చేయడానికి కావలసిన పరిస్థితులు మాత్రం కన్పించడంలేదు. ఇది చాల హృదయవిదారకమైన సంఘటన. కాంగ్రెస్ ఐ ప్రభుత్వంలో ఉంది. మేము హరిజనులకు చాల విపరీతంగా ఇస్తున్నాము అని అంటున్నారు. అటువంటి పరిస్థితులలో నేను హరిజన కాలని కట్టించాలి అంటే ఒక కరణం ఈ విషయానికి అడ్డు పడుతుంటే నేను ఈ విషయాన్ని సబ్ కలెక్టరుకి డి. ఆర్. ఓ. దృష్టికి తీసుకువచ్చినప్పటికీ వాళ్లు కూడా ఏమీ చేయలేని స్థితిలో ఉన్నట్లుగా నాకు అర్థము అవుతూ
12-10 p.m. ఉంది. కానీ ఈ నాడు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఇటువంటి సమస్యలు రాష్ట్రం మొత్తంమీద ఎన్ని ఉన్నాయో తెలియదు. కాని హరిజనులకు మేము చేస్తున్నాము, బలహీన వర్గాలకు చేస్తున్నాము, బడుగు వర్గాలకు చేస్తున్నాము, అనే మాట మాత్రం చాలా ప్రాపగాండకోసం చేసుకుంటున్నదిగా ఉంది. కానీ చిన్న చిన్న విషయాలు కూడా సర్దుబాటు చేయలేకపోతున్నాం. 20 ఏళ్ళ నుంచి చేసుకుంటున్న వారికి కూడా పట్టాలు ఇవ్వలేకపోతున్నాం. కాలనీకి కావాలంటే ఇళ్లు ఇవ్వలేకపోతున్నాం. హరిజనులే కాదు. బ్యాక్‌వర్డు క్లాసులు ఉన్నారు. ఎకనామికలీ బేక్‌వర్డు క్లాసులు ఉన్నారు. వాళ్ళకు కూడా గ్రామాలలో వసతి సౌకర్యం లేదు. భూములు లేవు. వాళ్ళకు చేస్తున్న సహాయం ఏమిటో అర్థం కాదు. ఇటువంటి పరిస్థితులలో కేటాయింపు చాలా తక్కువగా ఉంది. దానిగురించి ఆర్థిక మంత్రిగారు మళ్ళీ ఆలోచించవలసియున్నది. కట్టిన ఇళ్ళు చూస్తే చాలా హృదయవిదారకంగా ఉన్నాయి. నా నియోజకవర్గంలో కట్టిన ఏ కాలనీ కూడా నివాసయోగ్యంగా లేదు. ఒక్కొక్క కాలనీకు లక్షలు ఖర్చుపెట్టి కట్టినారు. ఈ నాడు అన్ని కాలనీలు ఖాళీగానే ఉన్నాయి. ఒక మిలిట్రి కాలనీ అని 10 ఇళ్లు కట్టారు. దానికి లక్ష రూపాయలు ఖర్చుపెట్టారు. ఒక్కరుకూడా అందులో లేరు. కట్టినప్పటినుంచి ఒకరు కూడా చేరలేదు. ఇటువంటి ఖర్చు చాలా దురదృష్టకరంగా, చాలా అన్యాయంగా ఖర్చుపెడుతున్నారు. పబ్లిక్ ఫండ్సు వేస్టు అవుతున్నాయి. దీనిని ఎక్క

కట్టాలి, కడితే చేరే జనం ఉన్నారా లేరా, అనే ఆలోచన లేకుండా ప్రభుత్వ ధనం వస్తున్నది, ఎక్కడో ఒకచోట కడితే మన బాధ్యత తీరిపోతుంది అని కడుతున్నారు గానీ దానిలో చేరుతున్నారా, చేరేందుకు అవకాశాలు ఉన్నాయా, చేరకపోతే ఎందుకు చేరడం లేదు అని చూసేది ప్రభుత్వోద్యోగులలో కనపడడం లేదు. దాని గురించి ఎలాంటి కృషి చేయడం లేదు. ఇది చాలా విచిత్రమైన విషయం. లక్ష రూపాయలు ఖర్చుపెట్టి ఒక కాలనీ కడితే ఎవరూ ఎందుకు చేరలేదని కనీసం అజమాయిషీ కూడా లేకపోవడం ఇంతకంటే విచిత్రమైన విషయంగానీ దురదృష్ట కరమైన విషయం గానీ ఉండదు. అటువంటివి దృష్టిలోకి తీసుకుంటారా ? అటువంటి కాలనీలు ఇంకా ఈ రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి ? అటువంటి కాలనీలు ఇంకా ఉంటే ప్రభుత్వం వాటిగురించి ఏమి శ్రద్ధ తీసుకుంటుంది ? బేక్‌వర్డు క్లాసులకు చాలా కొద్ది మొత్తం కేటాయించారు. హరిజనులకు కేటాయించిన మొత్తంలో కనీసం నాల్గవ భాగం కూడా లేదు. కానీ వాళ్ళ జనసంఖ్య మాత్రం రెండింతలు, మూడింతలు ఎక్కువ ఉంటుంది. వాళ్ళకు కేటాయించిన మొత్తానికి వాళ్ళ జన సంఖ్యకు సంబంధం లేదు. కేవలం హరిజనులకు, గిరిజనులకు మాత్రమే సహాయం చేయకుండా అందరికి బేక్‌వర్డు క్లాసు వారికి. ఎకనామికల్లీ బేక్‌వర్డు క్లాసుల వారికి కూడా సహాయం చేయాలనే విషయం గమనించవలసి యున్నది. కార్మికులు, ఇండస్ట్రియల్ లేబర్, వ్యవసాయ కూలీలు అందరూ కూడా బేక్‌వర్డు క్లాసుల క్రిందకే వస్తారు. గౌరవ సభ్యులు అందరూ బాధ్యత కలిగినవారు ప్రభుత్వం ఉంది.అందరూ దానిగురించి ఆలోచన చేయాలి.హరిజనులకు గిరిజనులకు సహాయం చేయవద్దని కాదు. వాళ్ళకు చేస్తూ ఈ బేక్‌వర్డుక్లాసులకు, ఎకనామికల్లీ బేక్‌వర్డు క్లాసులకు కూడా సహాయం చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయాలు గుర్తించుకొని, కాలనీలు దూరంగా కట్టడం విషయం కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ వారు మళ్ళీ ఒకసారి పునరాలోచన చేయాలని కోరుతున్నాను. యీ హౌసింగ్ కాలనీ క్రింద కనీసం లక్ష ఇళ్ళన్నా ప్రతి సంవత్సరం కట్టాలనే ఒక టార్గెట్ ఫిక్సు చేసుకుంటే తప్ప మనం ఈ సమస్యను పరిష్కరించలేమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రాపురం):—అధ్యక్షా, నేను అసలు నా లైఫ్‌లో ఇటువంటి పరిస్థితి ఎసెంబ్లీలో ఉంటుందంటే నామినేషన్ పెట్టి ఎన్నిక అయ్యేవాణ్ణి కాదు. ప్రతివారు చదువుకున్నా, చదువుకోక పోయినా, అనుభవం ఉన్నా లేకపోయినా వస్తున్నారు. పూర్వం ఒక కోడలు బిచ్చం వేస్తుంటే అత్త ఆమెను వెనక్కు పిలిచి ఇప్పుడు పట్టుకొని వెళ్ళి వేయి అందిట. సీనియర్ మెంబర్లు ఉండవచ్చు, మేధావులు ఉండవచ్చు, కొత్తగా వచ్చిన వారికి కూడా ట్రయినింగు ఇచ్చి, ఇక్కడ ఉండే భాష, పద్ధతులు అవీ నేర్చుకునేలాగా అందరుకూడా చేయాలి. మేమంతా ఒక్కళ్ళమే మాట్లాడుతాము మిగతా వారికి అవకాశం లేదు అంటే ఎలా? లేదా ఇంత చదువు ఉండాలి అప్పుడు ఎసంబ్లీకి రావాలి అని చట్టం పాసు చేస్తే అప్పుడు మాలాంటి వారు తగ్గిపోతారు. మనకు ఎన్నో స్కీములు ఉన్నాయి.

ప్రయోజన ఓటింగు పెట్టి 30 సంవత్సరాలు అయింది. శరీరాన్ని ఒక్కచోటే బాగు చేస్తే లాభం లేదు. మొత్తం శరీరం అంతా క్లీన్ చేసి శుద్ధి చేయాలి. 30 సంవత్సరాల క్రితం ప్రయోజన ఓటింగు వచ్చినప్పుడు అందరికి తిండి, బట్ట, ఇళ్లు వస్తాయని భజనలు పండగలు చేశారు. ఇవ్వాళ ఏ దేవాలయానికి వెళ్ళినా, వంద పళ్ళు తీసుకు వెళితే, గేటు దగ్గిర వాడికి 50 పళ్ళు, తరువాత వాడికి 25, తరువాత పూజారి స్నేహితుడికి పన్నెండున్నర, తరువాత వాడికి 6 చివరికి దేవుడి దగ్గిరకు వచ్చేటప్పటికి ఒక పండు కాదు కదా సగం పండు కూడా మిగలడం లేదు. అలాగే బలహీన వర్గాల వారికి, బీదవారికి మన ప్రభుత్వం ఏమి చేసినా, ఏ చట్టము చేసినా, ఏ బిల్లు పెట్టినా అంచెలవారిగా క్రిందికి వెళ్ళిపోతున్నది. మనం హౌసింగు బోర్డు పెట్టినా, ఏ రకమైన సహాయం చేసినా, ఎన్ని రకాల అప్పులు ఇచ్చినా ఒక పిల్లవాడి చేతిలో ఉన్న వస్తువును గద్ద తన్నుకు పోయినట్లుగా ఇప్పుడు ఈ పెద్ద వాళ్లు ఆ బలహీన వర్గాల వారికి ప్రభుత్వం ఏ ఉపకారం చేసినా తన్నుకుపోతు న్నారు. ఒక ఎకరం ఉన్నవాడు 30 ఎకరాలు, లక్ష ఉన్నవాడు 30 లక్షలు ఉన్న ఆసాములుగా మారిపోయారు. ప్రభుత్వం పేదవారికి చేస్తున్న సహాయాన్ని ఎంతో కొంతం ఈ పెద్దవారు దోచేస్తున్నారు. కష్టపడి రూ. 5 కూలీ తెచ్చుకుంటే వాడు ఇంటికి పట్టుకు వెళ్లేది ఒక రూపాయే. పల్లెటూర్లలో పేదవారికి కొన్ని వ్యాధులు ఉన్నాయి. దురాక్రమణ వడ్డీ. ఒక చిన్న పాత్ర తాకట్టు పెట్టుకుంటే 5 రూ.లకు ఒక రూపాయి వడ్డీ. సైకిలు తాకట్టు పెట్టుకుంటే నెలకు వంద రూ.లకు 25 రూ.లు వడ్డీ. ఇది నగ్న సత్యం. బలహీనవర్గాలవారు, పేదవారు బదులు అడిగితే వంద రూ.లకు ఒక పంట పండాక బస్తా వడ్డీ యివ్వాలి. 8 మాసాలలో పంట వస్తుంది. దానికి ఒక బస్తా వడ్డీ. ఇటువంటి దారుణముగా వసూలు చేసేవారికి వత్తాసు ఈ పోలీసు డిపార్టుమెంటు. రెండో వ్యాధి బ్రాకెట్టు. బ్రాకెట్టు ఒక చిత్రం. ఆ బ్రాకెట్టు పేదవారిని ఎంత ధ్వంసం చేస్తున్నాదో చెప్ప లేము. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 5 సంవత్సరాల క్రితం ఒక ఆసామి ఒక రూపాయికి బ్రాకెటు కంపెనీలో పనిచేస్తూ 5 మైళ్ళు నడిచి వెళ్ళేవాడు. ఆయన ఇవ్వాళ్ళ రెండు కార్లు, మేడలతో ఉన్నాడు. ఎవరన్నా ఏ ఎకరము భూమి కొనడానికి వచ్చినా ఇతనే కొనేస్తున్నాడు. ఆ ప్రక్కనే బి.ఎస్‌సి. పాసుఅయిన వాడు ఒకడు ఉన్నాడు. అతనికి ఇద్దరు బిడ్డలు. ఉద్యోగం లేదు పల్లెటూర్లలో ఉన్న ఈ దురాక్రమాలను బ్రాకెట్లను, దురాక్రమ వడ్డీలను. పూర్తిగా రద్దు చేస్తే తప్ప ఏ బిల్లు పెట్టినా లాభం లేదు. ఇక్కడ మనము వాదించుకుంటూ ఉంటాము. మన వాదన, పలుంకాతనం ఇక్కడ కాకుండా అందరూ గ్రామాలకు వెళ్ళి గ్రామాలలో ఉన్నటువంటి దురాక్రమదారులన్న తిష్ట పెట్టి ఎక్కడికక్కడ ఖండించి ఎక్కడైతే వారు పేదవారిని దోచుకుంటున్నారో వాటిని రూపుమాపుతే తప్ప ప్రయోజనం లేదు. బలహీన వర్గాలకు ఇళ్ళ స్థలాలు, హౌసింగు బోర్డు, మనకు కావలసిన న్యాయం 30 సంవత్సరాలుగా చేయలేని పనులు ఎన్నో ఉన్నాయి. పెద్దవారు పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు కూడా లేకుండా చేసి వాళ్ళ చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. పేదవాళ్ళకు లక్ష ఇళ్లు కడతానని ఇప్పుడు ఒక స్కీము పెట్టినారు

అన్నిటిలోకి పోకుండా ప్రతి గ్రామములోను ఉన్న హరిజనులకు, పేదవారికి 5 సెంట్లు భూమిని ఇవ్వడానికి మొట్టమొదట ప్రపోజలు చేసి దానిని యుద్ధ ప్రాతిపదిక మీద అమలుపరచి మన రాష్ట్రములో ఏ పేదవాడు ఇళ్ళ స్థలము లేకుండా ఉండకుండా చూడాలి. దీనికొరకు బలమైన బడ్జెటు కావాలి. అది మీకు అంకదు. అందుచేత మీరు ఏమి చేయాలంటే ఒక సమితి ఏరియాలో గాని, ఒక నియోజక వర్గములో ఉన్న భూస్వాముల ఆక్రమణలో ఉన్న బంజరు భూములు తీసుకోవాలి. వీటి విషయంలో ప్రతి చోట తగివుగా ఉంది ఈవేళ 20 ఎకరాలు ఉన్న భూస్వామి కలుపుకున్న 50 సెంట్ల బంజరు విడదీస్తే మరునాటికి మరల కలుపుకుంటున్నాడు. ఏది పెట్టుకున్నా ప్రభుత్వ సిబ్బంది ఒక్కటి కూడా నెరవేర్చలేక పోతోంది. అందుచేత ప్రతి నియోజక వర్గములోను అక్కడి యమ్.ఎల్.ఏ. సమితి బి.డి.వో, తహసిల్దారు, బలహీనవర్గాల తరఫున ఒక ప్రతినిధి మెంబర్లుగా ఉండి ప్రతి గ్రామానికి వెళ్ళి ఆ గ్రామములో ఉన్నటువంటి బంజరులను విడదీసి పల్లపు భూమి అయితే ఊడ్చుకోడానికి మెరకభూమయితే ఇళ్ల స్థలాలకు కేటాయించి అక్కడ కావలసిన రహదారి సౌకర్యములు, నీరు రావడానికి, నీరు పోవడానికి ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలి, నేను చెప్పినట్లుగా ఒక కమిటీని వేసి అటువంటి మార్గములో చేస్తే ఈ ఇళ్లస్థలాల సమస్య చాల వరకు తీరి పోతుంది. మనము ఇంకా ఎన్నో చట్టాలు తెచ్చాము. కట్నాల చట్టము కూడ ఉంది. కాని కట్నాలు ఎవరెవరి దగ్గరకు పోతున్నాయి అన్నది కూడా చూడాలని మనవి చేస్తున్నాను. 12-20 p.m.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, మిత్రుడు జనార్ధనరెడ్డి పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఇప్పుడు ఉన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా మన రాష్ట్రములోని మెట్ట ప్రాంతాలలోని పరిస్థితేమో తెలియదు గాని సముద్ర ప్రాంతము, మునిగిపోయిన ప్రాంతాలలో పరిస్థితి చూస్తే ఈ ఇళ్ల స్థలాల సమస్య చాలా భయంకరముగా ఉంది. ప్రభుత్వము కొంత ఆలోచన చేసి కొన్ని వర్గాలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారు. ఇప్పుడు మిత్రులు వెంకట్రావుగారు చెప్పారు. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో 10 కోట్ల రూపాయలు యల్.ఐ.సి నుంచి తీసుకు వచ్చి ఇళ్లు కట్టారు. ఒక్కటి కూడా నివాసయోగ్యంగా లేదు. దానిని బట్టి ఆ ఇళ్లు సక్రమంగా కట్టలేదని తెలిసిపోతోంది. అయితే ఇంగ్లండులో ఇటీవల లేబర్ పార్టీ ప్రభుత్వము అధికారములో ఉండగా వారు ఒక హౌసింగు స్కీము ఒక విశాల ప్రాతిపదిక మీద తీసుకొని వారు అక్కడ ఇళ్లు కట్టించారు. మరి రష్యాలో కూడా వారు ఒక కార్యక్రమం ప్రారంభించి ఇళ్లు కట్టుకున్నారు. తరువాత వారు ఇటీవలనే ఒక రూము సెటిల్‌మెంటు వారికి రెండు రూముల సెటిల్‌మెంటు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి ఒక లక్ష ఇళ్లు కట్టాలి అంటే దానికి ఒక ప్లాను వేసుకొని ఇళ్లు కట్టించవలసినదే. ఇక్కడ మరీ శోచనీయమైన పరిస్థితి ఏమిటంటే ప్రభుత్వము తన దగ్గర డబ్బు లేకపోయినా ఒక చౌకబారు పద్ధతిలో ఇతరుల భూములు తీసుకొని ఆ భూములన్నిటినీ కూడ వారికి గ్రామాలలో ఇళ్ల స్థలాలకు ఇస్తున్నారు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నేను అనేకసార్లు చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఇటీవల విజయవాడ వచ్చినప్పుడు చెప్పాను. మంత్రి రంగారావుగారికి కూడా చెప్పాము. మీరు ఇళ్ళ స్థలాలు ఇచ్చే కార్యక్రమము ఒకటి పెట్టినారు కాని ఈ ఇళ్ల స్థలాలలో వారు ఇళ్లు ఎలాగ కట్టుకుంటారు అన్నది ఆలోచించలేదు. ఏ విధంగా భూములు లెవెల్ చేసుకొని వారు ఇళ్లు కట్టుకోవాలి అనేటటువంటి దానికి ప్రభుత్వము దగ్గర ఏమీ ఫాలోఅప్ ఏమీను లేదు. ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సోషల్ డిమాండు ఉంది కాబట్టి ఇళ్ళ స్థలాలు ఇస్తున్నారు. ఆ ఇస్తున్నది కూడా 3, 4 అడుగుల లోతు మునిగిన భూములు ఇళ్లస్థలం క్రింద ఇస్తున్నారు. ప్రభుత్వము వారు 10 సంవత్సరాలనుంచి ఇళ్ళ స్థలాల క్రింద హరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి, పేద వారికి ఇచ్చిన భూములు ఇంతవరకు ఎంతమంది వాటిని ఆక్రమించుకున్నారు? భూములు లెవెల్ చేసి ఇళ్లు ఎంతమంది వేసుకున్నారు అన్నది ప్రభుత్వము వారు సభముందు వివరాలు పెడితే తెలుస్తుంది. అందులోనే అంతా తెలిసిపోతుంది. మనము చేసే పని కేవలం ప్రచారం కోసము ఇళ్ళ స్థలాలు ఇస్తున్నాము అనేలా ఉండకూడదు. ఇళ్ళ స్థలాలు కేటాయించినా ఆక్రమించుకోవడం మాత్రం జరగడం లేదు. ఇది ఒక గెడ్డా ప్రాంతములోనే కాక తిరువూరు, నందిగామ, నూజివీడు తాలూకాలలో కూడా ఎవరూ ఆక్రమించుకోవడం లేదు. అంతా ఎందుకు, మా గ్రామం సంగతి చెపుతాను. మేము మా గ్రామములో 3 ఎకరాల భూమి హరిజనులకు ఇళ్లస్థలాలుగా ఇప్పించాము. ఈరోజుకు కూడా వారు పోయి ఇళ్లు వేసుకోలేదు. ఎందుకంటే వారికి ఇళ్ళు కట్టుకొనే దానికి శక్తి లేదు. మేము రోజు కూలీలము, మేము ఇళ్ళు ఎలా కట్టుకుంటామని వారు అడుగుతున్నారు. కాబట్టి దీనికి ప్రభుత్వము ఇది అనధికార తీర్మానమయినా ఈ కార్యక్రమము ఏ విధంగా ప్రారంభించాలి అన్నది ఆలోచించాలి. పోనీ లక్ష ఇళ్లు కాకపోతే 20 వేలు కాని 10 వేలు కాని ఒక ప్రయారిటీ పద్ధతిగా చేయండి. కేవలం ఉచితంగా ఇళ్లు కట్టించాలి అన్న పద్ధతి కూడా మంచిది కాదు. ఉచితంగా ఇళ్ళు కట్టించే పద్ధతి మనము 10 కోట్ల రూపాయలు తీసుకువచ్చి ఎలా చేశామో అలాగే అవుతుంది. కాబట్టి ఆ పద్ధతి కాదు. ఏదో ఒక పద్ధతిన ప్రతి గ్రామములోను ఒక హౌసింగు సొసైటీ పెట్టి దానికి వనరులు చేకూర్చి ఆ పద్ధతిగా చేస్తే యీ సమస్య తీరుతుంది. ఈ సమస్య చిన్నది కాదు. ఈ ఇళ్ళ స్థలాల సమస్య జరుగుతున్నకొద్దీ తీవ్రరూపం దాలుస్తున్నది. కాబట్టి ప్రభుత్వమువారు ఈ తీర్మానాన్ని ఆమోదించాలి. లక్ష ఇళ్లు కాకపోయినా ఎన్ని ఇళ్ళు కట్టడానికి ప్రభుత్వానికి శక్తి వుంటుందో చెప్పి ఈ సమస్యను పరిష్కారము చేస్తే బాగా ఉంటుందని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను,

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, మన ప్రభుత్వము చేస్తున్నటువంటి కార్యక్రమాలలో గ్రామసీమలలో కొద్దో గొప్పో ఇళ్ళ జాగాలు ఇస్తున్నారు అన్న మాట వాస్తవమే. అయితే ఈవేళ పరిస్థితులలో దీనిని తీసుకుంటే మొత్తముగా

ఇది సంతృప్తి ఏమాత్రము కల్గించడము లేదు. ఏదో అక్కడక్కడ కొద్దికొద్దిగా ఇళ్ళ స్థలాలు యిస్తున్నారు. అయితే ఈ యిస్తున్నటువంటి జాగాలు మనము ఎంత వరకు యిచ్చాము, ఎంతమంది ఇళ్ళు కట్టుకున్నారు అనేటటువంటి వివరాలు లెక్కలు తీసుకుంటే చాలాచాలా తక్కువని నా ఉద్దేశము. అది సభముందు పెడితే చాలా ఉపయోగకరమని నేను నమ్ముతున్నాను. చాలాచోట్ల మనము జాగాలు యిచ్చి సంతృప్తిపడి ఊరుకుంటే ఉపయోగము లేదు. దీనివలన ఏమీ ఉపయోగం లేదనికూడా మన అనుభవము చెపుతోంది. దాదాపు ప్రతి నియోజకవర్గములోనూ 12-30 p.m. ఇచ్చిన ఇళ్లస్థలాల విషయం తీసుకొంటే మనకు తెలుస్తుంది. ఇంతకు ముందు ఎల్.ఐ.సి. నుంచి 10 కోట్ల రూపాయలు తీసుకువచ్చి కట్టిన ఇళ్లు వాసయోగ్యంగా లేవు. ఆ డబ్బుతోనే ప్రభుత్వమువారు ఇల్లు కట్టించారు తప్ప అదనముగా కట్టించడానికి సంసిద్ధము కావడం జరగలేదనేటువంటిది స్పష్టమవుతోంది. ఇప్పటి బడ్జెటులోకూడా దీనికి కావలసినటువంటి వనరులు ఏమాత్రముకూడా ఏరకంగాను సమకూర్చ లేదనేటువంటిది తెలుస్తోంది. ఇప్పుడు ఒకవేళ ఎక్కడయినా చిన్న పూరిళ్లు వేసుకున్నప్పటికీ ఏ విశాఖపట్టణం లాంటి చోటయితే వేసవి కాలములో కాలిపోవడమో లేక వర్షాలకు పడిపోవడమో జరుగుతుంది. అనేక కొత్త జాగాలలో వేసుకొన్న ఇళ్ళుకూడా యిలాగే పోతున్నాయి. ఈ పరిస్థితులలో దీనియొక్క మాగ్నిట్యూడ్ మన ప్రభుత్వము సరిగా ఆలోచించడము లేదని నేను నమ్ముతున్నాను. అట్లా కాకుండా ఆక్రమించుకొన్న జాగాలలో కుటుంబాల వారు సరయిన ఇళ్ళు కట్టుకోనేదానికి సత్వరమైన చర్యలు లేక స్కీము కూడా ప్రభుత్వము దగ్గర యేమీ కనిపించడము లేదు. కేరళలో ఒక ఎక్స్‌పెర్‌మెంటుగా ఇళ్ళు కట్టారు. వారు మేము ఒక లక్ష ఇళ్ళు కడతామని చెప్పారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలందరిని సమాయత్తము చేసి ఉత్తేజపరచారు. ఆ రాష్ట్రప్రభుత్వమువారు చాలా శ్రద్ధ తీసుకొని ఇంజనీర్ల పర్యవేక్షణలో మొత్తము ప్రజలందరిచేత ఎవరి ఇళ్ళు వారే కట్టుకొనేలా చాలా కార్యక్రమాలు చేపట్టారు. ఆ అనుభవానికి వారు శ్రమదానము తీసుకున్నారు. కేవలం ఇళ్ళస్థలాలు ఇచ్చాము అని సంతృప్తిపడకుండా మీరుకూడా అటువంటి స్కీములు తీసుకొని ప్రజలను ఉత్తేజపరచి ఎంతవరకు వీలవుతుందో అంతవరకు వారిని ఇన్‌వాల్వ్ చేసి వారందరియొక్క శ్రమదానము తీసుకొని ఇళ్ళు కట్టించేలా చూడాలేతప్ప ఊరికే ఇళ్ళ స్థలాలు కేటాయించామంటే లాభంలేదు. ఈ మధ్య రోడ్లు మొదలైన ఎమినిటీసు కల్పించడానికి ఎక్స్‌పెర్‌మెంటల్‌గా ప్రయత్నం చేస్తున్నారు. ఇళ్ళు కట్టుకొనేదానికి ఇళ్ళ స్థలాలు తీసుకున్నవారికి శక్తి ఉన్నదా లేదా అన్నది మనకు స్పష్టముగా తెలుసు. అందువల్ల మన రాష్ట్రములో కూడా మనము ఎక్కడయితే ఇళ్ళ జాగాలు ఇచ్చామో అక్కడల్లా ఇళ్ళు కట్టే దానికి ప్రజలందరిని ఉత్తేజపరచి వారి శ్రమదానము తీసుకొని అందుకు సంసిద్ధము అయ్యేచోట్ల వనరులు ఏర్పాటుచేసి - బ్యాంకులద్వారా కానివ్వండి లేక హడ్కో ద్వారా లేక ఇతర స్కీములద్వారా కానివ్వండి - మొత్తముపైన ఇళ్ళు కట్టుకో డానికి కావలసిన ఏర్పాట్లు మనము చేయాలేతప్ప ఇళ్ళస్థలాలు ఇచ్చినందువల్ల ఏమాత్రము ప్రయోజనము లేదని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :—అధ్యక్షా, ఈ నాడు వ్యవసాయ కార్మికులకు, పరిశ్రమల కార్మికులకు, బలహీనవర్గాల వారికోసం ప్రభుత్వం తక్కువ ధరకు ప్రతి సంవత్సరము ఒక లక్ష ఇళ్ళకు తక్కువ కాకుండా నిర్మించాలని ప్రవేశపెట్టినటువంటి అనధికార తీర్మానం ఏదయితే ఉందో, ఆ విషయం ప్రభుత్వ దృష్టిలో ఇంతకుముందే ఉన్నది, ఈ కార్యక్రమం చేపట్టడానికి సంబంధించినటువంటి కార్యక్రమములు తీసుకోడానికి ప్రయత్నములు జరుగుతున్నాయి అనేటటువంటిది ఈ సభలోనే మొన్న మన ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని అతి త్వరలో అమలుపరచడానికి కావలసినటువంటి అవసరం ఎంతో ఉన్నదని చెప్పడానికి ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులను, అవసరాలను వివరించవలసిన బాధ్యత నాకు ఉంది అనుకుంటున్నాను. అయితే ఇళ్ళస్థలాల పంపిణీలో చాలా అవకతవకలు జరుగుతున్నవి. ఇళ్ళ స్థలాలకు సర్టిఫికేట్లు ఇవ్వడము మరి పొజెషను ఇవ్వకుండా ఉండడము, ఇళ్ళ స్థలాలు ఇచ్చిన ఓనర్సుకు కాంపెన్సేషను ఇవ్వక పోవడం వల్ల తిరిగి భూస్వాములు తమ భూములు స్వాధీనం చేసుకోవడం మొదలైనవి జరుగుతుండడంవల్ల ఏ ఉద్దేశముతో ప్రభుత్వమువారు ఈ ఇళ్ళ స్థలాలను హరిజనులకు, బలహీన వర్గాలకు కేటాయించారో ఆ ఉద్దేశం నెరవేరడం లేదు. కొంతమంది అవకాశవాదులు హరిజనులకు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరక్కుండా అడ్డుపడేవారు వున్నారు. మరి నా నియోజకవర్గములో వున్న నాగారమ్ అనే గ్రామములో ఉన్నటువంటి 50 మంది హరిజనులకు ఇళ్ళ స్థలాలకు భూమి కేటాయిస్తే ఆ స్థలము భూస్వామి అక్కడ వున్న హరిజనులకు 8 వేలు, 5 వేల రూపాయల కంటే ఆదాయము ఎక్కువ ఉందని ఆపుచేయించిన సందర్భాలు ఉన్నాయి. ఎక్కడయితే ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వంవారు భూమిని తీసుకుంటున్నారో అక్కడ భూస్వాములు తమ వద్ద ప్రభుత్వం పూర్తి భూమి కొనకపోతే వారు కోర్టులకు పోయి స్టే ఆర్డర్లు తీసుకువచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. నా నియోజకవర్గం రంగయ్యపల్లి అనే గ్రామములో హరిజనులకు కేటాయించిన ఇళ్ళ స్థలాలు ఏవయితే ఉన్నాయో వాటికి సంబంధించిన ఓనరు తనదగ్గర ఉన్నటువంటి చెరువు లోపల అనుకొని ఉన్నటువంటి భూమినికూడా ప్రభుత్వము కొనలేదని కోర్టుకు పోయి దానిమీద స్టే ఆర్డర్లు తెచ్చిన సందర్భాలు వున్నవి. ఈ విధమైనటువంటి పరిస్థితులలో హరిజనులకు ఇళ్ళ స్థలాలు కేటాయించినందువల్ల ఉపయోగము లేదు. అవి ఎంతవరకు అమలు జరుగుతున్నవి అన్నది ప్రభుత్వము పరిశీలించి, అమలు జరక్కపోవడానికి కారణాలు ఏమిటి దానికి బాధ్యులు ఎవరు అని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం చాలా అవసరమని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇదివరకు గత ప్రభుత్వం ఎల్.ఐ.సి. స్కీము క్రింద 1800 రూపాయలు చొప్పున ఇళ్ళు కట్టించారు, ఇప్పటికి వాటిలో ఎవరూ చేరలేదు. నా నియోజకవర్గములో చల్లగరిగ అనే గ్రామములో కట్టించిన ఇళ్ళను ఒక్కరుకూడా ఆక్రమించుకోలేదు. అవి ఎందుకు కట్టబడ్డాయో మరి ఎవరు ఉండడానికో తెలియదు, అవి అసలు

మనుష్యులు ఉండడానికి లాభం లేదు. ఇంత డబ్బు వ్యయము చేసి గత ప్రభుత్వం చేసిన తప్పును సవరించుకోటానికే కాబోలు అప్పు రూపంగా ఇచ్చిన దానిని తిరిగి ప్రభుత్వం ప్రజల ముందుకు ఎట్లా వెళ్ళి అడగాలనే కాబోలు దానిని మాఫ్ చేశారు అనిపిస్తున్నది. ఈ ఇళ్లు నిజముగా వ్యవసాయ కార్మికులు, పల్లెప్రజలు ఉండడానికి ఒక రూము కడితే వాటిలో వ్యవసాయ కార్మికులు వారి వ్యవసాయ పనిముట్లతో, సంసారముతో ఎట్లా వుంటారు, ఎందుకు ఈ ఇళ్లు కట్టించబడ్డాయో అర్థము కావడం లేదు. ఉన్న కొద్దిమంది తమ ఇళ్ళు రిపేర్ చేయించుకొనేదానికి కూడా అనుకూలముగా లేవు. అవి కట్టించిన రెండు నెలలకే క్రాక్స్ ఏర్పడ్డాయి. నా నియోజక వర్గములో తిరుమలాపూర్ గ్రామములో ఈ ఎల్.ఐ.సి. స్కీము క్రింద కట్టించి క్వార్టర్సు బీటలు పడిపోతున్నాయి. వాటిని రిపేర్ చేసుకొనే పరిస్థితిలో అందులో ఉన్నవారు లేరు. హరిజనులకోసమని ఇదివరకు కట్టిన ఈ ఇళ్ళు ఊరికి దూరంగా కట్టబడ్డాయి. ఇప్పుడు యీ ప్రభుత్వము ఊరికి దగ్గరలో, ఊరి మధ్యలో ఇళ్ళు కట్టించే ఉద్దేశములో ఉన్నట్లుగా అర్థమవుతోంది. అటువంటి సందర్భాలలో ఊరి మధ్య గ్రామకంఠము భూములు హరిజనులకు కేటాయింపు జరగాలనేటటువంటిది ఉన్నది. మరి అటువంటి గ్రామకంఠము భూములు హరిజనులకు కేటాయించినప్పుడు అక్కడి భూస్వాములు, దొరలు పెత్తందార్లు ఆ భూములు అక్రమించుకొని హరిజనులకు దక్కకుండా చేస్తున్నారు. దానికి ఉదాహరణంగా వరంగల్ జిల్లాలోని వంగపాడు గ్రామానికిచెందిన దోమ లింగయ్య, కొంతమంది హరిజనులు భూమిని అక్రమించుకుంటే అక్కడి పోలీసు పటేల్ తనకు ఆ భూమిని దానము ఇచ్చాడని చెప్పి ఒక నెపముపెట్టి ఆ భూమి అక్రమించుకొన్నారు. దాని విషయంలో కలక్టరుకు అపీలు చేసుకుంటే దాని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. కాని రెండు సంవత్సరాలయినా ఇప్పటికి కూడా ఆ భూమి అతనికి స్వాధీనము కాలేదు. ఇది చాలా విచారకరం. హరిజనులకు సేవ జరుగుతున్నదని, మేలు జరుగుతున్నదని చెపుతూ మరి ఈ విధంగా వారికి చెందనీయకుండా ఉంటే వారు నిరాశ, నిస్పృహలకులోను కావలసి ఉంటుందని మనవి చేస్తున్నాను ఈ అర్బన్‌లాండు సీలింగువల్ల అర్బన్ ఏరియాలో ఉన్నటువంటి హరిజనులకు ఇళ్ళస్థలాలు దొరక్కుండా ఉన్నవి. ఈ అర్బన్ లాండు సీలింగు జి. వో. ప్రకారం ఒక క్లాజు ఉన్నది. దానిప్రకారం లాండు ఓనరే వీకర్ సెక్షన్సుకి లాండు ఎలాంటుమెంటు చేయవచ్చును. దీనిని అవకాశంగా తీసుకొని కొందరు లోలోపల అమ్మకంపెట్టి వాటిని ప్లాట్సు క్రింద చేసి ఇవ్వడం జరుగుతున్నది. మరి ఇటువంటి అవకతవకలు లోలోపల అమ్మకాలు తీసివేసి అర్బన్ లాండు కూడా హరిజనులకు సరిగా పంచాలని మనవి చేస్తున్నాను. దీనికి ఉదాహరణగా ఒకటి చెపుతాను. వరంగల్ ఎక్బాంపూర్‌లో అహ్మద్ అనే ఆయన ఉన్నాడు. ఆయనకు చాలా ఎకరాల భూమి ఉంది. దానిమీద హరిజనులు కొంతమంది గవర్నమెంటుకు తనకు ఆ భూమి ఇవ్వాలని అపీలు చేసుకుంటే ఆయన వాటిని లోలోపలే అమ్ముకున్నాడు. కాబట్టి హరిజనులకు నిజముగా ఇళ్లస్థలాలు కేటాయించాలి అన్నప్పుడు ఇటువంటి అవకతవకలు లేకుండా కేటాయించాలని ఈ విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని చేపట్టి

అది అమలు జరిగేలా చూడాలని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా హరిజనులకు, వెనుకబడిన వర్గాలవారికి, పేదవారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి అన్నప్పుడు దీనికి ఒక స్కీముగాని ప్లానుగాని వేసి అది సక్రమంగా అమలుజరిగేలా చూడాలే కాని ఏదో రికార్డులో చూపించే విధముగా, ఏదో అమలు చేయాలనే ధోరణిలో చేయకూడదని మనవి చేస్తున్నాను. ఈనాటి పరిస్థితులు, అవసరాలు చూస్తే ఇళ్లు లేకపోతే చాలా కష్టం. కూడు గుడ్డ, నీడ అన్నవి మనిషికి ముఖ్యం. వీలయిన ఇళ్ళు తప్పనిసరిగా కావాలి. అందువల్ల ఈనాడు హరిజనులకు కేవలం ఇళ్ల స్థలాలు కేటాయిస్తే సరిపోదు. వాటిలో గృహాలు నిర్మించే కార్యక్రమాలు చేపట్టడానికి ఈ ప్రభుత్వము ఏ మాత్రము వెనుకాడకూడదని దానికి సరయిన కార్యక్రమాన్ని చేపట్టగలదని నేను ప్రభుత్వానికి తమద్వారా మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా నమస్కారములు తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

12-40 p.m. శ్రీ కె.వి. సిద్దయ్య :—అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య, ఇంతకు ముందు మిత్రులు జనార్దన రెడ్డిగారు చెప్పినట్లుగా నూటికి 80 మంది వున్న హరిజనులు మొదలయిన బలహీనవర్గాలకు సంబంధించిన సమస్య అధ్యక్షా. మన మిత్రులు యింతకుముందు చెప్పినట్లుగా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలను ప్రాథమిక అవసరాలయిన తిండి, బట్ట, గృహావసతి కలుగుతుందనే వుద్దేశంతో ఆ నాడు ఆ పోరాటంలో ఎంతో తీవ్రంగా పాల్గొనడం జరిగింది, కాని, స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల తరువాత కూడా, యింకనూ ఇళ్లు లేకుండా, కనీసం ఇళ్ల జాగా కూడా లేకుండ మన దేశంలో, మన రాష్ట్రంలో అనేక లక్షల మంది పేదలు వుండడం చాలా విచారింపవలసిన విషయం. పట్టణాలలో కొత్త కొత్తగా ఎన్నో భవనాల నిర్మాణం జరుగుతూ వుంటే గ్రామాలలో వున్న ఇళ్లు నానాటికి కూలిపోయే పరిస్థితిలో వుండడం చాలా విచారకరం, ఈనాడు గ్రామ సీమలలో హరిజనులుగాని యితర పేద వర్గాలకు సంబంధించిన వారుగాని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారుగాని కనీస నివాసయోగ్యమైన గృహాలు లేకుండా వున్నారని చెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదు, గ్రామసీమలలో వున్న ఇళ్లుకూడా చాలా యిరుకుగా, వాసయోగ్యంగాని విధంగా, వరుపుతోకూడి, దుర్వాసనతో దుర్గంధంతో నిండిన వాతావరణలో వారు నివశిస్తున్నారు. ఇది అందరికి తెలుసు, నూటికి 80 మందికి పైగా యిప్పటికి యిటువంటి పరిస్థితిలో వుండడం చాలా దురదృష్టకరం, ఈ 30 సంవత్సరాలు పేదలకు గృహవసతి కల్పించడంలో యీ ప్రభుత్వాలు విఫలమయినాయని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఉదాహరణకు ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎనిమిదిన్నర లక్షల హరిజనులకు ఇళ్ల జాగాలు యిస్తే యీ ఎనిమిదిన్నర లక్షలలో యాభై వేలమందికి మాత్రమే రెండున్నర కోట్లతో గృహాలు నిర్మించడం జరిగింది. ఆ యాభై వేల గృహాలలో 20 వేల గృహాలలో మాత్రమే వారు నివశిస్తున్నారు. మిగతా 60 వేల గృహాలు కూలిపోయే పరిస్థితిలో వుండడం చాలా విచారకరమైన విషయం. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం జరిగింది. నిరుపేదలకు వసతి కల్పించేందుకు

ఉద్దేశించిన సొమ్ము యీ విధంగా దుర్వినియోగం చేయడం అన్యాయం: ఇట్లా దుర్వినియోగంకాకుండా చూడవలసి వుంది. దీనికి సంబంధించి చర్య తీసుకోవడం చాలా అవసరం

మిత్రులు జనార్ధనరెడ్డిగారు తెచ్చిన యీ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను, మన రాష్ట్రంలోని నిరుపేదలకు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం ఇళ్లు కట్టించి యివ్వడానికి పూనుకోవాలి. ఇదివరలో కాంట్రాక్టర్ల ద్వారా కట్టించి యీ కార్యక్రమంలో విఫలమయినారు కాబట్టి ఆ విధంగా కాకుండా, కొంత వస్తు రూపంలోను కొంత డబ్బు వారికి యిచ్చి ఇళ్లు కట్టుకునేట్లు చేయడం సబబు, కొంత స్థోమత గలవారికి దీర్ఘకాలిక రుణాలు యిచ్చి యిళ్లు కట్టుకొనే పథకాన్ని కూడా చేపట్టవలసిందిగా నేను సూచిస్తున్నాను. ఈ నాడు పట్టణాలలో హౌసింగ్ బోర్డు అన్ని సౌకర్యాలతోను ఇళ్లు నిర్మించి 14 వేలు, 25 వేలు, 36 వేలు యీ విధంగా వేలకు వేలు వెచ్చించి రెండు కోట్ల రూపాయలకు పైగా రుణాలు యిస్తున్నది. ఈవిధంగా దాదాపు 40 వేలు వెచ్చించి ఒక గృహం నిర్మించడం కాకుండా, వెయ్యి, రెండు వేలు, అయిదు వేలు, యీవిధంగా వారికి యిచ్చి పట్టణాలకే దీనిని పరిమితం చేయకుండా పల్లెటూళ్లలో కూడా యీవిధంగా యిచ్చి 40 వేలకు ఒక యిల్లు కాకుండా, నాలుగయిదు వేలకే ఒక గృహం నిర్మింపబడేట్లుగా వారికి రుణం యిచ్చి వారు ఈ విధంగా యిళ్లు కట్టుకునే పద్ధతిలో-పెంకుటిల్లుగాని, ఒక రూముతో మిద్దెగాని వారు వే కొని గృహావసతి కల్పించుకునేట్లు చేయవలసిందిగా నేను సూచిస్తున్నాను. ఈ విధంగా పెద్ద పెద్ద మొత్తాలు కొద్దిమందికే యిచ్చే విధానాన్ని రద్దు చేసి, వెయ్యి నుంచి అయిదు వేల వరకు ఎక్కువమందికి యిచ్చేవిధానాన్ని స్వీకరించాలని నేను ప్రభుత్వానికి సూచిస్తూ. జనార్ధనరెడ్డిగారు తెచ్చిన యీ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ, సభ కూడా ఏకగ్రీవంగా బలపరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ (విశాఖపట్నం-I) :—అధ్యక్షా, ఇల్లు అనేది కనీస అవసరాలలో ఒకటి. ఇంత ముఖ్యమైన సమస్యను సభాదృష్టికి తెచ్చినందుకు మిత్రులు జనార్దనరెడ్డిగారిని అభినందిస్తున్నాను. అయితే, వారు ఒక లక్ష ఇళ్ళు కట్టాలి అన్నారు. ప్రభుత్వం ఏమైనా అనుకుంటుందేమోననే ఐడియంతో వారు యీ అంకెను నిర్ణయించారో, లేక యీ సమస్య యొక్క తీవ్రత వారికి తెలియక యీ విధంగా నిర్ణయించారేమోగాని, ఒక లక్ష ఇళ్ళు కట్టడం వలన తీరే సమస్య కాదిది. ఉదాహరణకు సింగపూర్ వంటి చిన్న ప్రదేశాన్ని తీసుకుంటే, అక్కడ నిమిషానికి ఒక ఇల్లు చొప్పున 3 లక్షల 50 వేలఇళ్ళు సంవత్సరానికి కడితే అక్కడ అందరికీ యీ వసతి ప్రొవైడ్ చేయడానికి వారికి అయిదేళ్ళు పట్టింది. పదికోట్ల వరకు పాపులేషన్ వున్న మనలాంటి పెద్దరాష్ట్రంలో యీ సమస్య తీరాలంటే వీరు చెప్పిన రేటుప్రకారం కడితే 150 ఏళ్ళకుపైగా పడుతుంది. అందువల్ల, దీనివల్ల యీ సమస్య తీరేదికాదు. అయితే కనీసావసరాలు 10—15 ఏళ్ళలో తీరుస్తామని మన ప్రభుత్వం చెబుతున్నది కాబట్టి యింకా పెద్ద ఎత్తున యీ సమస్య పరిష్కారానికి మనం తలపెట్టవలసి వుంది. ఇల్లు అనగానే

హైదరాబాద్‌లో వున్న ఆకాశహర్మ్యాలు జ్ఞాపకం వస్తాయి. కాని, రోడ్డు ప్రక్కన ఏ పంచా లేకుండా, ఎండకూ, వానకూ, తడుస్తున్న మన సోదరులను, చిన్న డబ్బారేకు వేసుకుని జీవిస్తున్న వారు లక్షలమంది వున్నారు. వారికి మేడలూ మిద్దెలూ అక్కర్లేదు. మినిమమ్ ఫెసిలిటీస్—బాత్‌రూం, లెవెట్రీ, ఫైర్ ప్రూఫ్ మెటీరియల్ గల రూఫ్‌తో చిన్న సింపుల్ హౌస్ ప్రొవైడ్ చేస్తేచాలు, దీనికి ఎక్కువ ఖర్చుకాదు. ఒక వెయ్యి రు.లుఅయితే, అందులో 20 పర్సెంట్ ప్రభుత్వం యిస్తే తక్కినది యివ్వడానికి బ్యాంకులు, తదితర ఆర్థికసంస్థలు ముందుకువస్తాయి. ఇదేగాక, ఇంటర్నేషనల్ ఎయిడ్ కూడా మనం యీ ముఖ్యమైన సమస్యను పరిష్కరించడానికి తెచ్చుకోవాలి. అందుకు ప్రయత్నం చేయాలి. మనకు బోలెడంత భూమివుంది. గవర్నమెంట్ లాండ్ వుంది. లాండు సీలింగ్ వలన, అర్బన్ సీలింగ్ వలన వచ్చిన సర్‌ప్లస్ లాండు వుంది. ప్రతి నిరుపేదకు ఖచ్చితంగా వార్‌పుటింగ్‌లో స్థలం యిచ్చే కార్యక్రమం చేపట్టాలి. అలాగే యీ బిల్డింగ్ మెటీరియల్ నేషనలైజ్ చేయడమో, ప్రభుత్వం కంట్రోల్ చేయడమో చేయాలి. కొండలన్నీ ప్రభుత్వానివే. మనవే అయితే, కంట్రాక్టరుకు యిస్తున్నాము. వాడు పగలగొట్టి, త్రవ్వి మన కర్మాగారాలకు మన పోర్టుకు తదితరమైనవాటికి ఎంతో రేటు యిస్తున్నాడు. కాంట్రాక్టర్లను పోషించడానికే యీ పద్ధతి పెట్టినట్లుగా కనబడుతున్నది. బిల్డింగు మెటీరియల్ చాలా ఎసెన్షియల్ కాబట్టి దానిని నేషనలైజ్ చేయడమో, లేక ప్రభుత్వ కంట్రోలులో పెట్టి సరసమైన ధరకు అందజేస్తే యీ సమస్య పరిష్కరించడానికి అవకాశమేర్పడుతుంది. బిల్డింగ్ అనగానే స్లాబ్ ఉండాలని అంటారు. గత నవంబరులో ఉధృత

12-50 p.m. మైన వరదలు వచ్చాయి. ఎన్నో ఇండ్లు విశాఖపట్టణంలో కొట్టుకు పోయాయి. ఎందరో స్వచ్ఛంద సంస్థలవారు వేల కొలది ఇండ్లు కట్టించడానికి ముందుకు వచ్చారు. నిజానికి స్లాబ్ అవసరం లేదు. పెంకుటిల్లు చాలును. స్లాబ్ వేస్తేనే 50 శాతం సబ్సిడీ, లేకపోతే లేదని ప్రభుత్వం ఉత్తరువు. కలెక్టరు రికమెండ్ చేసినప్పటికి ప్రభుత్వం సహాయం చేయలేదు. ఇటువంటి సింపిల్ ఇండ్లు కట్టడానికి ముందుకు వస్తే ప్రజలు కూడా శ్రమదానం చేయడానికి ముందుకు వస్తారు. నలుగురి సహకారం తీసుకుని సంవత్సరానికి 80 లక్షల ఇండ్లు కడితే 10—15 సంవత్సరాలలో సమస్య పరిష్కారం అవుతుంది. కాని లక్ష ఇండ్లు కట్టిస్తుంటే మనం బ్రతికి ఉండగా సమస్య పరిష్కారంకాదు. ఈ మధ్య రు. 200 తీసుకుని జాగాలు ఇచ్చారు. ఇల్లు కట్టుకోమన్నారు. దానితో కాదు. ఎన్నోపాకలవాళ్లు టాప్స్ లేపి కొత్త ఇంటి మీద పెడుతున్నారు. దీనివల్ల పాత ఇల్లు పాడైపోతోంది, కొత్త ఇల్లు తయారు కాదు. ఇది ప్రభుత్వం గుర్తించాలి. దీనికి పరిష్కార మార్గము కనుక్కోవాలి. చాలా పెద్ద సమస్య ఇండివిడ్యుయల్ రెజల్యూషన్ వల్ల పరిష్కారం అయ్యేదికాదు. మిత్రులు చెప్పిన టార్గెట్ చాలదు. I request him to withdraw his resolution and I also request the Government to take it up on a large scale. Thank you.

(Mr. Speaker in the Chair)

శ్రీ సి హెచ్. కాశయ్య :— అధ్యక్షా జనార్ధనరెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మిత్రులు అళ్వారదాసు గారు చెప్పిన సూచనలతో ఏకీభవిస్తున్నాను. ఇటువంటి తీర్మానం ఈ సభలో వచ్చే పరిస్థితి లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే ముందు చర్యలు తీసుకుంటే బాగుండేది. ఈ ప్రభుత్వం ఏర్పడిన మొదటి దశలో ప్రజలకు ఎంతో ఆశ ఉన్నట్లు కనబడింది. పేదవర్గాల కోసం సత్వర చర్యలు తీసుకుని బడ్జెటు కేటాయింపులలో ఎక్కువ భాగం ఇచ్చి పేదవారికి సహాయం దొరుకుతుందనే ఆశ, విశ్వాసం మొదట్లో కనపడ్డాయి. రోజులు గడిచి వారాలు, నెలలు గడచిన తరువాత చూస్తే ఇదంతా పాత పద్ధతులలో ఉన్నట్లుగానే ఉంది. ఈ పోకడ అంతా చూస్తుంటే ప్రజలలో ఆ విశ్వాసం బాగా తగ్గిపోయినట్లు కన్పిస్తుంది. ఈ పరిస్థితిపట్ల నాకు సంతోషంగా లేదు. పాలకపక్షం పట్ల ప్రజలలో విశ్వాసం కోల్పోవడం గురించి ప్రజాస్వామిక వాదిగా నేను ఆనందపడడం లేదు. ఈ రంగంలో ఉన్న మనమందరం ప్రజా సమస్యలను పరిష్కారం చేయడానికి ఈ సమాజంలో అనాదిగా జరుగుతున్న దోపిడీ నుంచి ప్రజలను కాపాడడానికి న్యాయంగా తమ హక్కులను దానిని ప్రజలకు అందించడానికి పాలకపక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మనందరి పట్ల బాధ్యతఉందని నమ్మే వారిలో నేను ఒకణ్ణి. ప్రజలలో విశ్వాసం సన్నగిల్లిన రోజున ప్రభుత్వాలను చట్టాలు పోలీసులు కాపాడజాలవని మనకు ఇప్పుడిప్పుడే అనుభవంలో వస్తున్న మాట. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇందుకు నాయకత్వం వహించవలసిన రాష్ట్ర ప్రభుత్వం సమస్య తీవ్రతను మాత్రమే కాదు, ఆవశ్యకతను కూడా అర్థం చేసుకున్నట్లు కనపడడం లేదు. బడ్జెటు ఎలాట్‌మెంట్సు చూసిన తరువాత ప్రభుత్వంపట్ల ఇంత తీవ్రమైన అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సూచిస్తున్నాను. 50 కోట్లు ఇవ్వండి, 100 కోట్లు ఇవ్వండి అని చెప్పడానికి సిద్ధంగాలేను కాని ఈ సంవత్సరం 10 కోట్లు ఐనా దీనికోసం పేదవారికి ఇళ్ళు కట్టించడానికి కేటాయించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అర్బన్ ఏరియాలలో ఇండ్లు కట్టుకునే వారికి లోన్స్ ఇవ్వడానికి హౌసింగు ఫెడరేషను ఒకటి అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నది. పల్లెటూళ్లలో ఉంటున్న పేదవాడు చేసుకున్న ఖర్మమేమో తెలియదు కాని గ్రామసీమలలో ఉండేవారు ఇళ్లు కట్టుకోడానికి కనీసం అప్పు రూపంలో ఇవ్వడానికి ఏర్పాటు కూడా ప్రభుత్వం చేయలేదు. రూరల్ హౌసింగ్ ఫెడరేషను ఏర్పాటు గురించి మంత్రిగారు హామీ ఇస్తారని, ఇప్పుడేఇస్తారని, నేను ఎదురు చూస్తున్నాను. కనీసం ఇన్ ప్రిన్సిపల్ అంగీకరించినట్లయితే చెప్పాలని కోరుతున్నాను. ఈ సంవత్సరమే పేదవారి ఇళ్ల కోసం కార్యక్రమం టేకప్ చేస్తామని కూడా స్పష్టంగా చెప్పవలసి ఉంది. అది చేయకపోతే సకాలంలో బాధ్యత నిర్వహించిన వారు కాజాలరని భావిస్తున్నాను. ఇండ్ల స్థలాల విషయంలో ఇదివరకు ప్రభుత్వం చేసినకృషి ఒప్పుకోకతప్పదు. గత నాలుగైదు సంవత్సరాలుగా గ్రామాలలో హరిజనులకు వెనుకబడినవారికి ముస్లిములకు అందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రయత్నం వెనుకటి ప్రభుత్వం కొంత చేసిందని ఒప్పుకోక తప్పదు. ఐతే

ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికి బీడులులాగ పడిఉన్నాయి కాని చాలా చోట్ల ఇండ్లు కట్టుకునే ఆర్థిక స్తోమతు వారికి లేకపోయి ది కన్‌సర్వేటివ్ ఫిగర్ అనుకున్నప్పటికి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ప్రజాస్వామ్య యుత శాసన సభ్యునిగా నేను సూచించేది ఏమిటంటే లక్ష ఇండ్లు అయినా ఈ సంవత్సరము కట్టించండి. ఈ కార్యక్రమం కూడా చేయకపోతే నేను ఒకటి స్పష్టంగా చెప్పదలచుకున్నాను గ్రామాలలో ఉన్న ప్రజల ఆలోచనా ధోరణి, ఎంత ఆందోళనకరంగా ఉద్రిక్త పూరితంగా మారుతుందో అర్థం చేసుకోవలసిఉంది. పట్టణాలలోని ప్రజల ఆలోచనా ధోరణి కూడా అర్థము చేసుకోవలసి ఉంది. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే గ్రామాలలో కనబడుతున్న ఇండ్లను ఆక్రమించుకునే శక్తి గ్రామాలలోని పేదవారికి రాలేదేమో కాని పట్టణాలలో మాత్రం పెద్ద భవనాలలో ఉండేవారు, 20 గదులలో భార్యా భర్త ఇద్దరు మాత్రమే ఉండే కుటుంబాలకు చెందిన బంగళాలు వారికి దక్కుతాయని కాని దక్కించుకోగలమనే భ్రమలో ఎవరైనా ఉంటే చాలా పొరపాటు. రాష్ట్ర ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వమైనా ఈ భవనాలను వారికి దక్కించలేరని స్పష్టం చేయదలచుకున్నాను ప్రభుత్వం చేయలేనప్పుడు ప్రజాస్వామ్యంలో పార్టీల పట్ల విశ్వాసం పోయిన తరువాత ప్రజలే ఈ కార్యక్రమానికి పూనుకుంటారని మనవిచేస్తున్నాను. చదువు సంధ్యలు లేని ప్రజలు వెనుకబడి ఉన్నప్పటికి వారి కడుపున పుట్టిన బిడ్డలు చక్కగా చైతన్యవంతంగా ఆలోచిస్తున్నారు. ఈ విషయమై ఆలోచించవలసిన అవసరం చాలా ఉంది. ఈ కార్యక్రమం చేయకపోతే ప్రజలు తమకై తాముగా ఇండ్ల స్థలాలు సంపాదించుకోడమే కాదు, ఇండ్లు కట్టించండి అని దీనాతిదీనంగా యాచించే పరిస్థితి పోయి వారికి వారే కట్టిన ఇండ్లు ఆక్రమించుకునే రోజు వస్తుందని మనవిచేస్తూ ఈ పది కోట్ల డబ్బు ఎక్కడనుంచి వస్తుందనే దానికి ఆర్థికమంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను.

మీరు దీనికోసం ఒక ఫండ్ క్రియేట్ చేయండి. ప్రభుత్వము 5 కోట్లో 10 కోట్లు యివ్వండి. పేదవారి ఇళ్ళ కార్యక్రమంకోసమని ఈ రాష్ట్రములో వున్న రైతులపైన పన్ను వేస్తేవారు యివ్వడానికి సిద్ధముగా వున్నారని మనవి చేస్తున్నాను. గ్రామాలలో పేద వున్నవారికి ఇళ్లు కట్టడానికి ప్రభుత్వము పూనుకుంటే రైతులు కొంత పన్ను క్రింద యిస్తారు. ఉద్యోగులు తమవంతు విరాళము యివ్వడానికి సిద్ధముగా వున్నారు. లక్షలాది ఫ్యాక్టరీ కార్మికులు అంతో ఇంతో తమవంతు నెలసరిగా కంట్రిబ్యూషన్ యివ్వడానికి సిద్ధముగా వున్నారు. ప్రభుత్వ పక్షానికి ఏదో మెజారిటి వుందని ఉదాసీన వైఖరితో వున్నట్లయితే పెద్ద పెద్ద భవనాలలో వుండేవారు అట్లాగే వుండే అవకాశము వుండదు. అవసరమైతే ప్రజల తరఫున నిలబడిన వున్నవి ఆక్రమించుకునే అవసరం వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రాగవరెడ్డి :— అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యము వచ్చి 30 సంవత్సరాలైనది. ఆరవ ప్రణాళిక వచ్చింది. అధికారములో మేము లేమని కొందరంటున్నారు. కాని వీరు కాకపోతే వీరి తాలుకు వారే వున్నారు

తప్ప ఇతరులు ఎవరూ అధికారములో లేరు. 30 సంవత్సరాల తరువాతకూడా ఇండ్ల సమస్య సమస్యగానే వుంది, రెండవవైపున ఇండ్ల స్థలాలు యిచ్చినవి అట్లాగే వున్నాయి. నాకు ఒక సామెత జ్ఞాపకం వస్తోంది అత్త, కోడలు కొడుకు వున్నారు. కొడుకు అన్నం తింటూ మా అమ్మ అన్నం తిన్నదా అని అడిగేవాడట. తిన్నది అని కోడలు చెప్పేది. అత్తావసువు రాసుకుంటావా అంటే నాకు ఎందుకు లేవే అని ముసలి ఆమె చెప్పేదట. మీరు అడగమన్నారు అడిగాను. ఆమె వద్దు అంటోంది అని కోడలు సమాధానం ఇట్లా భూమి ఇచ్చిన కూడ అది ఏదో పల్లం అయి వుంటుంది. దానిని పూడ్చుకోవాలంటే ఏ రూ. 500 లు అవుతాయి. ఇల్లు కట్టుకొనడము లేదు అని చెప్పడము జరుగుతుంది. ఏదైనా డబ్బు తెచ్చుకొని ఏ గుడిసె అయినా వేసుకుంటే ఇప్పటికి పాలేరుగా వుంటున్నారు. ఇంకా డబ్బు తెచ్చి ఎక్కడ పెట్టగలరు? భూమి ఇచ్చామ లేదా చూస్తున్నారు. అది నివాసయోగ్యముగా వుందా లేదా అనేది చూడడంలేదు. వారు ఏది చెప్పిన అధికార యంత్రాంగం చేతులలో వీరు నడుస్తున్నారు తప్ప వీరి చేతులలో అధికారులు నడువడములేదని చెప్పవలసి వుంటుంది. మా దగ్గర ఇప్పలగూడెంలో హరిజనుల ఇళ్ల స్థలాలకోసము దరఖాస్తు పెట్టుకొన్నారు. ది. అండ్ డి. ప్రకటించారు. భూస్వామి ఆ అధికారిని ఇన్‌ఫ్లూయన్స్ చేస్తే ఆలస్యం చేస్తాను. ఆ భూమిలో తోట వేసుకోమన్నాడు. తోట వేశాడు. 2 సంవత్సరాలు జరిగిన తరువాత ఆ భూమిని అట్లాగే వుంచారు. అక్కడకు ఇంకొక బి. డి. ఒ వచ్చారు. వారిని కట్టుకుని ఏమి చేశారంటే వారి లెక్క ప్రకారం 1100 రూపాయల ఆదాయముకంటె ఎక్కువ వస్తే ఇళ్ల స్థలము యివ్వడానికి వీలులేదని, రోజుకు 3, 4 రూపాయలు వచ్చినా అంత ఆదాయము వస్తుంది కనుక వారికి ఎలిజిబిలిటీ లేదని 13 మందికి మాత్రమే యిచ్చారు. భూస్వామి తోట పెరుగుతోంది. ఆ హరిజనులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి కేసులు మా నల్గొండ జిల్లాలో ఎన్ని అయినా చెప్పగలను. ఇది ఎన్నటికి విడువని సమస్య. రావణాసురుని కాష్టములా కాలుతూ వుంటుంది అటువంటి పరిస్థితులలో వుండవద్దని మనవి చేస్తున్నాను. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇండ్లస్థలాలు యిస్తామని అంటూనే వుంటారు. ఇళ్ల స్థలాలు యివ్వడానికి 6 నెలల కాలము చాలదా? ప్రభుత్వానికి అవసరమైనపుడు ఏ నిబంధన అక్కర్లేకుండా ఎమర్జెన్సీ ప్రొవిజను కింద స్వాధీనం చేసుకుంటారు. హరిజనుల ఇండ్లస్థలాల సమస్య వచ్చేటప్పటికి భూస్వామి ఒప్పుకొనలేదంటారు. చిన్నరైతు అంటారు. పెద్ద రైతులను పేరు విడిచిపెడతారు. వారిని ఎందుకు విడిచిపెట్టారు అంటే వారు తోట వేసుకున్నారు అంటారు. హరిజనులకు ఇళ్ళస్థలాల కోసము కమిటీలను వేసి 4 నెలల్లో పరిష్కారం చేస్తామని చెబితే తప్ప ఈ సమస్య పరిష్కారము కాదు. కేటాయించిన భూమిలో ఇల్లు కట్టుకోవాలి ? ఇల్లు కట్టుకోకపోతే స్థలాన్ని వెనుకకు తీసుకుంటామని మా నల్గొండ కలెక్టరుగారు అన్నారు. పల్లము పూడ్చుకోడానికి కనీసము అప్పు అయినా యిప్పించాలని అన్నాను. 30 సంవత్సరాలలో తీర్చుకుంటారు అని చెప్పాను వారు ఇల్లు ఎలా కట్టుకుంటారు? వారికి వచ్చే

ఆదాయం చూడండి. మినిమమ్ వేజెస్ ప్రకారము చూసినా రు. 90లు వారు తినాలి ఆ పైన ఇంటిపైన పెడితే ఎప్పటికి తీరుతుంది. బడుగువర్గాలు అని చెప్పడము తప్ప వారికి యింతవరకు చేసినది ఏమిటి ? ఇళ్ళస్థలము యిస్తే ఇల్లు వేసుకోడానికి నూటికి 35 మంది సిద్ధముగా లేరు. మంచి నీటి వసతి లేదు, కాని పరోక్ష పన్నుల రూపములో ఎంతో చెల్లిస్తున్నారు. వారికి వచ్చే ఆదాయములో సగమువరకు పే చేస్తున్నారు. కాని వారికి యిచ్చేది సున్న. అందువల్ల ఇళ్ళ స్థలాలు ఇచ్చిన వారికి ప్రభుత్వము మార్జినల్ మనీని ప్రొవైడ్ చేయాలి. లేకపోనే మెటీరియల్ రూపములో అయినా యివ్వకపోతే ఆ స్థలము అట్లాగే వుంటుంది. మీ అయ్యను ఎట్లా చూసుకుంటున్నావు అంటే దేవుడిలా చూసుకొంటున్నాను అన్నాడుట ఒకడు దేవుడి ముందు నైవేద్యము పెట్టి మనమే తింటున్నట్లుగా వుంటుంది. బడుగువర్గాల పేరు చెప్పుకుని వారిలో వున్న బలవంతులే తింటున్నారు. వాస్తవములో వారికి చెందడంలేదు. మనము ఎంత శాతము అందించగలుగుతున్నామనేది ఆలోచించాలి.

Mr. Speaker :— Now the Minister for Revenue will make a statement on the flood situation.

Statement by the Minister for Revenue under rule 323

re: Flood situation in Krishna and Godavari Districts.

రెవిన్యూ మంత్రి (శ్రీ యన్. జనార్ధనరెడ్డి):— బంగాళాఖాతలో ఏర్పడిన వాయుగుండం ఈ నెల 13–16 తేదీల మధ్య ఒరిస్సా తీరప్రాంతాన్ని తాకిన సందర్భంలో మన రాష్ట్రంలో పలుచోట్ల ఎక్కువ వర్షాలు గాలులు వీచుట జరిగింది తెలంగాణాలో ప్రత్యేకించి కృష్ణా, వెస్ట్ గోదావరి, గుంటూరుజిల్లాల్లో చాల నష్టము జరిగిందని చెబుతున్నాను. అంతేకాదు. కృష్ణా, గోదావరి నదులు పొంగాయి. తమ్మిలేరు, బుడమేరు, మునేరు, నల్లమాడ, నగైరా వాగులు పొంగినందువల్ల కృష్ణా, గోదావరి డెల్టాలలో చాల పైర్లకు నష్టము జరిగింది. ఇప్పటివరకూ ఇంకా అంచనాలు వస్తూనే వున్నాయి. ఒక కృష్ణాజిల్లాలో పది లక్షల ఎకరాల వరకూ నష్టమై వుంటుందని, ఇంకా కొన్ని వేల ఎకరాల వరకూ ఆ నష్టం దాటుతుందని తెలుస్తున్నది. వెస్టు గోదావరి జిల్లాలో 50 వేల ఎకరాల వరకూ నష్టం కల్గించని అంచనా. కృష్ణాజిల్లాలో షుగర్ కేన్ 70 వేల ఎకరాలు దెబ్బ తిందని అంచనా, తెలంగాణా ప్రాంతంలో చాలా చెరువులు గండ్లుపడ్డాయి. అందువల్ల పైర్లకు నష్టం కల్గింది. ప్రజలు ఇబ్బందులలో వుంటే సురక్షిత ప్రాంతాలకు చేర్చడం వంటి అనేక తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నెల 15 వ తేదీన మిలటరీని ఎలర్టుగా వుండవలసిందని చెప్పాము జాయింట్ కంట్రోలు రూమ్ ఏర్పాటు చేశాము. తమ్మిలేరు పొంగడం వల్ల వెస్టుగోదావరి జిల్లాలోని ఏలూరు వద్ద పల్లపు ప్రాంతాలలోని 3 వేల మందిని రక్షిత ప్రాంతాలకు తరలించి అధికారులు వారికి కావలసిన సదుపాయాలు కలుగచేయడం జరిగింది. ఇప్పుడిప్పుడే తమ్మిలేరుకు వరద తగ్గుముఖం పట్టటం వల్ల ప్రజలు వారి వారి ఇండ్లకు వెళ్ళటం జరుగుతున్నదని కలెక్టరు చెబుతున్నారు. కృష్ణానది

పొంగటం వల్ల 16 తేదీ దాని ప్రవాహం ఎత్తు 15 : 1 అడుగుల ఎత్తువరకూ పెరిగి రోజుకు 6 : 29 క్యూసెక్కుల నీరు డిస్‌చార్జి చేసింది. అదృష్టవశాత్తూ నిన్న ఉదయానికి, ఆరు గంటల సమయానికి ఆ ఎత్తు నిన్న 14.8 అడుగులకు తగ్గింది. అన్నిటికంటె గోదావరి నది నిన్నటివరకు భయంకరంగా వాతావరణం సృష్టించింది ధవళేశ్వరం వద్ద ప్రమాదపు ఎత్తు 14 అడుగులు అయితే ఈ రోజు ఉదయానికి అది 18 అడుగుల వరకూ పెరుగుతుందని అంచనా వేయడంజరిగింది. కాని తరువాత 16 అడుగుల వరకే వస్తుందని. తరువాత 14.5 అడుగుల వరకే పెరుగుతుందని అన్నారు. ఈ రోజు వుదయానికి దాని ఎత్తు 14.5 అడుగులు మాత్రమే వుంది. ఈ ఉదయం బొబ్బర్లంక లాకు వద్ద కొత్తగా త్రవ్వేస కాలువ కోసుకుపోవడం వల్ల ప్రమాదం కలుగుతుందని చీఫ్ ఇంజనీర్, కలెక్టరును హెచ్చరించి అప్పటికప్పుడు 300 నుండి 500 మందిని లేబర్‌ను, 100 లారీలను, సామగ్రిని పంపించారు. దాని గురించి ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని కలెక్టరు, ఇంజనీరు తెల పుతున్నారు. అక్కడే ఒక కంట్రోలు రూమ్ పెట్టి ఎప్పటి వార్తలు అప్పుడు తెలిపే ఏర్పాటు చేయడం జరిగింది. నేనిప్పుడు ఒక గంటక్రితం వచ్చిన వార్తను తెలియచేస్తున్నాను. కమ్మం జిల్లాలో భద్రాచలంలోకి నీరు ప్రవేశించింది, 1200 మందిని సురక్షిత ప్రాంతానికి చేర్చి వారికి సదుపాయాలు కలుగచేయడం జరిగింది. పోలవరం వద్ద రెండు వేల మందిని సురక్షిత ప్రాంతానికి చేర్చడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, రాజమండ్రి, కాకినాడ, ఆలమూరు ప్రాంతాలలో షుమారు 5 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది చేపలు పట్టే జాలర్లు 20 మంది బోట్స్ వెళ్ళారు. వారిలో 12 మందిని మొదలు ట్రేస్ చేయడం జరిగింది. 7 మంది కనబడకపోతే నావల్ ఫోర్స్‌ద్వారా తెలుసుకో ప్రయత్నించడం పత్రికలలో చూశాము. ఆరుమందితో తప్పిపోయిన పడవను విశాఖపట్టణంలో ట్రేస్ ఔట్ చేయడం జరిగింది. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో అక్కడి కలెక్టర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఈ వర్షం పైరుకు కొంత ఉపయోగపడుతుందని తెలుస్తున్నది. నెల్లూరు ప్రకాశం జిల్లాలలో ఎటువంటి నష్టం లేదని తెలుస్తున్నది. రాయలసీమలో ఈ వర్షాభావం ఎక్కువగా లేదు. తెలంగాణాలో కొన్ని చోట్ల మెట్ట పైరుకు నష్టం కలిగింది. వరంగల్లులో 17 వేల ఎకరాలలో జవార్, లక్షా 57 వేల ఎకరాలలో పెసర, గ్రౌండ్‌నట్ 11 వేల ఎకరాలలో, జొన్న 14 వేల ఎకరాలలో దెబ్బతిన్నదని తెలుస్తున్నది గుంటూరు జిల్లాలో ప్యాడీ లక్ష ఎకరాల వరకూ దెబ్బ తిన్నట్లు తెలుస్తున్నది. ఇంకా వివరాలు వస్తూనే వున్నాయి. ఏ ఏరియాలో ఎంత నష్టం వచ్చిందీ తెలుసుకుంటున్నాము. కాటన్ 40 వేల ఎకరాలు, నువ్వులు 25 వేల ఎకరాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. రాత్రంతా మా అధికారులు కూర్చుని కలెక్టర్లను కాంటాక్ట్ చేస్తూనే వున్నారు. నేను స్వయంగా గుంటూరు కలెక్టరుతో మాట్లాడాను వారు వరద ప్రాంతాలలో వుంటే అక్కడ నుండే ఫోన్‌లో మాట్లాడారు వారు అంచనాలు వేస్తున్నామని చెప్పారు. అంచనాలు రాగానే

సభ్యులకు తెలియచేస్తాను. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాము. మిలటరి సహాయాన్ని తీసుకున్నాము. ఇప్పుడున్న పరిస్థితిని బట్టి వరద తగ్గుముఖం పడుతున్నది. ఆ విషయంలో ఆందోళన పడే అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :— వివరాలు మంత్రిగారు చెప్పారు. సంతోషం దీనిపై ప్రత్యేకంగా చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను కూడా అదే అనుకుంటున్నాను. లీడర్స్ అంతా కూర్చుని ఒక టైమ్ నిర్ణయించుకొని చర్చించవచ్చు. నాకు అభ్యంతరం లేదు.

Non—Official Resolution
(Contd.)

గృహవసతి మరియు యువజన శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు) :— అధ్యక్షా, మానవ జీవితానికి ప్రధానమైన సమస్యలలో అతి ప్రధాన సమస్య గృహ సమస్య. దీనిపై గౌరవసభ్యులు జనార్ధనరెడ్డిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై అనేకమంది గౌరవసభ్యులు అమూల్యమైన సలహాలు యిస్తూ తమ ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. సభ్యులు ఏవిధమైన ఆవేదన, ఆందోళన చూపారో అంతకంటె ఆవేదన, ఆందోళనే కాకుండా పట్టుదలతో శాశ్వత పరిష్కారం కాకపోయినా ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వుందని మనవిచేస్తున్నాను. కాశయ్య గారు మాట్లాడుతూ ఈ సమస్యపై ప్రభుత్వం అనధికార బిల్లు ప్రవేశపెట్టే స్థితి కలుగచేయకుండా తామే కొన్ని కార్యక్రమాలు తీసుకుని వుంటే బాగుండేదని చెప్పారు. మేము అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాలలో మొట్టమొదటి దశలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఈ సమస్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నన్ను, సహకారశాఖామంత్రి అమరనాథరెడ్డిగారిని యితర రాష్ట్రాలలో ఎట్లా అమలు జరుగుతున్నదీ పరిశీలించి రావలసిందనిమా ఇద్దరిని పంపడం జరిగింది. మేము కేరళ మదరాసు రాష్ట్రాలు పర్యటన చేసి అక్కడ యీ సమస్య పట్ల ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలను పథకాలను పరిశీలించి వచ్చాము. వారు ఆకార్యక్రమాన్ని వారి వాతావరణానికి ఆర్థిక వనరులకు అనుగుణంగా అమలు జరుపుతున్నారు రాష్ట్రములో ఏ రూపములో యీ కార్యక్రమాన్ని తీసుకొని యీ సమస్యను పరిష్కారం చేయవలసిన అవసరముంటుందనే ఆలోచన చేసేదానికి కావలసిన స్కీమును కూడ తయారు చేయడం జరిగింది. ఆ వుద్దేశముతోనే
20 p.m వచ్చిన నాలుగైదు మాసాల కాలములోనే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు గృహ నిర్మాణ సంస్థ పట్టణాలకు పరిమితమై వుంది ఆ విధంగా వుండడానికి వీలు లేదు, దీనిని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని అక్కడి పేద బలహీనవర్గాల ప్రజలకు యీ సంస్థద్వారా గృహనిర్మాణ పథకాలు చేపట్టవలసిన అవసరం వుంటుందని తీవ్రముగా ఆలోచన చేసి బడ్జెటు అనే దానితో సంబంధం లేకుండా యిటీవల మహబూబ్‌నగర్ జిల్లా షాదునగర్‌లో గ్రామీణ పథకాన్ని ప్రారంభో

త్సవంచేయడం జరిగింది. గృహం లేనితనమువల్ల వచ్చే ఆందోళన, ఆవేదన ఏ విధంగా వుంటుందో పూర్తిగా తెలిసినటువంటి అనుభవం కలిగినటువంటి కార్యకర్తను. ముఖ్యమంత్రిగారు, నేను, అమరనాథరెడ్డిగారు చర్చించాము, నామమాత్రంగా యీ శాఖ చేపట్టడం లేదు, తీవ్రముగా ఆలోచన చేయాలి, ఒక రూపాన్ని కొత్తదనాన్ని యీ శాఖలో సృష్టించాలి, ఉపన్యాసాలు గాకుండా ఆచరణలో దానిని అమలుపరిచే విధంగా అమలు చేయాలనే వుద్దేశముతో గ్రామీణ పథకాలు తయారు చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దీని గురించి తీవ్రముగా ఆలోచన చేస్తున్నారని మనవి చేస్తున్నాను పది కోట్లు ఖర్చు పెడితే బాగుంటుందని గౌరవసభ్యులు చెప్పారు. ఈ సమస్యకు అవసరమైతే, పరిస్థితులు అనుకూలిస్తే 50 కోట్లు అయినా ఖర్చు పెట్టి యీ పథకానికి ప్రాముఖ్యత కలిగించాలని, యీ పథకము ద్వారా మేలు జరుగుతుందని న్యాయం జరుగుతుందనే ఆశ ప్రజలకు ఆచరణలో కలిగించాలనే వుద్దేశముతో ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను. పెద్దలు కొంత అసంతృప్తిని వెలిబుచ్చారు. తమందరికు తెలుసు. కృష్ణా బరాజ్‌కు పెట్టుబడి లేకుండా పథకం లేకుండా ఏ విధంగా అయితే మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు ప్రారంభోత్సవం చేశారో ఆ విధంగానే ముందుకు వచ్చి ఎంతో దీక్షతో మన ముఖ్యమంత్రిగారు దీనికి ఏదో రూపం యివ్వకుండానే ప్రారంభించారు, రూపం కల్పించారు, షాదనగరులో ప్రారంభోత్సవం చేశారు. ఇది కార్యరూపం ధరించి మీ అందరి సలహాలు, ఆలోచనలకు అనుగుణంగా యీ కార్యక్రమం అమలుజరుగుతుంది, ప్రజలకు వుపయుక్తముగా తయారు అవుతుందని మనవి చేస్తున్నాను. పెద్దలు యిండ్ల స్థలం విషయం చెప్పారు. ముఖ్యమంత్రిగారు యిటీవల ప్రకటన చేశారు. పెద్దవారు చిన్నవారు అనే తారతమ్యం లేకుండా స్థలాలకు వుండే అవరోధాలకు స్వస్తి చెప్పాలనే వుద్దేశముతో గ్రామానికి చుట్టు పక్కల వున్న భూములను-చిన్నవారికి నష్టం జరిగితే ఏదో రూపములో మేలు చేసే విధంగా ఆలోచన చేయవచ్చుననే వుద్దేశముతో-గ్రామానికి చుట్టుప్రక్కల గ్రామ కంఠాన్ని విస్తరింప చేసి యూనిఫారమ్‌గా తీసుకోవడానికి పాలసీ నిర్ణయంచేసిన సంగతి గౌరవసభ్యులకు తెలుసు ఆ విధానం ద్వారా ఎవరికి కూడ అవరోధం కలిగించడానికి అవకాశం వుండదు. మేము చేపట్టిన యిండ్ల స్థలాల కార్యక్రమం సత్వరమే పరిష్కారం అవుతుందనే విశ్వాసాన్ని మనవి చేస్తున్నాను. ఇప్పటికే ప్రభుత్వమువారు సాంఘిక సంక్షేమ అధికారుల ద్వారా స్వంత స్థలం వున్నవారికి, అప్పుతీర్చుకునే స్తోమత వున్నవారికి గృహనిర్మాణ పథకానికి బ్యాంకుల ద్వారా అప్పులు యిచ్చే కార్యక్రమం చేపట్టాలనే వుద్దేశముతో ఆ పథకాలు చేపట్టవలసిందిగా జిల్లా కలక్టర్లకు సాంఘికసంక్షేమ శాఖ ద్వారా ఆదేశాలు యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఏ విధమైనటువంటి ఆవేదనతో ఆందోళనతో వారున్నారో అంతకంటే ఎక్కువ ఆవేదనతో పట్టుదలతో మేము వున్నాము. ఈ సమస్య ఒకటి రెండు సంవత్సరాలలో పరిష్కారం అయ్యేది కాదు. ఇది కంటిన్యూస్ ప్రాసెస్‌గా తీసుకోవలసినటువంటిది. ఒక వూరులో వంద యిండ్లు కట్టితే కొన్ని కుటుంబాలకు యిస్తే యింకా యిండ్లు కావాలని ముందుకు వచ్చే ప్రజలు వుంటారు. అందుచేత శాశ్విత పరిష్కారం

చేయలేకపోయినా ఒక నిర్దుష్టమైన రూపాన్ని వారికి మేలు చేకూర్చే విధంగా యివ్వడానికి కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతోంది. అతి త్వరలో మీ అందరి ఆలోచనలకు అనుగుణంగా కార్యరూపములోకి వస్తుందని మనవి చేస్తున్నాను. పెద్దలు ఒక ఫెడరేషను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అది అవసరం లేదని, సమయం వచ్చినప్పుడు మాకు కావలసినప్పుడు మీ అమూల్యమైన సలహాలను తీసుకొని కార్యక్రమాన్ని రూపొందిస్తామని మనవి చేస్తున్నాను. పట్టుదలతో కార్యదీక్షతో ప్రభుత్వం వుంది. వచ్చిన 4 మాసాలలోనే కొన్ని పథకాలు తయారుచేసి ఏ కార్యక్రమం యిస్తే బాగుంటుందనే వుద్దేశముతో మన రాష్ట్ర అనుభవాన్నే గాకుండా యితర రాష్ట్రాల అనుభవాన్ని జోడించి ఒక రూపాన్ని కల్పించాలనే పట్టుదలతో ప్రభుత్వం వుండగా ప్రత్యేకంగా అనధికార తీర్మానం తేవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. మీరందరు ఏ విధంగా ప్రజల ప్రేమాభిమానాలతో యిక్కడకు వచ్చారో, మేము కూడ అంతకంటే ప్రేమాభిమానాలతో ప్రజల సహాయ సహకారాలతో యీసభకు వచ్చాము. మేము ప్రజలను మరచిపోయేవారము కాదు. వారి పరిస్థితుల గురించి ఆలోచన చేయగలిగే స్తోమత మాకు వుంది. మిత్రులు జనార్ధనరెడ్డిగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. వారి సలహాలకు, ఆశలకు, ఆలోచనలకు అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేస్తున్నాం. అందుకని వారు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రార్థిస్తున్నాను. పెద్దలు గౌరవ సభ్యులు జయపాల్ రెడ్డిగారు దీనిమీద కామెంట్సు చేయకుండా సూచనలు చేయకుండా వుండాలని ఏదో వేగ్గా ఆలోచించేదాని కంటే కన్‌స్ట్రక్టివ్ లైన్సు మీద దీనికి ఒక రూపాన్ని కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తూ జనార్ధనరెడ్డిగారు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker :—It is 1-30 Mr. Janardhan Reddy, are you going to withdraw your resolution ?

Sri P. Janardhan Reddy :—Let the debate go on Sir, and our leader wants to give some suggestion ..

Mr. Speaker :— I am asking you whether you are withdrawing the resolution or shall I put it for voting ?

(Shouts from Opposition benches : No...No...)

Sri S. Jaipal Reddy :—No, Sir, let the debate go on.......

Mr. Speaker :—Mr. Jaipal Reddy, I request you to resume your seat. Mr. Janardhan Reddy, are you withdrawing the resolution ?

Sri P. Janardhan Reddy:—No Sir,......

Sri S. Jaipal Reddy :—Sir, it never happened like that...when the House is in debate.......

Mr. Speaker :—I adjourn the House till 8-30 a.m. on 21-8-1978.

(The House then adjourned to meet again at 8-30 a.m., on 1.33 p.m. Monday the 21st August, 1978).

---